

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


# లక్ష్యం.. ప్రకృతి సేద్యం



- దావోస్ చర్చల్లో భాగంగా ఏపీకి వచ్చిన అమెరికా కంపెనీలు
- సీఎంతో పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థల భేటీ
- రైతు సాధికార సంస్థతో కలిసి పనిచేసేందుకు త్వరలో ఒప్పందం
- సాగు, ఉత్పత్తి, సాకేంతికత, మార్కెటింగ్‌వంటి అంశాల్లో సాయం

2

## మెరిట్ ఆధారంగానే వైస్ ఛాన్సలర్ల నియామకాలు

2

## మిర్చి రైతుకు ఆదుకోవాలంటూ కేంద్రానికి చంద్రబాబు లేఖ

4



3

# ప్రపంచానికే ఏపీ ఆదర్శం

- టెక్ ఆధారిత ఆధ్యాత్మిక సేవపై మంత్రి లోకేష్ ఉద్ఘాటన
- ఆధ్యాత్మిక పర్యాటకంలో అగ్రగామిగా ఏపీ
- ఎంత టెక్నాలజీ వచ్చినా.. సమాజాన్ని నడిపేది దేవదేవుడే
- హారీ పోట్టర్, ఎవెంజర్స్‌కంటే మన పురాణగాధలే మిన్న
- ఇంటర్నేషనల్ టెంపుల్ ఎక్స్‌పోలో మంత్రి లోకేష్ పిలుపు

## క్రీడలకూ అత్యంత ప్రాధాన్యం

## మీరు వచ్చాకే.. టెన్షన్ ఫ్రీ ఎడ్యుకేషన్

## కార్యకర్తలే నా ప్రాణం

లోపలి పేజీల్లో..





రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధే లక్ష్యంగా రానున్న ఐదేళ్లలో రూ. 25 వేల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చేందుకు నిర్ధేశించుకున్నామని పర్యాటక, సాంస్కృ తిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ద్వారకా ఢిల్లీ యశోభూమిలో బుధవారం సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్, టూరిజం ఎగ్జిబిషన్ -2025కు జ్యోతి ప్రజ్వలన చేసి ఉపన్యసించారు.

(పూర్తి వివరాలు 10లో



మిర్చి రైతును మోసగించింది జగనే

8



సీఈసీగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్

10



డ్రగ్స్‌రహిత ఏపీ మా లక్ష్యం: డోలా

11



జలవివాదాలపై సానుకూల పరిష్కారం

12



ఢిల్లీ కొత్త సీఎంగా రేఖా గుప్తా

12

11



## జగన్ సహా 8మందిపై కేసు

మాజీ సీఎం జగన్ సహా 8మంది వైకాపా నేతలపై గుంటూరులోని నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉందని అధికారులు హెచ్చరించినా నిబంధనలు అతిక్రమించి గుంటూరు మిర్చి యార్డులో కార్యక్రమం నిర్వహించడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

# ప్రకృతి సేద్యానికి విదేశీ సహకారం










- దావోస్ చర్చల్లో భాగంగా ఏపీకి వచ్చిన అమెరికా కంపెనీలు
- సీఎంతో పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థల భేటీ
- రైతు సాధికార సంస్థతో కలిసి పనిచేసేందుకు త్వరలో ఒప్పందం
- సాగు, ఉత్పత్తి, సాకేంతికత, మార్కెటింగ్ వంటి అంశాల్లో సాయం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని పెద్దఎత్తున ప్రమోట్ చేస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 5 లక్షల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం సాగవుతోంది. 2028-29నాటికి రాష్ట్రంలో 40 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించి.. తద్వారా 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం సాగయ్యేలా చూడాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వ ఆ దిశగా ప్రయత్నాలు చేస్తోంది. రైతు సాధికార సంస్థ ద్వారా ప్రకృతి సేద్యం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరిస్తోంది. మరోవైపు ఈ రంగంలో ఉన్న అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేస్తోంది. మరోవైపు రైతుకు అవసరమైన తోడ్పాటును అందించేందుకు వివిధ సంస్థలతో కలిసి పనిచేయనుంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటీవల దావోస్ పర్యటనలో పలు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో ఏపీతో కలిసి పనిచేసేందుకు రావాలని పలు సంస్థలను ఆహ్వానించారు. ఈక్రమంలో నాడు చంద్రబాబుతో భేటీ అయిన పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థల ప్రతినిధులు ఏపీకి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్ ఛైర్మన్ క్రేయిగ్ కోగుట్, ఆపరేటింగ్ అడ్వైజర్ గినా మెగ్‌కార్తీ, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సీఈవో కీత్ అగోడా ముఖ్యమంత్రితో సచివాలయంలో సమావేశమయ్యారు. దావోస్ సమావేశానికి కంటిన్యూ మీటింగ్‌గా జరిగిన నేటి సమావేశంలో రానున్న రోజుల్లో కలిసి పనిచేసే అంశాలపై చర్చించారు. ప్రకృతి వ్యవసాయం, భిన్నమైన వాతావరణాన్ని తట్టుకోగల పంటలను అందించడం, రైతు నుండి వినియోగదారు వరకు ఎండ్-టు-ఎండ్ అనుసంధాన వ్యవస్థను రూపొందించడం, మార్కెట్ డెవలప్‌మెంట్, ఫైనాన్సింగ్, డేటా మేనేజ్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడంపై ఈ సంస్థలు సహాయపడనున్నాయి. పబ్లిక్, ప్రైవేట్ సంస్థల నుంచి ఆర్థిక సాయాన్ని అందిచేందుకు సహకారాన్నిస్తాయి. ప్రకృతి వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ కోసం ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ప్రమోట్ చేస్తాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన రైతు సాధికార సంస్థతో పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సంస్థలు ఎంవోయూ చేసుకోనున్నాయి.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అవకాశాలను, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను, ప్రస్తుత పరిస్థితులను ఆ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని.... ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతోందని అన్నారు. తాము తీసుకునే ఆహారంపై వారు అవగాహన కోరుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో ఆహార ఉత్పత్తుల సర్టిఫికేషన్, ట్రేసబులిటీ అనేది కీలకం కానుందని వివరించారు. ఆ దిశగా తాము రైతులను, ఉత్పత్తి దారులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రకృతి సేద్యం తన కల అని చెప్పిన సీఎం.. రైతుల్లో చైతన్యం తెచ్చి అనుకున్న లక్ష్యాలను సాధిస్తామని అన్నారు. దీనికి సహకరించాల్సిందిగా ఆ సంస్థల ప్రతినిధులను కోరారు.

## మెరిట్ ఆధారంగానే వైస్ ఛాన్స్‌లర్ల నియామకాలు

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య సరికొత్త అధ్యాయాన్ని సూచిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. వైస్ ఛాన్సలర్లను పూర్తి మెరిట్ ఆధారంగా నియమించామని తెలిపారు. భావి పౌరులను తీర్చిదిద్దడంలో ఉన్నత విద్య కీలక పాత్ర పోషిస్తోందన్నారు. గత పాలనలో రాజకీయ ప్రభావం, లాబీయింగ్‌తో వీసీల నియామకప్రక్రియ బలహీనపడిందని విమర్శించారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెరిట్ ఆధారిత వ్యవస్థ.. సేవ చేయడానికి అర్హులైన వ్యక్తులను నియమించేలా చేస్తుందన్నారు.



సామాజిక న్యాయాన్ని ప్రోత్సహిస్తూనే ఈ విధానం ఇప్పటికే ఫలితాలను అందిస్తోందని సీఎం వెల్లడించారు. మొదటిసారిగా ఎస్టీ మహిళ ప్రొఫెసర్ ప్రసన్నశ్రీ వైస్ ఛాన్సలర్‌గా నియమితులయ్యారన్నారు. ఇది విద్య, సామాజిక న్యాయానికి గర్వకారణమైన మైలురాయిగా సీఎం పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన వైస్ ఛాన్సలర్లందరినీ సీఎం అభినందించారు. విద్య, విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో వారి పదవీకాలం విజయవంతం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు.

## మహిళా వర్సిటీ ఐటి, లైఫ్ సైన్సెస్ ల్యాబ్‌లను పరిశీలించిన లోకేష్

తిరుపతి (చైతన్య రథం): తిరుపతి పద్మావతి మహిళా యూనివర్సిటీలో ఐటి, లైఫ్ సైన్సెస్ ల్యాబ్‌లను రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి అధ్యాపకులు మంత్రి లోకేష్‌కు వివరాలు తెలియజేస్తూ... తాము అతితక్కువ ఖర్చుతో డ్రోన్ పీసీబీలు తయారు చేస్తున్నామని చెప్పారు. 2.5 కి.మీ.ల రేంజిలో పనిచేసే అధునాతన డ్రోన్‌ను తాము కేవలం రూ.5 లక్షలతో తయారు చేశామన్నారు. మునుపటి తెదేపా ప్రభుత్వంలో జ్ఞానభేరి కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. డ్రోన్ సాఫ్ట్‌వేర్‌పై దృష్టి సారించాల్సిందిగా మంత్రి లోకేష్ సూచించారు. సోలార్ ఫోన్‌ఛార్జర్, వాటర్ బాటిల్స్ వ్యర్థాలతో బ్యాగుల తయారీ, బనానా వేస్ట్‌తో తయారు చేసిన శాలువా, హెర్బల్ శానిటరీ న్యాప్కిన్స్ తదితర ఆవిష్కరణలను మంత్రి లోకేష్ పరిశీలించారు. అనంతరం లైఫ్ సైన్సెస్ ల్యాబ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్‌ను మంత్రి లోకేష్ పరిశీలించారు. మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యాన టెక్నాలజీ అండ్ సాఫ్ట్‌వేర్ విభాగం, జునెసిస్, పద్మావతి వర్సిటీ సంయుక్తంగా ఈ ల్యాబ్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఐఐటి, ఐషర్‌వంటి ఉన్నత విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థుల నవీన ఆవిష్కరణలు, స్టార్టప్‌లకు తాము సాంకేతిక సహకారాన్ని అందిస్తున్నామని, 40లక్షల వరకు ఈక్విటీ సాయం చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 26 మందికి రూ.3 కోట్లు అందించామని, మరో 14మందికి త్వరలో ఆర్థిక సాయం చేయన్నుట్టు తెలిపారు. ఇన్నోవేషన్స్, స్టార్టప్స్‌ను ప్రోత్సహించడమే తమ లక్ష్యమని వారు వివరించారు.



పద్మావతి యూనివర్సిటీలో ఐటి ల్యాబ్‌ను పరిశీలిస్తున్న మంత్రి లోకేష్



# ప్రపంచానికే ఏపీ ఆదర్శం

తిరుపతి (చైతన్య రథం) వాట్సాప్ ద్వారా ఆలయాల సేవలు, డ్రోన్ నిఘావంటి సాంకేతిక ఆధారిత కార్యక్రమాలతో మన ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడుతూ... ఆలయాల పాలనా వ్యవస్థను ఆధునీకరించడంలో ఏపీ ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ అన్నారు. తిరుపతి ఆశా కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్ ఎక్స్‌పో -2025 ముగింపు కార్యక్రమంలో లోకేష్ మాట్లాడారు. సానుకూల నాయకత్వం పరివర్తనాత్మక మార్పును తేగలదనడానికి ఎన్టీఆర్, చంద్రబాబు నిదర్శనమన్నారు. 'వేంకటేశ్వర నిత్యాన్నదాన పథకాన్ని తిరుమలలో ఏప్రిల్ 6, 1985న ప్రారంభించారు. ఈ పథకాన్ని నందమూరి తారక రామారావు కోటి కార్పస్ ఫండ్‌తో ప్రతిరోజూ 2వేల మంది యాత్రీకులకు అన్నదానంతో ప్రారంభించారు. ప్రస్తుతం ప్రతివారం సాధారణ రోజుల్లో 1,59,500, వారాంతాల్లో 2,05,000 భోజనాలను టీటీడీ అందిస్తోంది. ప్రస్తుతం పథకంలో కార్పస్ ఫండ్ రూ.2 వేలకోట్లకు పెరిగింది. 2001 నవంబర్‌లో చంద్రబాబు ప్రాణదానం ట్రస్ట్ ఏర్పాటు చేశారు. ఔట్ పేషెంట్/ ఇన్ పేషెంట్ చికిత్సలు, శస్త్రచికిత్సలు, మందులు, భోజనం సదుపాయాలను ఈ ట్రస్ట్ అందిస్తోంది. ప్రస్తుతం రూ.440 కోట్లతో ట్రస్ట్ విస్తృతమైన సేవలు అందిస్తోంది. 588 గ్రామీణ వైద్య శిబిరాల ద్వారా 1,80,466మందికి, 212 ఎపిలెప్సీ క్లినిక్‌ల ద్వారా 1,38,066 మందికి, ప్రత్యేక క్లినిక్‌ల ద్వారా 57,610 మంది రోగులకు, 8,500 మంది క్యాన్సర్ రోగులకు సర్జరీలు చేయడం ద్వారా ప్రాణదాన ట్రస్ట్ విస్తృత ఆరోగ్యసేవలు అందించిందని లోకేష్ వివరించారు.

## ఆధ్యాత్మిక పర్యాటకంలో అగ్రగామిగా ఏపీ

గ్లోబల్ టెంపుల్ మేనేజ్‌మెంట్ లీడర్‌లు, విధాన రూపకర్తలు, నిపుణులను ఒకచోట చేర్చడంలో ఈ కార్యక్రమం మైలురాయిగా నిలుస్తుందని లోకేష్ వ్యాఖ్యానించారు.'ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద పవిత్ర మహా కుంభమేళాకు హాజరైనందుకు ఎంతో ఆనందించాను. ఈరోజు తిరుపతిలోని ఆల యాల మహాకుంభ్‌లో పాలుపంచుకోవడం ఆనందం గా భావిస్తున్నాను. దేవాలయాలు ఆధ్యాత్మికంగానేగాక ఆధునిక సాంకేతికతను సమర్థంగా అందిపుచ్చు కోవడంలో ముందున్నాయనడానికి ఐటీసీఎక్స్ నిదర్శ నం. ఆధ్యాత్మిక పర్యాటకం, టెంపుల్ టూరిజంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది. తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఏటా 36-40 మిలియన్లమంది యాత్రి కులు సందర్శిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 27,105 దేవాలయాలకు నిలయంగా ఉంది. ఆలయ సంరక్షణ, ఆధునీకరణ, భక్తుల విశ్వాసాన్ని పెంపొందించడానికి మేంకట్టుబడి ఉన్నాం. ఐటీసీఎక్స్ అనేది దేవాలయాల ను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ఒక ప్రపంచ సమాజం.భారతదేశ ఆలయ ఆర్థిక వ్యవస్థ 5-6 లక్షల కోట్ల అంచనా విలువతో అపార మైన సామర్థ్యాన్ని కలిగిఉంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ -2047 దార్శనికతకు ఐటీసీ ఎక్స్ -2025 మద్దతునిస్తుంది. ఆలయాల స్థిరమైన వృద్ధి, ఆలయ పర్యావరణ వ్యవస్థ సాధికార తపై దృష్టి సారిస్తుంది.'వసుదైక కుటుంబం' తత్వాన్ని స్వీకరించి, ఆలయ నిర్వహణలో ప్రపంచ సహకారా న్ని ఐటీసీఎక్స్ ప్రోత్సహిస్తుందని లోకేష్ అన్నారు.



- టెక్ ఆధారిత ఆధ్యాత్మిక సేవపై మంత్రి లోకేష్ ఉద్ఘాటన
- ఆధ్యాత్మిక పర్యాటకంలో అగ్రగామిగా ఏపీ
- ఎంత టెక్నాలజీ వచ్చినా.. సమాజాన్ని నడిపేది దేవదేవుడే
- హారీ పోట్టర్, ఎవెంజర్స్‌కంటే మన పురాణగాథలే మిన్న
- ఇంటర్నేషనల్ టెంపుల్ ఎక్స్‌పోలో మంత్రి లోకేష్ పిలుపు

## ఆలయాల్లో సేవలకు వాట్సాప్, డ్రోన్ల వినియోగం

వాట్సాప్ ఇంటిగ్రేషన్ ద్వారా ఆలయాల సేవలను మెరుగుపరచడం, భక్తులందరికీ ఆలయ ప్రవేశాన్ని సులభతరం చేయడం, మరింత సౌకర్యవంతంగా చేయడం ముఖ్యమైన కార్యక్రమాల్లో ఒకటిగా ప్రభుత్వం ఎంచుకుంది. దర్శనం, టిక్కెట్ బుకింగ్‌లు, ఆలయ సేవల కోసం పొడవైన క్యూలలో వేచివుండే ఇక్కట్లు ఇకపై ఉండరాదన్నది మా ఉద్దేశం. అందుకే మేము ఆలయ సేవల కోసం వాట్సాప్‌ను వన్-స్టాప్ ప్లాట్‌ఫారమ్‌గా ఉపయోగిస్తున్నాం. భక్తులు ఇప్పుడు వారి ఆలయ టిక్కెట్‌లను నేరుగా వాట్సాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. ఆచారాల గురించి సమాచారాన్ని యాక్సెస్ చేయవచ్చు. వారి మొబైల్ ఫోన్‌ల నుండి రియల్ టైమ్ సేవలను అందుకోవచ్చు. ఎటువంటి అవాంతరాలు లేకుండా భక్తులకుఆలయాలను చేరువ చేయడమే మా లక్ష్యం. యాత్రికుల భద్రత, క్రౌడ్ మేనేజ్‌మెంట్ కోసం డ్రోన్ నిఘా ఏర్పాటు చేస్తున్నాం. ప్రధాన దేవాలయాలను సందర్శించే యాత్రికుల సంఖ్య పెరుగుతున్నందున వారి భద్రత చాలా ముఖ్యం. బ్రహ్మోత్సవాలు, పెద్ద ఆలయ ఉత్సవాల సమయంలో నిర్వహణ సవాలుగా మారుతోంది. ఈ సమస్య పరిష్కారానికి కీలకమైన పుణ్యక్షేత్రాలలో డ్రోన్ ఆధారిత నిఘాను ప్రవేశపెట్టాం. డ్రోన్లు క్రౌడ్ కదలి కలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రమాదాలను నివారిస్తాయి. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడంలో అధికారులకు సహాయపడతున్నా యని లోకేష్ వివరించారు.

## సమైక్య కృషితో సంస్కృతి రక్షణ

హిందూ ధర్మం సనాతన ధర్మం. మానవ సేవే మాధవ సేవ. సాటి మనుషులకు, సమాజానికి సేవ చేస్తే.. ఆ దేవుడికి సేవ చేసినట్టేనని హిందూధర్మం చెబుతోంది. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవి. ఇప్పుడు ప్రపంచం మొత్తం మన వైపు చూస్తుంది. మన సంస్కృతిలో ఆలయాలు, పండుగలు, పూజలు అనేది కీలకమైన భాగం. ఇది మన జీవన విధానం. దీన్ని ముందుకు తీసుకువెళ్లా ల్సిన అవసరం ఉంది. ఎంత టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వచ్చినా మానవ సమాజాన్ని నడిపించేది ఆ దేవదేవుడే. ఇస్రో శాస్త్రవేత్తలు సైతం... వారి ప్రయోగం సక్సెస్ కావాలని చెంగాలమ్మ ఆలయంలో నో... తిరుమల శ్రీవారి ఆలయంలోనో ముందు రోజు పూజలు చేస్తారు.నమ్మకం మాత్రమేగాక ఇదొక నిజం. అందుకే ప్రజల్లో భక్తి భావాన్ని పెంచేందుకు ప్రభుత్వా లు, దేవాలయ వ్యవస్థలు, సంస్థలు కృషిచేయాలి. దీని ద్వారా సమాజంలో మంచిని పెంచ వచ్చు. పిల్లలకు గంటలకు గంటలు ఫోన్లు, ట్యాబ్‌లు ఇచ్చే పద్ధతికి స్వస్తి చెప్పాలి.

ఆ సమయంలో మన పురాణాలు, మన దేవుళ్లు, మన పండుగలు, ఆచారాల గురించి చెప్పే పుస్తకాలు ఇవ్వాలి. సూపర్ మ్యాన్, స్పైడర్ మ్యాన్‌ల కంటే మన హనుమాన్ శక్తివంతుడు అని చెప్పాలి. హారీ పోట్టర్ కథల కంటే మన పురాణాల్లో ఉన్న కథలు ఇంకా బాగుంటాయని వివరించాలి. ఎవెంజర్స్ ఎండ్ గేం, క్యాప్టెన్ అమెరికా, అవతార్ సినిమాల కంటే.... మన శ్రీకృష్ణుడి లీలలు, మన శ్రీరాముడి గొప్పతనం గురించి చెప్పాలి. అందరం కలిసి సంస్కృతిని కాపాడుకోవాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

## అర్చకుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చర్యలు

ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో ఆలయాల పరిపాలనను మెరుగుపరచడానికి సిబ్బంది, భక్తుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. యువగళం పాదయాత్రలో నేను ఇచ్చిన హామీమేరకు అర్చకుల పారితోషికం నెలకు రూ.10వేల నుండి రూ.15వేలకు పెంచారు. పరిమిత ఆదాయం ఉన్న దేవాలయాలకు ధూప దీప నైవేద్య పథకం కింద నెలకు రూ.5వేల నుంచి రూ.10వేల వరకు సాయం అందిస్తున్నారు. ప్రధాన ఆలయాల్లో వైదిక సంప్రదా యాలను నిలబెట్టేందుకు వైదిక కమిటీలు ఏర్పాటు చేశారు. చారిత్రక నేపథ్యమున్న ఆలయాల పునర్ని ర్మాణం కోసం పునరుద్ధరణ, పరిరక్షణ కమిటీలు ఏర్పాటుచేశారు. ప్రధాన దేవాలయాల ద్వారా నిరుద్యోగ వేద పండితులకు నెలకు రూ.3వేల ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఆలయ ట్రస్ట్ బోర్డుల్లో బ్రాహ్మణ, నాయీబ్రాహ్మణ సంఘాల ప్రతినిధులను చేర్చేందుకు ఎండోమెంట్స్ చట్టం సవరణ చేశారు. ఆలయాల ఆస్తుల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ధార్మిక పరిషత్‌లను బలోపేతం చేస్తున్నా రని లోకేష్ వివరించారు.

## రూ.134 కోట్లతో ఆలయాల అభివృద్ధి

గత 7 నెలల్లో 73 దేవాలయాల అభివృద్ధి, పునరుద్ధరణ కోసం కూటమి ప్రభుత్వం రూ.134 కోట్లు మంజూరు చేసింది. దేవాలయాల్లో పరిశుభ్రత కోసం యాంత్రిక పారిశుద్ధ్య పద్ధతులను అమలు చేస్తున్నారు. ఆలయాల్లో సేవలను మెరుగుపరచడానికి ఐవీఆర్ఎస్ ఉపయోగించి వినూత్న ఫీడ్‌బ్యాక్ మెకా నిజమ్ ఏర్పాటుచేశారు. భారతదేశంలోని దేవాలయా లు కేవలం మతపరమైన కేంద్రాలు మాత్రమే కాదు, అవి మన సాంస్కృతిక జీవనాధారాలు. విభిన్న ఆధ్యా త్మిక సమూహాలు. తమ ఆలోచనలను పంచుకోవడా నికి,ఉత్తమ పద్ధతులను అవలంబించడానికి, బలమైన ఆలయ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి ఐటీసీ ఎక్స్ 2025 ఒక వేదికగా నిలుస్తుందని విశ్వసిస్తు న్నాను. ఆలయాల సంక్షేమం, ఆధ్యాత్మిక పర్యాటకం, పవిత్ర స్థలాల సమగ్ర అభివృద్ధికి ఐటీసీఎక్స్ నిబద్ధతతో పనిచేస్తోంది. కార్యక్రమానికి ఆతిథ్య రాష్ట్రంగా, భాగస్వామిగా ఉన్నందుకు ఆంధ్రప్రదేశ్ గర్విస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఆలయాల నిర్వహణ, భవిష్యత్తును రూపొందించే ఇటువంటి నిర్మాణాత్మకమైన చర్చల కోసం నేను ఎదురు చూస్తుంటానని మంత్రి లోకేష్ అన్నారు.

# మిర్చి రైతును ఆదుకోండి

## కేంద్రమంత్రికి సీఎం చంద్రబాబు లేఖ



అమరావతి (చైతన్య రథం) ఏపీలో మిర్చి రైతులను ఆదుకునేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈమేరకు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన లేఖ రాశారు. మార్కెట్ జోక్యం ద్వారా తగ్గిన ధరను భర్తీ చేసేలా చూడాలని కోరారు. సాగు వ్యయానికి, విక్రయధరకు మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలని కోరారు. 50 శాతం నిష్పత్తిలో కాకుండా వందశాతం నష్టాన్ని కేంద్రం భరించాలని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రైతులను ఆదుకోవాలని చంద్రబాబు కోరారు. గడిచిన 10 ఏళ్లుగా మిర్చి ఉత్పత్తి, ధరలపై వివరాలను సీఎం సమర్పించారు.

# ఎమ్మెల్యేల అవగాహన సదస్సు వాయిదా

## రాష్ట్ర శాసన సభా సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ వెల్లడి

అమరావతి (చైతన్య రథం): అమరావతి శాసన సభా భవనంలో ఈనెల 22, 23 తేదీల్లో నిర్వహించాల్సిన ఎమ్మెల్యేల అవగాహన సదస్సు అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్టు రాష్ట్ర శాసన సభా సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర తెలిపారు. ఈ అవగాహన సదస్సు మళ్లీ ఎప్పుడు నిర్వహించేది తదుపరి తెలియజేస్తామన్నారు.

# తిరుపతిలో 59వ ప్రజాదర్బార్

## బాధితుల నుంచి అర్జీలు స్వీకరించిన లోకేష్ - సమస్యలు పరిష్కరించి అండగా నిలుస్తానని హామీ



తిరుపతి (చైతన్య రథం): పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశం అనంతరం విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ తిరుపతి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 59వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్యుల నుంచి అర్జీలు స్వీకరించారు. 2007 నుంచి 2011 వరకు కాంట్రాక్ట్ పద్ధతిలో నియమితులై, సొంత మండలాల్లోని పీహెచ్‌సీ సబ్ సెంటర్లలో సెకెండ్ ఏఎన్‌ఎమ్‌లుగా విధులు నిర్వహిస్తున్న తమను క్రమబద్ధీకరించాలని మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. 16 ఏళ్లుగా రెగ్యులర్ వారితో సమానంగా విధులు నిర్వహిస్తున్నామని, వేతనాలు సరిపోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగావున్న రెగ్యులర్ ఏఎన్‌ఎమ్ పోస్టులను 2007నుంచి పనిచేస్తున్న సెకెండ్ ఏఎన్‌ఎమ్‌లతో భర్తీ చేయాలని కోరారు. ఎస్‌ఎల్‌ఎమ్‌పీసీ కార్పొరేషన్ తరఫున తిరుమల లడ్డూ కౌంటర్‌నందు విధులు నిర్వహించే తాను రోడ్డు ప్రమాదం కారణంగా కొన్ని నెలలుగా విధులకు హాజరుకాలేకపోయానని, రీజాయినింగ్‌కు అనుమతించాలని తిరుపతికి చెందిన ఏ నాగసాయి కార్తీక్ విజ్ఞప్తి చేశారు. హంద్రీనీవా ప్రాజెక్టు కింద భూమి కోల్పోయానని, ఇంటర్ చదివిన తన కుమారుడికి టీటీడీలో కాంట్రాక్ట్ ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని చిత్తూరు జిల్లా ఐరాల మండలం చెంగనపల్లెకు చెందిన పి మునేశ్వరశెట్టి కోరారు. ఆయా సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.















- మంత్రి లోకేష్‌కు మహిళా వర్సిటీ విద్యార్థినుల కృతజ్ఞతలు
- రీసెర్చి, ఇన్నొవేషన్స్‌పై దృష్టి పెట్టి మంచి పేరు తేవాలన్న లోకేష్
- ఇకపై సెమిస్టర్ వారీగా రీయింబర్స్‌మెంట్ విడుదలకు హామీ
- సంస్కరణల కోసం చంద్రబాబుతో పోరాడుతున్నానంటూ ఛలోక్తి
- పద్మావతి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థినులతో మంత్రి లోకేష్ భేటీ

# మీరు వచ్చాకే..
# టెన్షన్ ఫ్రీ ఎడ్యుకేషన్



తిరుపతి (చైతన్య రథం): గత ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వస్తాయో, రావోనన్న ఆందోళనతో చదువుపై దృష్టిపెట్టలేని పరిస్థితులు ఉండేవి. మీరు అధికారంలోకి వచ్చాక బకాయిలు లేకుండా రీయింబర్స్‌మెంట్ సొమ్ము జమ చేస్తుండటంతో టెన్షన్ లేకుండా చదువుకోగలుగుతున్నాం' అని పద్మావతి మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పద్మావతి యూనివర్సిటీ అధునాతన ఇండోర్ స్టేడియంను ప్రారంభించిన అనంతరం ట్రిపుల్ ఈ థర్డ్ ఇయర్ విద్యార్థినుల తరగతి గదిని సందర్శించిన లోకేష్... వారి సాదకబాధకాలు తెలుసుకున్నారు. చంద్రగిరికి చెందిన మేఘన మాట్లాడుతూ... 'మీ తాతగారు ఎన్టీఆర్ హయాంలో తిరుపతిలో మహిళా వర్సిటీ ఏర్పాటుచేశారు. రాష్ట్ర విద్యా మంత్రిగా మా సమస్యలపై మీరు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నందుకు ఆనందంగా ఉంది. గతంలో రీయింబర్స్‌మెంట్ సొమ్ము ఎప్పుడు వస్తుందో, అసలు వస్తుందో, రాదోనన్న ఆందోళనకు గురయ్యేవాళ్లం. కూటమి ప్రభుత్వం వచ్చిక మొదటి సెమిస్టర్‌కు సంబంధించిన సొమ్ము బకాయి పెట్టకుండా విడుదల చేయడం ఆనందంగా ఉంది. గత ప్రభుత్వ హయాంలోని బకాయిలను కూడా విడుదల చేయండి' అని కోరారు.

మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఇకపై ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును సెమిస్టర్ వారీగా విడుదల చేస్తాం. గత ప్రభుత్వం సుమారు రూ.4వేల కోట్ల రూపాయల బకాయిలు పెట్టివెళ్లింది. రాష్ట్రం ఆర్థికంగా కుదుటపడ్డాక విడతలవారీ గత బకాయిలనూ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. తిరుపతికి చెందిన విజయలక్ష్మి అనే విద్యార్థిని మాట్లాడుతూ... 'ఇంజనీరింగ్ పూర్తయ్యాక వివిధ అనుబంధ కోర్సులు నేర్చుకోవడానికి పెద్దఎత్తున ఖర్చుచేయాల్సి వస్తోంది. యూనివర్సిటీలోనే ఉద్యోగాలకు అవసరమైన కోర్సుల్లో శిక్షణ ఇవ్వాలి' అని కోరారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ... టెక్నాలజీలో ర్యాపిడ్‌గా మార్పులు వస్తున్నాయి. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకునేలా విద్యార్థినులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఉన్నత విద్యా విభాగాన్ని బలోపేతం చేస్తున్నాం. ఇటీవలే విద్యాధికుడైన చైర్మన్‌ను నియమించామని చెప్పారు. జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ఏపీ విద్యార్థులు రాణించేలా యూనివర్సిటీ విద్యావిధానంలో సమూల మార్పులు తెస్తామన్నారు. ప్రభుత్వంతోపాటు ప్రైవేటు ఇంజనీరింగ్ విద్యను కూడా సమాంతరంగా అభివృద్ధి చేసి, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తామని లోకేష్ చెప్పారు. మౌనిక అనే విద్యార్థిని మాట్లాడుతూ... 'విద్యతోపాటు స్పోర్ట్స్‌కు ప్రోత్సాహం కల్పించాలి' అని కోరారు.

విద్యాబోధన ఎలా ఉందని మంత్రి లోకేష్ ఆరాతీయగా, వర్సిటీలో టీచింగ్ చాలా బాగుందని విద్యార్థినులు చెప్పారు. రాజకుమారి అనే విద్యార్థిని మాట్లాడుతూ... వర్సిటీలో అందించే ఆహారం కొంచం ఇబ్బందికరంగా ఉంది. మార్పులు చేయాలని కోరారు. రెండు వారాల్లో సరిచేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. వర్సిటీలో ఏర్పాటు చేసిన కొత్త ఇండోర్ స్టేడియంలో 20రోజుల్లో అధునాతన పరికరాలు అందుబాటులోకి వస్తాయని హామీ ఇచ్చారు. వర్సిటీలో ట్రిపుల్ ఈ విద్యను అభ్యసించిన వారికి ప్లేస్‌మెంట్స్ 36శాతం మందికే వచ్చాయి. ఈ విషయంలో శ్రద్ధ వహించాలని విద్యార్థినులు కోరారు. ట్రిపుల్ ఈ విద్యార్థులకు ఐటిలో శిక్షణ ఇవ్వాలని విద్యార్థినులు విజ్ఞప్తిచేశారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్‌లో సైతం మంచి అవకాశాలు ఉన్నాయి. రీసెర్చి, ఇన్నొవేషన్స్‌పై దృష్టి పెట్టండి. యూనివర్సిటీకి అంతర్జాతీయస్థాయి ఖ్యాతి లభించేలా అధునాతన ఆవిష్కరణలు చేయాలని కోరారు. కడపకు చెందిన సరీమ్ మాట్లాడుతూ వర్సిటీ హెల్త్ సెంటర్‌లో జనరల్ డాక్టర్‌తోపాటు సైకాలజిస్ట్‌ను కూడా ఏర్పాటు చేయాలని కోరారు మంత్రి లోకేష్ మాట్లాడుతూ... జీవితం అంతా మనం అనుకున్నట్టు ఉండదు. ఒడిదుడుకులు, అవాంతరాలు ఉంటాయి. నేను 2019లో మంగళగిరిలో ఓటమి చెందినపుడు బాధపడ్డా. తర్వాత ప్రజలతో మమేకమై ఐదేళ్లు సేవచేశా. రాష్ట్రంలో 3వ అతిపెద్ద మెజారిటీతో అక్కడి ప్రజలు తనను గెలిపించారని అన్నారు.



శిరీష అనే విద్యార్థిని మాట్లాడుతూ... ట్రిపుల్ ఈలో 70మంది వరకు విద్యనభ్యసిస్తున్నాం. ఉద్యోగావకాశాలు తక్కువగా ఉంటున్నాయి. తాము 4వసంవత్సరం కోర్సు పూర్తిచేసే లోగానే వివిధ ఉద్యోగాలకు సంబంధించిన కోచింగ్ ఇప్పించండి. ప్లేస్‌మెంట్ కౌన్సిలింగ్‌కు ముందే తమకు శిక్షణనిస్తే ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. లైబ్రరీలో సరిపడా పుస్తకాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తిచేశారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ట్రిపుల్ ఈ విద్యార్థినుల ప్లేస్‌మెంట్స్‌కు ఎటువంటి ఢోకా లేదు. రేణిగుంట, కడపల్లో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఏర్పాటుచేశాం. కొత్తపరిశ్రమలు రావడానికి అవసరమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నాం. డిజైనింగ్‌కు సంబంధించిన యూనిట్లు కూడా వస్తున్నాయని వివరించారు. హాస్టల్‌లో సోలార్ వాటర్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని పలువురు విద్యార్థినులు కోరారు.

హాస్టల్, తరగతి గదుల్లో మరమ్మతులు వచ్చినపుడు వెనువెంటనే చేపట్టాలని అన్నారు. విద్యార్థినులు చెప్పిన సమస్యలన్నింటినీ నోట్ చేసుకున్న మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాబోయే మూడునెలల్లో అన్ని యూనివర్సిటీల్లో నిర్మాణాత్మకమైన మార్పులు తెస్తామని, విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యావ్యవస్థలో సంస్కరణల కోసం తాను జగన్మోహన్‌రెడ్డిపై చేసిన పోరాటంకంటే మూడురెట్లు అధికంగా చంద్రబాబుతో పోరాడుతున్నానని చమత్కరించారు. సంస్కరణల అమలుకు విద్యార్థినులు అందించిన ఫీడ్‌బ్యాక్ తమకు ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు.





చైతన్యరథం

# క్రీడలకూ అత్యంత ప్రాధాన్యం

- అమరావతిలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్
- పద్మావతి వర్సిటీలో రూ.7.5 కోట్లతో అధునాతన ఇండోర్ స్టేడియం
- ప్రారంభించిన రాష్ట్ర విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్








తిరుపతి (చైతన్య రథం): రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేసి, క్రీడలకు అనువైన వాతావరణాన్ని కల్పిస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో కేంద్ర ప్రభుత్వం, మహిళా యూనివర్సిటీ, శాప్ సంయుక్తంగా రూ. 7.5 కోట్లతో నిర్మించిన ఖేలో ఇండియా మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాన్ని మంత్రి లోకేష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అమరావతిలో అధునాతన అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. పద్మావతి యూనివర్సిటీ వేదికగా ఉత్తమ క్రీడాకారిణులను తయారు చేసేందుకు కొత్తగా నిర్మించిన మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారిణులతో మంత్రి లోకేష్ కొద్దిసేపు షటిల్ ఆడి ఉత్సాహపర్చారు. అధునాతన సౌకర్యాలతో ఏర్పాటుచేసిన ఏరోబిక్స్, టైక్వాండో, యోగా మెడిటేషన్ సెంటర్లనూ లోకేష్ ప్రారంభించారు. యూనివర్సిటీ విద్యార్థినులు, క్రీడాకారిణులు ఇక్కడ ఏర్పాటు చేసిన క్రీడా వసతులను వినియోగించుకుని రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.
యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉమా మాట్లాడుతూ క్రీడాకారిణులకు యూనివర్సిటీలో మంచి శిక్షణ వేదిక లభించడం తమ విద్యార్థినులకు గొప్ప అవకాశమన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు మాట్లాడుతూ... రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. క్రీడాభివృద్ధికి మంత్రి లోకేష్ చూపుతున్న చొరవ, కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్, యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ ఉమ, రిజిస్ట్రార్ రజని, ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.













చైతన్యరథం





# కార్యకర్తలే నా ప్రాణం

- ఇకపై నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా వాళ్లతోనే భేటీలు
- తిరుపతిలో కార్యకర్తలు, నేతలతో లోకేష్ సమన్వయ సమావేశం
- ఉత్తమ పనితీరు కనబరిచిన శ్రేణులకు ప్రశంసా పత్రాలు అందజేత
- సమస్యలు తెలుసుకుని, అండగా నిలబడాలని నేతలకు పిలుపు



తిరుపతి (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలతో అతిపెద్ద కుటుంబంగా మారిన సందర్భంలో కార్యకర్తే అధినేతని ప్రకటించిన ఐటీ మంత్రి నారా లోకేష్... తాను అన్న మాటలను ఆచరణలో పెట్టారు. కార్యకర్తే అధినేత అన్న మాటను శిరసావహిస్తూ.. తిరుపతి నియోజకవర్గ పర్యటనలో ముందుగా పార్టీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇకపై ఏ నియోజకవర్గ పర్యటనకు వెళ్లినా మొదట కార్యకర్తలతో భేటీ కావాలని నిర్ణయించుకున్నారు. బాబు ష్యూరిటీ–భవిష్యత్‌కు గ్యారెంటీ, పార్టీ సభ్యత్వం, ఓటర్ వెరిఫికేషన్, మన టీడీపీ యాప్‌లో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలు, నాయకులతో ఎక్కువ సమయం కేటాయించనున్నారు. అందులో భాగంగానే తిరుపతిలో పర్యటించిన లోకేష్.. ముందుగా టీడీపీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్‌లతో పాటు బాబు ష్యూరిటీ–భవిష్యత్‌కు గ్యారెంటీ, మన టీడీపీ యాప్, సభ్యత్వ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను పరిష్కరించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## పనిచేసే వారిని ప్రోత్సహిస్తా..

మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మా అందరికీ పదేపదే చెప్పేది.. ఏ నియోజకవర్గంలో పర్యటించినా అక్కడి క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులను కలిసి మాట్లాడాలని. అనంతరం బాబు ష్యూరిటీ– భవిష్యత్ గ్యారంటీ, మన టీడీపీ యాప్, సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం కావాలని ఆదేశించారు. అందులో భాగంగానే పార్టీని బలోపేతం చేసేందుకు నేను అధిక సమయం మీతో గడుపుతున్నా. పార్టీ, ప్రభుత్వం రెండూ అనుసంధానమై ముందుకు పోవాల్సిన అవసరముంది. పార్టీలో నూతనంగా క్లస్టర్, యూనిట్, బూత్ విధానాన్ని తీసుకురావడం జరిగింది. గతంలో నేను పాదయాత్ర చేసినప్పుడు.. అన్నా నేను కష్టపడ్డాను.. నన్ను గుర్తించడం లేదని చాలా మంది నాతో చెప్పారు. సీనియర్లు, జూనియర్లను సమానంగా గౌరవిస్తా, పనిచేసే వారిని ప్రోత్సహిస్తా. పార్టీ లేకపోతే మనం ఎవరూ లేము అని గుర్తుంచుకోవాలి. ఇవాళ మనకు సమాజంలో గౌరవం లభిస్తోందంటే అందుకు కారణ తెలుగుదేశం పార్టీనే అని లోకేష్ అన్నారు.

## కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, అండగా నిలబడాలి

ఎన్నికల్లో గెలిచాం, తిరుగులేదనే ధోరణి సరికాదు. నిత్యం ప్రజల్లో ఉండాలి. మంగళగిరిలో నేను 91వేల మెజార్టీతో గెలిచా. నాకు ఎంత పని ఒత్తిడి ఉన్నా మంగళగిరి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నా. బాధ్యత పెరిగింది. కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలబడాలి. అలకలు మానుకుని నాయకులు సమిష్టిగా పనిచేయాలి. గత ఐదేళ్లలో మనం అనేక కష్టాలు ఎదుర్కొన్నాం. అక్రమ కేసులు పెట్టారు, లాఠీఛార్జి చేశారు. అవన్నీ మర్చిపోకూడదు. ఇది మన కుటుంబం. పార్టీలో సంస్కరణల కోసం అహర్నిశలు కష్టపడుతున్నా. పార్టీలో పొలిట్‌బ్యూరో ఉంటుంది. అందులో చర్చ జరగాలి. తర్వాత నిర్ణయం తీసుకోవాలి. మంగళగిరిలో లక్ష సభ్యత్వాలు చేయడం జరిగింది. శాశ్వత సభ్యత్వాలు దాదాపు 180 వరకు చేశాం. ఇక్కడ ఆ స్థాయిలో జరగలేదు. పార్టీని బలోపేతం చేసేందుకు అందరం కష్టపడాలి. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో ఎవరు పనిచేశారో తెలుసుకుని వారికే పదవులు ఇస్తాం. అందరూ కలిసికట్టుగా పనిచేయాలి. త్వరలో నూతన విధానం తీసుకువస్తున్నాం. జాతీయ అధ్యక్షుల నుంచి బూత్ ఇంఛార్జ్, బూత్ కమిటీ సభ్యుల వరకు అందరం కుటుంబ సాధికార సారథిలో (కేఎస్ఎస్) నమోదు కావాల్సి ఉంటుంది. పార్టీ సభ్యత్వం తీసుకున్న తర్వాత పార్టీ పదవి కావాలన్నా, నామినేటెడ్ పోస్టు కావాలన్నా కేఎస్ఎస్‌లో ఉండాలి. పార్టీ ఏ పిలుపునిచ్చినా 120మంది ఓటర్లతో కూడిన కేఎస్ఎస్‌ను కలవాలి, వారికి చెప్పాలి. కేఎస్ఎస్ కార్యక్రమం తర్వాత క్లస్టర్, యూనిట్, బూత్‌ఇంఛార్జ్‌లను నియమిస్తాం. అనంతరం గ్రామ కమిటీలు, వార్డు కమిటీలు, పట్టణ కమిటీలు నియమించడం జరుగుతుంది. మహానాడు తర్వాత రాష్ట్ర కమిటీని ఏర్పాటుచేయడం జరుగుతుందని లోకేష్ వివరించారు.

## వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి

పార్టీ ఏ కార్యక్రమం పిలుపునిచ్చినా కలిసికట్టుగా పనిచేయాలి. ప్రజల్లోకి తీసుకెళ్లాలి. గ్రూప్ రాజకీయాలకు దూరంగా ఉండాలి. మన లక్ష్యం ఒక్కటే పార్టీ బలోపేతం కావడం. అందుకు అహర్నిశలు కష్టపడాలి. ఈరోజు వైసీపీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. కానీ పెద్దపెద్ద మాటలు చెబుతున్నారు. టీడీపీ హయాంలోనే పెన్షన్ వెయ్యి రూపాయలకు పెంచడం జరిగింది. జగన్ రెడ్డికి వెయ్యి పెంచడానికి నాలుగున్నరేళ్లు పట్టింది. నేడు మనం వృద్ధాప్య పెన్షన్ రూ.4వేలు, వికలాంగ పెన్షన్ రూ.6వేలు, పూర్తి వికలాంగులకు రూ.15వేలు పెన్షన్ అందిస్తున్నాం. దేశంలో ఈస్థాయిలో ఎక్కడా పెన్షన్ అందించడం లేదు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసింది టీడీపీనే. గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఏప్రిల్, మేనెల నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ అమలుచేస్తామని చంద్రబాబు చాలా స్పష్టంగా చెప్పారు. జగన్‌రెడ్డి సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఏమైంది? సీపీఎస్ రద్దు చేస్తామన్నారు, ఏమైంది? ఇవన్నీ మనం మాట్లాడాలి. వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి. ఆర్థిక ఇబ్బందులు ఉన్నమాట వాస్తవం. జగన్‌రెడ్డి అన్నీ అప్పులు చేసి పోయారు. అయినప్పటికీ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నాం, పెన్షన్ అందిస్తున్నాం. టీఏ, డీఏ బకాయిలు చెల్లిస్తున్నాం. వైసీపీ నేతలు రెడ్‌బుక్ గురించి మాట్లాడుతున్నారు. వైసీపీ నాయకులు ప్రజలను, మనల్ని ఇబ్బంది పెట్టారు. తప్పుచేసిన వారిని పద్ధతి ప్రకారం చట్టపరిధిలో శిక్షిస్తాం' అని లోకేష్ అన్నారు.

## నాకు కోటిమంది పార్టీ కుటుంబ సభ్యులున్నారు

పార్టీ నిర్ణయానికి అందరూ కట్టుబడి పనిచేయాల్సిన అవసరం ఉంది. పార్టీ ఏ పిలుపునిచ్చినా జయప్రదం చేయాలి. కూటమి నేతలను కలుపుకుని పోవాలి. ఏదైనా సమిష్టిగా చర్చించుకుని సమస్యలను పరిష్కరించుకోవాలి. నాకు పార్టీ సుప్రీం. పార్టీ లేకపోతే యువగళం లేదు, లోకేష్ లేడు. నాకు పదవులు ముఖ్యం కాదు. పార్టీని బలోపేతం చేసేందుకే నేను ఇక్కడ ఉన్నాను. అందుకే కార్యకర్తలను కలుస్తున్నాం. నేను ఏ నియోజకవర్గానికి వెళ్లినా కార్యకర్తలతో సమావేశమవుతా. క్లస్టర్, యూనిట్, బూత్‌లను బలోపేతం చేయాలి. నేను 80శాతం సమయం కార్యకర్తలు, నాయకులను కలిసేందుకు కేటాయిస్తున్నా. నాయకులు కార్యకర్తలను కలుసుకుని వారి సమస్యలు పరిష్కరించాలి. పార్టీకి సమయం కేటాయించాలి. కార్యకర్తలకు ఏ పార్టీ చేయని విధంగా ప్రమాద బీమా రూ.5 లక్షలు చేశాం. త్వరలో కార్యకర్తల ఆరోగ్యానికి సంబంధించి కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టబోతున్నాం. కార్యకర్తల పిల్లలకు ఉద్యోగాలు కల్పించేందు పార్టీ కేంద్ర కార్యాలయంలో కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటుచేస్తాం. నాకు అక్కా చెల్లెళ్లు, అన్నాతమ్ముళ్లు లేరు. నాకు ఉన్నది కోటిమంది పార్టీ కుటుంబ సభ్యులు. మీకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని క్యాడర్‌కు లోకేష్ హామీ ఇచ్చారు.

## కార్పొరేటర్లతో సమావేశమైన లోకేష్

కార్యకర్తలతో సమావేశం అనంతరం మంత్రి నారా లోకేష్ తిరుపతి నగర కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. వార్డుల అభివృద్ధికి ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.









# మిర్చి రైతులను మోసగించింది జగనే..

- గత ప్రభుత్వంలో మద్దతు ధరను తగ్గించారు
- వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసి బురద జల్లే వ్యాఖ్యలు
- రైతుల మేలు కోసమే ఎంఎస్‌పీ ఖరారు చేయలేదు
- గత బకాయిలు చెల్లించి చంద్రబాబు మంచి చేశారు
- ధరపై కేంద్రంతో చర్చించేందుకు ఢిల్లీ వెళుతున్నారు
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి(చైతన్యరథం): బహిరంగ మార్కెట్‌లో మిర్చికి డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించినట్లయితే రైతులు నష్ట పోతారు అనే ఉద్దేశంతో మిర్చికి ఇప్పటవరకూ కనీస మద్దతు ధర ప్రకటించలేదని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీలంక, చైనా, మలేషియా తదితర దేశాలకు మన మిర్చి ఎగుమతి అయ్యేదని, అయితే ఆయా దేశాలు సొంతంగా మిర్చి సాగు చేసుకోవడం వల్ల ఎగుమతులు చాలా తగ్గి ధరలు కూడా తగ్గినట్లు చెప్పారు. కానీ ప్రస్తుతం చైనాలో మిర్చి పంట సరిగా లేకపోవడం వల్ల మళ్లీ ఆ దేశం మన మిర్చి పంటపై ఆధారపడే పరిస్థితులు ఏర్పడ్డాయని వివరించారు. ఫలితంగా మిర్చి ధరలు భారీగా పెరిగే పరిస్థితులు నెలకొన్నాయని మంత్రి తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం మిర్చికి కనీస మద్దతు ధర ప్రకటించినట్లయితే రైతులు పెద్దఎత్తున నష్టపోయే అవకాశం ఉన్నందున ప్రకటించలేదని తెలిపారు. లాభదాయకతను దృష్టిలో పెట్టుకుని రైతులు కొంత మంది పత్తి, మొక్కజొన్న,కందులు తదితర ప్రత్యామ్నాయ పంటలు వైపు మారటం వల్ల ఈ ఏడాది దాదాపు 2 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు తగ్గిందన్నారు. రాష్ట్రంలోని మిర్చి రైతులకు సాధ్యమైనంత మేర సహకరించాలని, ప్రస్తుతం ఉన్న కేంద్రం మద్దతు ధరను కూడా పెద్ద ఎత్తున పెంచాలని కోరేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళుతున్నారని చెప్పారు. ఈ విషయంలో కేంద్రానికి సీఎం ఇప్పటి వరకూ నాలుగు లేఖలు రాయడం జరిగిందన్నారు. అలాగే కేంద్రమంత్రుల బృందంతో చర్చించనున్నారని, చర్చల ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## జగన్ ప్రభుత్వంలో మిర్చి రైతులకు నష్టం

అయితే ఈ విషయాలను అన్నింటినీ వక్రీకరిస్తూ ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకుడు రాజకీయం చేస్తూ




తమ ప్రభుత్వంపై బురద జల్లే విధంగా ప్రయత్నించడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. మిర్చి రేటు రూ.13 వేలకు పడిపోయిందని ఆరోపిస్తున్నారని, అయితే గత పదేళ్లలో మిర్చి ధరలు పరిశీలిస్తే అత్యధికంగా రూ.13,600 మాత్రమే ఉందని తెలిపారు. కేవలం గత రెండేళ్లు మాత్రమే అంతర్జాతీయంగా కొన్ని కారణాలు వల్ల మిర్చి రైతుకు రూ.20 వేల ధర పలికిందన్నారు. రాష్ట్ర జనాభాలో దాదాపు 70 శాతం జనాభాకు ప్రధాన జీవనోపాధిగా ఉన్న వ్యవసాయ అనుబంధ రంగాలను గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్వీర్యం చేసిన వ్యక్తి ఇప్పుడు ఈ విధంగా మాట్లాడటం ఎంతో ఆశ్చర్యంగా ఉంద న్నారు. భూసార పరీక్షలను పూర్తిగా నిలిపివేయడమే కాకుండా, వ్యవసాయ యాంత్రీకరణ కింద ఒక్క పైసా కూడా కేటాయించలేదన్నారు. బిందు సేద్యాన్ని ప్రోత్సహించే విధం గా డ్రిప్ / స్ప్రింక్లర్లను ఏ ఒక్కరికీ పంపిణీ చేయలేదన్నారు. దాదాపు రూ.1600 కోట్లు మేర ధాన్యం కొనుగోలు బకాయిలను పెట్టిపోతే తాము అధికారంలోకి వచ్చిన వెంటే రైతులకు ఆ సొమ్మును చెల్లించడం జరిగిందన్నారు. 2020 జనవరి మాసంలో బహిరంగ మార్కెట్‌లో మిర్చి ధర దాదాపు రూ.12 వేల వరకూ ఉంటే అదే సమయంలో జగన్ ప్రభుత్వం మిర్చికి రూ.7,000 కనీస మద్దతు ధరను ప్రకటించి రైతులకు పూర్తిస్థాయిలో నష్టాన్ని కలిగిం చిందని గుర్తుచేశారు. ఆ సమయంలో కూడా మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ కింద ఒక్క పైసా కూడా అప్పటి ముఖ్యమంత్రి ప్రకటించలేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో 2017లో దాదాపు రూ.138 కోట్ల మేర మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ కేటాయించి రైతులను పెద్దఎత్తున ఆదుకోవడం జరిగిందని వివరించారు. అదేవిధంగా వచ్చే బడ్జెట్‌లో మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌ను పెద్దఎత్తున ప్రతిపాదించడం జరుగుతుంద న్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు ఢిల్లీరావు, మార్కెటింగ్ శాఖ సంచాలకులు, రైతుబజార్ల సీఈవో విజయసునీత పాల్గొన్నారు.

### ఈఎస్ఐ ఆసుపత్రులలో

# మెరుగైన వైద్యసేవలు




- త్వరలో అందుబాటులోకి స్విమ్స్ ఆసుపత్రి రెఫరల్స్
- ఖాళీగా ఉన్న నర్సింగ్, పారా మెడికల్ పోస్టుల భర్తీ
- కార్మిక, బీమా వైద్యసేవల మంత్రి వాసంశెట్టి సుభాష్
- తిరుపతి శాఖ ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీలు

తిరుపతి(చైతన్యరథం): రాష్టంలో కార్మికులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు కార్మిక, ఫ్యాక్టరీలు, బీమా వైద్యసేవల మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఆయన బుధవారం మధ్యాహ్నం తిరుపతి కార్మిక రాజ్య బీమా (ఈఎస్ఐ) ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని అవుట్ పేషెంట్ బ్లాక్, అత్యవసర విభాగం, ఓపీ రిజిస్ట్రేషన్ విభాగం, ఇతర విభా గాలను తనిఖీ చేశారు. గత సంవత్సరం నవంబర్‌లో ఆసుపత్రి సందర్శనకు వచ్చినప్పు డు ఉన్న అవుట్ పేషెంట్స్ నమోదు సంఖ్య 150 నుంచి ప్రస్తుతం 350 వరకు పెరగ డం, ఇన్ పేషెంట్స్ అడ్మిషన్స్ సంఖ్య 30 నుంచి 53 వరకు పెరగడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పేషెంట్స్‌కు ఐదేళ్లుగా సక్రమంగా లేని ల్యాబ్ కిట్స్, రీ ఏజెంట్స్, ఇతర పరికరాలను సుమారు రూ.5 లక్షల తన సొంత ఖర్చుతో సమకూర్చడం, ఇతర సేవలు సమకూరడంపై ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఎం.శ్యాంబాబును అభినందిస్తూ సన్మానించారు. రాష్ట్రంలోని ఇతర ఆసుపత్రులు, డిస్పెన్సరీలు తిరుపతి ఆసుపత్రిని ఆద ర్శంగా తీసుకుని కార్మికులకు మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఆరేళ్లకు పైగా రాయలసీమ, నెల్లూరు లాంటి జిల్లాల ఈఎస్ఐ కార్మికులకు అందని ద్రాక్షగా ఉన్న తిరుపతి స్విమ్స్ ఆసుపత్రి సెకండరీ, టెరిషరీ రెఫరల్ వైద్యసేవలు మరికొన్ని రోజుల్లో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఇందుకు ప్రత్యేక కృషి చేసిన రాష్ట్ర బీమా వైద్యశాఖ డైరెక్టర్ వి.ఆంజినేయులు, ఈఎస్ఐ విజయవాడ రీజినల్ డైరెక్టర్, తిరుపతి ప్రాంతీయ అధికారులకు అభినందనలు తెలిపారు. అలాగే ఈఎస్ఐ ఆసుపత్రులలో కార్మి కులకు మెరుగైన ల్యాబ్ సర్వీస్‌లు, ఇన్ పేషెంట్స్ సేవలు అందించేందుకు అన్నీ చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్ర బీమా వైద్యశాఖలో గత 15 ఏళ్లుగా భర్తీకి నోచుకోని నర్సింగ్, పారా మెడికల్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఈఎస్ఐలో ఎటువంటి అలసత్వాన్ని సహించమని, అలాగే కష్టపడి సంస్థ అభివృద్ధి చేసే వారిని మరిచేది లేదని ఇంకా మెరుగైన వైద్యసేవలు అందించడానికి నా వైపు నుంచి అన్ని తొందరలో సమకూర్చి మళ్లీ కలుస్తానని చెప్పారు. మంత్రి వెంట ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఎం.శ్యాంబాబు, సీఎస్ఆర్ఎంవో ఎ.వి.ఎస్.ప్రసాద్ ఉన్నారు.

# కట్టిపడేస్తున్న పల్లె కళలు!



- గ్రామీణ భారత మహొత్సవం -ఏపీ 2025
- ప్రదర్శనలో స్టాల్స్‌కు పోటెత్తుతున్న మహిళలు
- 23తో ముగియనున్న గ్రామీణ ఉత్సవం..
- నాబార్డు డీజీఎం మురారీ మోహన్ బెహ్రా వెల్లడి

అమరావతి (చైతన్య రథం): ఎంతో ప్రతిష్టాత్మక్మంగా ప్రారంభమైన "గ్రామీణ భారత మహొత్సవం –ఆంధ్రప్రదేశ్ 2025" ను ఈనెల 14న మేరిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ప్రారంభించినట్టు నాబార్డు డీజీఎం మురారీ మోహన్ బెహ్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ భారతదేశ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటైన ప్రదర్శనను ఇప్పటి వరకు 10వేల మంది సందర్శించగా వివిధ వస్తువుల కొనుగోలు ద్వారా రూ.35 లక్షల ఆదాయం వచ్చిందన్నారు.

నగర ప్రజలతోపాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారికి వివిధ రాష్ట్రాలనుంచి ఏర్పాటైన కళాఖండాలు, వస్త్రాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. దేశంలోనే వివిధ రాష్ట్రాలనుంచి నైపుణ్యం కలిగిన చేనేత మరియు హస్త కళాకారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులు ఇందులో ప్రదర్శిస్తున్నారన్నారు. గ్రామీణ భారతదేశ అభివృద్ధి కోసం నాబార్డు చేస్తున్న సమగ్ర కృషిని నగర ప్రజలు మరింత ఆదరించాలన్నారు. రాష్ట్రస్థాయి ప్రదర్శన ఈనెల 24 (ఆదివారం)తో ముగియనుందని, నగర ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రదర్శనలో రాష్ట్ర సాంప్రదాయ హస్తకళల్లో మంగళగిరి పట్టు, ఉప్పాడ, పొందూరు ఖద్దరు, తెలంగాణ ప్రత్యేకతలైన నారాయణపేట సిల్క్, కాటన్ చీరలు ఉన్నాయన్నారు. అలాగే శ్రీకాకుళంలోని సిక్కోలు కాటన్ చీరలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. తిరుపతికి చెందిన బాలాజీ హస్తకళలు, ధర్మవరం పట్టుచీరలు, బాలాజీ కాటన్ సిల్క్, కొండపల్లి, ఏటికొప్పాక వంటి సంప్రదాయ కళాఖండాలతోపాటు, తమిళనాడు నుండి ప్రత్యేకంగా వచ్చిన నవసారిగై పట్టు చీరలు కూడా ఈ ప్రదర్శనలో ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు.



చైతన్యరథం

## టీడీపీతోనే రైతులకు మేలు..

# చర్చకు సిద్ధమా?



- రైతుల ఆత్మహత్యల్లో మూడో స్థానంలో నిలిపావ్
- రౌడీలు, దొంగలను తీసుకెళ్లి పరామర్శ డ్రామాలా?
- అప్పుడు ఎందుకు వారిని పరామర్శించలేదు?
- మిర్చి ధర తగ్గించి మోసగించింది మీరు కాదా?
- జగన్‌రెడ్డిపై సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజం

అమరావతి (చైతన్యరథం): జగన్‌రెడ్డి కష్టాల్లో ఉన్న మిర్చి రైతులను పరామర్శించ డానికి వెళ్లినట్లు లేదు.. ఏదో డ్రామా ఆడటానికి వెళ్లినట్లు ఉందని టీడీపీ పొలిట్‌బ్యూ రో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. పైగా రైతుల కు చెందిన 14 బస్తాల మిర్చిని లేళ్ల అప్పిరెడ్డి మనుషులు ఎత్తుకెళ్లిపోయారని, రౌడీ లు, దొంగలను తీసుకెళ్లి జగన్‌రెడ్డి రైతు పరామర్శ పేరుతో డ్రామా ఆడారని వ్యాఖ్యా నించారు. మీ ప్రభుత్వంలో నల్ల తామర తెగులు సోకి లక్షల ఎకరాల మిర్చి పంట దెబ్బ తిన్నప్పుడు ఎందుకు రైతులను పరామర్శించలేదని ప్రశ్నించారు. దేశంలో రైతుల ఆత్మహత్యల్లో ఏపీని మూడో స్థానంలో పెట్టావ్.. కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానానికి తీసుకెళ్లావ్..అప్పుడు ఎందుకు రైతులు గుర్తుకురాలేదని నిలదీశారు. టీడీపీ హయాంలో ప్రతిష్టాత్మకంగా రూ.2,300 కోట్లతో రాయలసీమలో డ్రిప్ ఇరిగేష న్‌ను దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. అధి కారంలోకి వచ్చిన వెంటనే దాన్ని రద్దు చేసి రైతులకు నష్టం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు.

### రైతులకు అండగా ఉన్నాం.. దమ్ముంటే చర్చకు రా

2017-18లో యాంత్రీకరణలో రూ.650 కోట్లు ఖర్చు చేశాం. సూక్ష్మ పోషక పదార్థాలు కొనలేని రైతులకు అండగా ఉన్నాం. 100 శాతం సబ్సిడీతో రైతులకు జింక్, సిప్సన్, బోరాన్ ఫ్రీగా ఇచ్చాం. మూటలు మూటలు ట్రాక్టర్లలో తీసుకెళ్లారు. రైతులకు టార్పాలిన్, స్ప్రే గన్ ఇవ్వని పరిస్థితి మీ ప్రభుత్వంలో ఉంది. దేశంలో సగ టు రైతు అప్పు రూ.74,500 ఉంటే.. ఒక్క ఏపీలోనే నీ హయాంలో రూ.2.40 లక్ష లు ఉంది..దానికి కారణం నువ్వు కాదా? ధాన్యం కొన్న ఆరు నెలలకు గాని మీ హయాంలో డబ్బులు పడలేదు. మేము ధాన్యం కొన్న 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నాం. 09-01-2020 జీఓ 28 విడుదల చేసి రెడ్ చిల్లి క్విం టా రూ.7 వేలకే కొన్నారు. 2023లో కూడా అదే జరిగింది. కానీ ఈ రోజు మా ప్రభుత్వ హయాంలో రూ.11 వేల నుంచి రూ.14 వేలకు పలుకుతోంది.

రోజూ రూ.500 పెరుగుతూనే ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు క్లియర్‌గా 10 అంశాలతో కేంద్రానికి లేఖ రాశారు. మిర్చి ధరలపై ఢిల్లీలో కేంద్రమంత్రిని కలవబోతున్నారు. మీ హయాంలో ఢిల్లీకి వెళ్లి ఏనాడైనా రైతుల గురించి మాట్లాడారా? అని ప్రశ్నిం చారు. ఎంతసేపు కేసులు, జైలు, బెయిల్ గురించి మాట్లాడారే తప్ప రైతులకు ఏమి చేశారని ప్రశ్నించారు. 2017లో మిర్చి రైతులకు రూ.1500 క్వింటాల్‌కు బోనస్ ఇచ్చాం. మీ ఐదేళ్ల పాలనలో ఎప్పుడైనా ఇచ్చారా అని నిలదీశారు. రైతుల విషయం లో దారుణాలు చేసింది జగన్‌రెడ్డి. డ్రిప్ ఇరిగేషన్‌కు 60 సబ్సిడీ కేంద్రం ఇస్తే.. 40 శాతం రాష్ట్రం ఇవ్వాలి.. అది కూడా రద్దు చేశావ్..ఆ హక్కు ఎవరిచ్చారు? ఐ ప్యాక్, పేటీఎం టీం ఏం చెబితే అది చేస్తున్నావ్..నిన్ను చూసి నవ్వాలో ఏడవాలో తెలియడం లేదు. పరామర్శ పేరుతో వచ్చి రెండురోజులు షో చేసి మళ్లీ బెంగళూరు ప్యాలెస్‌కు వెళతావ్..రాష్ట్ర ప్రజల ను, అన్ని రంగాలను మోసం చేసినందుకే 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పారు. 9 నెలలు కూడా పూర్తి కాని ఈ ప్రభుత్వంపై బురద జల్లుతూ విష ప్రచారం చేస్తూ నిందలు వేస్తే నమ్మే స్థితిలో ప్రజలు లేరని హితవుపలికారు. ఇలాంటివి ఆపేసి దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు.

### చైల్డ్ ఆర్టిస్టులతో డ్రామాలా?

కరువు మండలాలతో మాకు సంబంధం లేదు.. కేంద్రం చూసుకుంటుందని కాకా ణి గోవర్ధన్‌రెడ్డి చెబుతాడు. మిర్చికి రూ.7 వేలు కనీస మద్దతు ధర ఇచ్చిన నువ్వు ఈ రోజు డ్రామాలు ఆడుతున్నావ్. 2014 -19 మధ్య వ్యవసాయ శాఖకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు నేను సిద్ధం. మీ మాజీ మంత్రులు కన్నబాబు, కాకాణి గోవ ర్ధన్‌రెడ్డి ఎవరిని చర్చకు పంపిస్తావ్..నేను సిద్ధం, మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు. మీ హయాంలో ఆక్వా రైతులు క్రాప్ హాలిడే ప్రకటించిన విషయం గుర్తులేదా అని ప్రశ్నించారు. తమ హయాంలో ఐఎస్ఐ మోటార్లు ఫ్రీగా ఇచ్చాం. నువ్వు వాటిని రద్దు చేశారు. ఇలాంటి దారుణాలు రైతుల విషయంలో చేసిన నువ్వు ఇప్పుడు రైతుల గురించి మాట్లాడితే నవ్విపోతున్నారు. చైల్డ్ ఆర్టిస్టలను తీసుకొచ్చి డ్రామాలు ఆడిస్తున్నావ్. ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో చదివే అమ్మాయికి అమ్మఒడి రాలేదని నిన్న మాట్లాడిస్తున్నారు నీ పేటీ ఎం బ్యాచ్. ఆ అమ్మాయి వాళ్ల నాన్నకు బంగారు షాప్ ఉంది.

గురజాలలో మూడు అం తస్థుల బిల్డింగ్ ఉంది. టాలీవుడ్‌లో చైల్డ్ ఆర్టిస్టుల కొరత ఉందని.. మీ పేటీఎం బ్యాచ్ చైల్డ్ ఆర్టిస్టులను తయారు చేస్తున్నారు. మా ప్రభుత్వంలో ఎకరాకు మిర్చి 30 నుంచి 35, 40 క్వింటాలు వచ్చేది. మీ హయాంలో 10కే పడిపోయింది. అప్పుడు రైతులను పరామర్శించావా? ఐదేళ్ల పాటు తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని ఈ రోజు షో చేస్తున్నావ్. పేటీఎం బ్యాచ్ వల్లే వై నాట్ 175 అన్నావ్.. వై నాట్ 25 ఎంపీ సీట్స్ అన్నావ్..ఏమైంది 11 సీట్లు ఇచ్చి ఇంట్లో కూర్చోబెట్టారు. నిన్న వంశీని పరామర్శించడానికి వెళ్లి మగవాళ్ల అందం గురించి మాట్లాడుతున్నారు. మగవాళ్ల అందం గురించి మగవాళ్లు మాట్లాడటం ఏంది? ఏదో తేడా కొడుతుంది.. విజయమ్మ ఎలాగూ లేదు.. భారతమ్మ అయినా జగన్‌ను మంచి సైక్రియాటిస్ట్‌కు చూపిస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు.

# రైతుల ఆత్మహత్యలు జగన్‌రెడ్డి పాపమే

- నాడు మిర్చి ధర కోతేసి మోసగించారు
- నేడు ఏదో ఉద్ధరిస్తున్నట్లు పరామర్శలా?
- ఎప్పుడైనా ఒక్క రూపాయి సాయం చేశారా?
- మిర్చి రైతులకు మేలు చేసింది చంద్రబాబే
- టీడీపీ బీసీ నాయకుడు జంగా కృష్ణమూర్తి



మంగళగిరి(చైతన్యరథం): ఎంతో ప్రతిష్టాత్మకమైన ఆసియాలోనే పెద్దదైన గుంటూ రు మిర్చి యార్డుకు జగన్‌రెడ్డి ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ మంది మార్భలంతో గుం టూరు మిర్చిలోకి వెళ్లటాన్ని టీడీపీ బీసీ నాయకుడు జంగా కృష్ణమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ వైఖరిని ఖండిస్తున్నట్లు తెలిపారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాల యంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాడు మిర్చి రైతుల ను పట్టించుకోని జగన్‌రెడ్డి నేడు పరామర్శించడానికి వచ్చిన తీరును చూపి రైతులు, ప్రజలే నివ్వెరపోతున్నారని అన్నారు. మూకుమ్మడిగా మిర్చి యార్డులలోకి రావడంతో అక్కడున్న కెమెరాలు పగలటం, రైతు కూలీలకు సంబంధించి కూడా ఇబ్బందులు గుర య్యారు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి రైతుల సమస్యలను ఏనాడు పట్టించుకోని వ్యక్తి ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ అధికారుల వద్ద పర్మిషన్ తీసుకోకుండా అర్ధాంతరంగా యార్డు లో ప్రవేశించి నిబంధనలు ఉల్లంఘించారు. అధికారం పోయిందన్న ఫ్రస్టేషన్‌లో రైతాం గాన్ని తానే ఉద్ధరించినట్లు చెప్పుకోవడం శోచనీయమన్నారు.

తాను అధికారంలో ఉన్న ప్పుడు రైతాంగం గిట్టుబాటు ధరలపై ఒక్కసారైనా మాట్లాడిన పాపాన పోలేదని మం డిపడ్డారు. రైతులపై చిత్తశుద్ధి ఉంటే రైతాంగానికి సంబంధించి ధరల స్థిరీకరణ కోసం గిట్టుబాటు ధరలు కల్పించి ఆదుకునేవాడు.. అధికారంలో ఉన్నప్పుడు జగన్‌రెడ్డి చేసిన ప్రసంగాలలో రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తానని గొప్పలు చెప్పి మిర్చి రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. జగన్‌రెడ్డి హయాంలో మిర్చి ధర రూ.6 వేల నుంచి రూ.8 వేల వరకే ఉంది. అనేకమంది రైతులు ఆత్మహ త్యలు చేసుకున్నారంటే అది జగన్‌రెడ్డి పాపం కాదా అని ప్రశ్నించారు.

ఆదుకుంటానని చెప్పి ఏ రైతుకు ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదని ధ్వజమెత్తారు. మేము ప్రతి పక్షంలో ఉన్నప్పుడు అనేక పర్యాయాలు రైతుల గోడు వినిపించాం.. అడిగిన ప్రతిసారి నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. ఈరోజు కావాలని దీన్ని ఒక రాజకీయ సమస్యగా సృష్టించే కార్యక్రమం చేస్తున్నది వాస్తవం కాదా అని మండిపడ్డారు.

### *మిర్చి రైతును ఆదుకుంది చంద్రబాబే*

జగన్‌రెడ్డి ఏ మాత్రం కూడా రైతాంగాన్ని పట్టించుకోలేదు అంతేకాకుండా వైసీసీ హయాంలోనే జీవో కూడా రావటం జరిగింది. మిర్చి క్వింటాకు కనీస మద్దతు ధర రూ.7 వేలని జగన్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించి జీవో నెం.28ను 2020 జనవరి 9న జారీ చేసిన విషయం వాస్తవం కాదా? అని అన్నారు. జగన్ రెడ్డి ఎప్పుడైనా రైతాంగం దగ్గరికి వచ్చాడా? ఎప్పుడు రైతుల సమస్యల నుంచి ఏనాడైనా పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. అదే చంద్రబాబు హయాంలో 2017లో క్వింటా మిర్చి ధర రూ.7 వేలకు చేరుకున్నప్పుడు క్వింటాకు రూ.1500 చొప్పున బోనస్ ఇచ్చి ఒక్కో రైతుకు రూ.20 వేల మేర లబ్ధి చేకూర్చి రైతులను ప్రభుత్వం ఆదుకుంది. గత ఐదేళ్లలో నీవు ఎప్పుడైనా బోనస్ , నష్టపరిహారం ఇచ్చారా జగన్‌రెడ్డి అని నిలదీశారు. ఇప్పుడు వచ్చి తలతిక్క మాటలు మాట్లాడుతున్నావు. విశాఖలో రూ.500 కోట్లు పెట్టి రుషికొండలో ప్యాలెస్ నిర్మించుకు న్నావు కానీ మిర్చి రైతులకు రూ.100 కోట్లు ఇవ్వడానికి చేతులు రాలేదని మండిపడ్డారు. ఇప్పుడు మిర్చి యార్డుకు వచ్చి చేతులూపుతూ రైతులను నేనే ఉద్ధరించానంటూ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు.

### *మిర్చి యార్డులో మీ పాలనలో అవినీతి*

గతంలో ఉన్న చైర్మన్ యేసురత్నం, నిమ్మకాయ నారాయణకు రైతాంగంపై ఎలాంటి చిత్తశుద్ధి లేదు. ఏ విధంగా రైతాంగాన్ని అడ్డం పెట్టుకుని వ్యాపారస్తుల నుంచి లబ్ధి పొందాలన్న ఆలోచన మాత్రమే చేశారు. ఈరోజు చంద్రబాబు రైతుల సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. అనేక పర్యాయాలు కూడా అధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకుని ధరలను ఏ విధంగా మనం స్థిరీకరణ చేయాలా పండిన పంటకు గిట్టుబాటు ధరలు ఏ విధంగా ఇవ్వాలి? రైతాంగాన్ని ఏ విధంగా ఆదుకోవాలి? అన్న విషయాల మీద అనేక పర్యాయాలు చర్చించింది..అందుకు చర్యలు కూడా తీసుకుం టుందని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన జగన్‌రెడ్డి అది గుర్తుపెట్టుకుని నడు చుకోవాలని హితవుపలికారు.

వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు సరైన గిట్టుబాటు ధరలు లేక రైతుల ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు కనీసం నేనున్నానంటూ భరోసా కూడా ఇవ్వ కుండా ప్యాలెస్‌లో దాక్కున్నారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం మిర్చి రైతులను ఆదుకున్న విషయం అక్షర సత్యం. మీ హయాంలో 2020-22లో మిర్చి పంటకు నల్లి తామర తెగులు వచ్చి 3 లక్షల ఎకరాల్లో పంట నష్టపోతే ఒక్క ఎకరాకు కూడా పరిహారం చెల్లించలేదు. రాష్ట్రంలో నిర్వీర్యం అయిన వ్యవస్థల బాగు కోసం చంద్రబాబు గొప్ప విజన్‌తో ముందుకెళుతున్నారు..ఆయన బాటలో నడుస్తాం.. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే మూడు పర్యాయాలు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయడం జరిగింది. ఢిల్లీ వెళ్లి ధరల విషయాన్ని కేంద్రంతో చర్చించి సమస్యను పరిష్క రిస్తారు.. మిర్చిరైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు.

# డీజీపీ కార్యాలయ ఉద్యోగిని మోసం

## ఉద్యోగం ఇప్పిస్తానని రూ.5 లక్షలకు టోకరా



- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుల ఫిర్యాదు
- పోలీసులను కూడా మేనేజ్ చేస్తుందని ఆవేదన
- అర్జీలు స్వీకరించిన ప్రభుత్వ సలహాదారు షరీఫ్

మంగళగిరి(చైతన్యరథం): డీజీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బేతపూడి దివ్య అనే మహిళ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తమ వద్ద రూ.5 లక్షలు తీసుకుని తమ ను మోసం చేసిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా వినతుల కార్యక్రమంలో ఈ మేరకు ఫిర్యాదు చేసింది. పోలీసులకు ఫిర్యాదు చేసినా కేసు తీసుకోకుండా ఫోన్ కాల్ చేసి ఆమె పోలీసులను మేనేజ్ చేస్తుందని వివరించారు. విచారణ జరిపించి చర్యలు తీసుకుని తమ డబ్బుల తమకు ఇప్పించాలని వేడుకున్నారు. ప్రభుత్వ సలహాదారు షరీఫ్, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ అర్జీలు స్వీకరించారు.

రిజిస్ట్రేషన్ భూమిని అధికారులు నిషేధిత భూమిగా పెట్టడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని అనంతపురం జిల్లా గుత్తికి చెందిన సున్నపు నాగరాజు సమస్యను వివరించారు. దయ చేసి తమ భూమిని నిషేధిత భూమి నుంచి తొలగించి తమకు ఇబ్బంది లేకుండా చూడాలని వినతిపత్రం ఇచ్చారు.

తాము టీడీపీకి సపోర్ట్‌గా ఉండటంతో గత ప్రభుత్వంలో తప్పుడు కేసులు పెట్టి తమ క్వారీని నిలిపేశారని విజయవాడకు చెందిన పిన్నిబోయిన శ్రీనివాసరావు తెలిపారు. తీవ్ర ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నానని తనకు మట్టి క్వారీకి అనుమతి ఇప్పించి ఆదుకోవాలని వినతిపత్రం ఇచ్చారు.

తన ఇంటి వెనుకాల ఉన్న తమ స్థలాన్ని మరొకరు ఆక్రమించుకున్నారని అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన పఠాన్ అఫ్రాన్ ఫిర్యాదు చేశారు. దయచేసి తమ స్థలాన్ని సర్వే చేయించి కబ్జా నుంచి విడిపించాలని కోరారు.

గత ప్రభుత్వం చేపట్టిన భూ రీ సర్వేలో తమ భూమిలో విస్తీర్ణం తక్కువగా నమోదు చేశారని నెల్లూరు జిల్లా జలదంకి మండలం కేసవరం గ్రామానికి చెందిన కొమ్మినేని నరసింహారావు ఫిర్యాదు చేశాడు. అంతేకాకుండా 1బీలో మరొకరి పేరు నమోదు చేశారని.. వీటిని సరిచేసి తమ భూమి తమ పేరుపై ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

గుండె సమస్యతో ఇబ్బంది పడుతున్న తనకు ఆపరేషన్ కోసం తాను అప్పుగా ఇచ్చిన డబ్బులు అడుగుతుంటే షేక్ బాబా హుషేన్ అనే వ్యక్తి ఇవ్వడం లేదని నంద్యాలకు చెందిన నారబోయిన కృష్ణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. తన దగ్గర రూ.10 లక్షలు తీసుకున్నాడని, తన డబ్బులు ఇప్పించాలని విన్నవించారు.

తమ ఇంటి పక్కన ఉండే వైసీపీ నాయకుడు భద్రి రమేష్ అతని అనుచరులు వైసీపీ ప్రభుత్వ అండతో తమ స్థలాన్ని ఆక్రమించుకోవడమే కాకుండా తమపై అక్రమ కేసులు పెట్టాడని అన్నమయ్య జిల్లా టి.సుండు పల్లి మండలం మిట్టమీదపల్లి గ్రామా నికి చెందిన పెద్దివీటి అనిల్‌కుమార్ ఫిర్యాదు చేశాడు. అంతేకాకుండా తమను కార్లతో గుద్ది చంపేందుకు యత్నించారని.. వారిపై విచారించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు.



తమ స్థలాన్ని సర్వే చేసి భూమికి హద్దులు చూపాలని అధికారులకు ఎన్ని సార్లు అర్జీ పెట్టుకున్నా పట్టించుకోవడంలేదని కాకినాడ జిల్లా పిఠాపురం టీడీపీ మాజీ కౌన్సిలర్ మసకపల్లి వెంకటేశ్వరరావు వివరించారు. దయ చేసి తమ స్థలాన్ని సర్వే చేసి తమకు హద్దులు చూపించాలని కోరారు.

అప్పులు కట్టేందుకు తమ ఆస్తి అమ్మకుండా కుమారుడు ఇబ్బంది పెడుతున్నాడని అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలానికి చెందిన సరోజ అనే వృద్ధు రాలు ఆవేదన వ్యక్తం చేసింది. తాగి వచ్చి రోజూ కొడుతున్నాడని.. దయ చేసి తమ కుమారుడిపై చర్యలు తీసుకోవాలని కోరింది.

తాము గతంలో ప్రభుత్వ స్కూల్ పిల్లల కోసం కుట్టిన యూనిఫాం డబ్బులు నేటికీ రాలేదని కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన హెచ్.హుస్సేన్‌బాషా ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రావాల్సిన బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నాడు.





### భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా

## బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్



ఢిల్లీ: భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)గా జ్ఞానేశ్‌కుమార్ బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ.. దేశ నిర్మాణానికి తొలి అడుగు ఓటింగ్ అని.. 18 ఏళ్లు నిండిన ప్రతి భారతీయుడు ఎలక్టర్‌గా మారాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఎల్లప్పుడూ ఓటర్లు ఓటు వేయాలని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం, ఎన్నికల చట్టాలు, నియమాలు అందులో జారీ చేసిన సూచనల ప్రకారం, భారత ఎన్నికల సంఘం ఎల్లప్పుడూ ఓటర్లతో ఉంటుందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు.

# పర్యాటకంలో పెట్టుబడులు పెట్టండి

- మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తాం
- ఎట్టుబడిదారులను ఆహ్వానించిన మంత్రి దుర్గేష్
- సౌత్ ట్రావెల్ టూరిజం ఎగ్జిబిషన్‌కు హాజరు



న్యూఢిల్లీ (చైతన్యరథం): రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధే లక్ష్యంగా రానున్న ఐదేళ్లలో రూ. 25 వేల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చేందుకు నిర్దేశించుకున్నామని పర్యాటక, సాంస్కృ తిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ద్వారకా ఢిల్లీ యశో భూమిలో బుధవారం సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్, టూరిజం ఎగ్జిబిషన్ -2025 (ఎస్‌ఏటీటీఈ) వేదికగా ఆయన ప్రసంగించారు. పర్యాటకాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని చెప్పిన ఆయ న రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, రాయితీల గురించి వివరించారు. పర్యాటకానికి ఊతమి చ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఆ రంగానికి పరిశ్రమ హోదా కల్పించిందని, దాంతో పరిశ్రమ లకు ఇచ్చే రాయితీలు పర్యాటక రంగానికి కూడా వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. ఏపీలో పర్యాటకాభివృద్ధి కోసం నూతన టూరిజం పాలసీ 2024-29 తీసుకువచ్చామని వివరించారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ (పీపీపీ) విధానం ద్వారా పర్యాటకాభివృద్ధి చేయా లని భావిస్తున్నామని, పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు వచ్చేవారికి పెద్దఎత్తున రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా టూరిజం సర్క్యూట్‌లు, యాంకర్ హబ్‌లు, థీమాటిక్ అప్రోచ్ ఏర్పాటు, అంత ర్జాతీయ మౌలిక వసతుల కల్పన తదితర విభిన్న కార్యక్రమాలు, పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి ఉన్న వనరులను వినియోగించుకుని పర్యాటకంలో ఏపీని దేశంలో అగ్రపథాన నిలుపుతామన్నారు. పర్యాటకం, పర్యా వరణాన్ని సమ్మిళితం చేసి యువతకు ఉపాధి కల్పన, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులకు తొలి గమ్యస్థానంగా ఏపీని నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఒకే తరహా పర్యాటకాభివృద్ధి కాకుండా జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షిం చేలా రాష్ట్రం లో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, వెల్‌నెస్, హెరిటేజ్, రిలీజియస్, అగ్రి, మెడికల్, క్రూయి జ్, బీచ్, కోస్టల్, సీప్లేన్, రూరల్, ఫిల్మ్ టూరిజంలను వృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. రాష్ట్ర సహజ, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతూ బాధ్యతాయు తమైన పర్యాటక పద్ధతులను అవలంభించాలని నిర్ణయించామన్నారు. హబ్ అండ్ స్పోక్ విధానంలో యాంకర్ హబ్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పర్యాటక రంగం ద్వారా 15 శాతం ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులు ఆహ్లాదంగా ఉంటూ ఎక్కువ రోజులు గడిపేలా మెరుగైన సేవలు, మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కృషితో ఆర్థిక, మౌలిక వసతుల పురోభివృద్ధికి, ఉపాధి కల్పనకు కట్టుబడి సుస్థిర పర్యావరణ అభివృద్ధే లక్ష్యంగా రాబోయే ఐదేళ్లలో రాష్ట్రాన్ని పర్యాట కాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని భావిస్తున్నామని, ఇందుకు అంతర్జాతీయ సహకారం, సమ న్వయం అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రకృతి రమణీయతకు చిరునామా అయిన ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించాలని కోరారు.

చైతన్యరథం

# గంజాయి, డ్రగ్స్, నాటుసారా రహిత రాష్ట్రమే లక్ష్యం

- బాధితుల జీవితాల్లో వెలుగుకు నవోదయం 2.0
- నాసిరకం మద్యంతో జగన్ ప్రాణాలు తీశారు
- రైతుల ఆత్మహత్యలకు కారణం ఆయన కాదా?
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి





ఒంగోలు (చైతన్యరథం): ఏపీని గంజాయి, డ్రగ్స్, నాటుసారా రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దుతామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొ న్నారు. బుధవారం నాటుసారా నిర్మూలనపై ఒంగోలులో నిర్వహించిన నవోదయం 2.0 కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి ఆయన పాల్గొన్నారు. మత్తు కు బానిసలైన వారి జీవితాల్లో వెలుగు నింపేందుకే నవోదయం కార్యక్రమం తీసుకొ చ్చామని వివరించారు. 2019కి ముందు నవోదయం కార్యక్రమం విజయవంతంగా సాగింది. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ దాన్ని నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఏపీని నాటుసారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో నవోదయం 2.0 ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. వైసీపీ పాలనలో జే టాక్స్ కోసం జగన్ నాసిరకం మద్యంతో పేదల ప్రాణాలు తీశారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్, మద్యం, నాటుసారా విచ్చలవిడిగా విక్రయించారు. మారుమూల గ్రామాల్లో పాఠ శాలలు, కాలేజీల్లో సైతం గంజాయి, డ్రగ్స్ దొరికేవి. జగన్ యువతకు ఉపాధి కల్పించ పోగా గంజాయి, డ్రగ్స్ మత్తుకు బానిసలను చేశారని ధ్వజమెత్తారు. కూటమి పాలనలో గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టేందుకు రూ. 100 కోట్లు బడ్జెట్‌తో 'ఈగల్' కార్యక్రమం అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. వైసీపీ హయాంలో రైతులను జగన్ ఎందుకు పట్టిం చుకోలేదు. ఎన్నికల కోడ్ ఉన్నా మిర్చి యార్డుకు వెళ్లి జగన్ ఇబ్బందులు సృష్టించారు. మిర్చి రైతులను ఆదుకోవాలని ఇప్పటికే కేంద్రానికి చంద్రబాబు లేఖ రాశారు. జగన్ ప్రజల తిరస్కరణకు గురయ్యాడు కాబట్టే 11 సీట్లు వచ్చాయి. ఎన్నికల కోడ్ ఉల్లంఘిం చిన జగన్, ఆయన అనుచరులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. వల్లభనేని వంశీ అరెస్ట్ విషయంలో అబద్ధాలతో జగన్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. పోలీసులపై జగన్ చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. జైలుకు వెళ్లడం జగన్ కు అలవాటేనన్న ఆయన... గత ప్రభుత్వంలో చేసిన తప్పులు గుర్తుపెట్టుకునేందుకే రెడ్ బుక్ ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎవరిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేద ని, తప్పు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## రఘువర్మ గెలుపు ఖాయం

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు - ఏపీటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థికి కూటమి మద్దతు




విశాఖపట్నం(చైతన్యరథం): ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏపీటీఎఫ్ (ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య) పాకలపాటి రఘువర్మకు కూటమి నేతలు మద్దతు తెలిపారు. రఘువర్మ గెలుపు ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం విశాఖ పట్నంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు రఘువర్మకు మద్దతు ఇవ్వడం జరిగింద న్నారు. వైసీపీ పాలనలో గాడి తప్పిన విద్యావ్యవస్థను చక్కదిద్దాలంటే రఘు వర్మకు ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యా యులు మద్దతు ఇవ్వాలని కోరారు. విద్యావ్యవస్థలో ఉన్న సమస్యలను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిం దన్నారు. రఘువర్మకు ఓటేస్తే ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల కోసం కృషి చేస్తారని వివరించారు. గతంలో విద్యారంగంలో జరిగిన అన్యాయాలపై ఉత్తరాంధ్రలో గొంతెత్తిన చరిత్ర రఘువర్మ దని గుర్తుచేశారు. ఈ నెల 27న జరుగుతున్న ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## జగన్ సహా 8మందిపై కేసు



గుంటూరు (చైతన్య రథం): మాజీ సీఎం జగన్ సహా మరో 8మంది వైకాపా నేతలపై గుంటూరులోని నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉందని అధికారులు హెచ్చరించినా పట్టించుకోకుండా గుంటూరు మిర్చి యార్డులో వైకాపా నేతలు కార్యక్రమం నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా పర్యటించిన జగన్‌తోపాటు ఆ పార్టీ నేతలు కొడాలి నాని, అంబటి రాంబాబు, లేళ్ల అప్పిరెడ్డి, నందిగం సురేశ్, పిన్నెల్లి తదితరులపై పోలీసులు కేసు నమోదు. జగన్ పర్యటన కారణంగా మిర్చియార్డు వద్ద భారీగా వాహనాలు నిలిచిపోయాయి. రోడ్డుపై వైకాపా నేతలు, కార్యకర్తలు ఇష్టారాజ్యంగా వాహనాలను నిలిపివేయడంతో రైతులు అవస్థలు పడ్డారు. మిర్చియార్డులోకి సరకు తెచ్చే వాహనాలతోపాటు పంటలు అమ్ముకునేందుకు వచ్చిన రైతులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. మిర్చిలోడు లారీలు, వ్యాన్లు రోడ్డుపైనే నిలిచిపోయాయి.

# విజయవాడ జీజీహెచ్‌లో మంత్రి ఆకస్మిక తనిఖీలు

- ఆహారం, ఓపీ సేవలు, వైద్యుల హాజరు పరిశీలన
- రోగుల అభిప్రాయాలు తెలుసుకుని సంతృప్తి
- చిన్నచిన్న లోపాలను సరిదిద్దుకోవాలని ఆదేశం





అమరావతి (చైతన్యరథం): వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం విజయవాడ ప్రభుత్వ సర్వజనాసుపత్రి (జీజీహెచ్)లో ఆకస్మిక తనిఖీ చేశారు. అత్యంత గోప్యనీయత పాటిస్తూ ఆసుపత్రికి చేరుకున్న తర్వాత జీజీహెచ్‌ను పర్యవేక్షించే డీఎంఈ విభాగం ఉన్నతాధికారులను పిలిపించుకున్నారు. మూడున్నర గంటల పాటు సాగిన తని ఖీలో మంత్రి ఆసుపత్రిలో పలు విభాగాలు, వార్డులను సందర్శించి పరిశుభ్రత, వైద్యుల హాజరు, రోగులకు మందుల వితరణ, వైద్యసేవలకు సంబంధించి వివిధ అంశాలను పరిశీలించారు. రోగుల అభిప్రాయాలు కూడా తెలుసుకున్నారు. జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, ఊపిరితిత్తుల వ్యాధులు, చర్మ వ్యాధులు, ఎముకల విభాగం, ఈఎన్‌టీ, కార్డియాలజీకి సంబంధించి ఓపీ సేవలందించే కౌంటర్లకు వెళ్లి అక్కడ విధుల్లో ఉన్న వైద్యుల హాజరును పరిశీలించారు. సీనియర్ వైద్యులు ఓపీ సేవలు అందించడం లేదన్న వార్తల నేపథ్యంలో ఓపీ కేంద్రాలలో లేని ముగ్గురు ప్రొఫెసర్లు/ విభాగాధిపతులు సం బంధిత వార్డుల్లో విధుల్లో ఉన్నారని మంత్రి నిర్ధారించుకున్నారు. ఓపీ కేంద్రాల ముందు వేచి ఉన్న పలువురు రోగులతో మాట్లాడి ఓపీ రిజిస్ట్రేషన్, డాక్టర్ల సంప్రదింపులకు తీసుకుంటున్న సమయాన్ని గురించి విచారించారు. 15 నిమిషాల్లో ఓపీ రిజిస్ట్రేషన్ జరు గుతోందని, వైద్యులను తక్కువ సమయంలోనే కలుస్తున్నామని రోగులు వివరించారు. వైద్యుల ప్రవర్తనపై వాకబు చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. రోజువారీగా సగటున 2500 మందికి పైగా రోగులు వస్తున్నారని తెలుసుకున్నారు. ప్రభుత్వ సర్వజనాసుపత్రుల్లో రోగులకు అందించే ఆహార నాణ్యత విషయంపై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో విజయ వాడ జీజీహెచ్‌లో రోగులకు అందించడానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను పరిశీ లించి రుచి చూశారు. ప్రతి రోగికి రోజుకి 2,417 కిలో కేలరీలు అందించే ఆహారాన్ని ఇస్తున్నట్లు డైటీషియన్ మంత్రికి వివరించారు. అనంతరం ఫార్మసీకి వెళ్లి మందుల కౌం టర్ల సంఖ్య, మందుల లభ్యతపై ఫార్మసిస్టు, రోగుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. స్థల లభ్యత మేరకు అదనంగా మరో రెండు కౌంటర్లు ఏర్పాటు చేయాలని మంత్రి సూచిం చారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జీబీఎస్ రోగిని పరామర్శించి చికిత్స వివరాలు తెలుసుకున్నారు. ఆకస్మిక తనిఖీ పర్యటన సందర్భంగా రోగులను తరలించే స్ట్రెచర్లు, చక్రాల కుర్చీలను రోగుల సహాయకులే తీసుకుపోవటాన్ని గమనించిన మంత్రి ఆ పరిస్థి తికి కారణాలను గురించి విచారించారు. ఆ సేవలందించే ఎంఎన్‌వోలు, ఎఫ్ఎన్‌వోల కొరత తీవ్రంగా ఉందని సూపరింటెండెంట్ సమాధానమివ్వగా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని డీఎంఈ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రత బాగానే ఉండటాన్ని గమనించిన మంత్రి.. రోగులు వినియోగించే కొన్ని స్నానాల గదు లు, మరుగుదొడ్ల తలుపులు విరిగిపోయి ఉండటాన్ని గమనించి అలాంటి విషయాల్లో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు. అనంతరం జీజీహెచ్ సూపరింటెండెం ట్ ఎ.వి.రావు, విభాగాధిపతులు, సిద్ధార్థ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ అశోక్‌కుమార్, అడిషనల్ డీఎంఈ వెంకటేశ్వరరావులతో సమీక్షించారు. డ్రైనేజీ వ్యవస్థలోని లోపాలతో సూపర్‌స్పెషాలిటీ బ్లాకులో ఎదురవుతున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏపీఎం ఎస్ఐడీసీ ఇంజనీర్లను ఆదేశించారు. పార్కింగ్ సమస్యను, ఇతర లోపాలను సరిదిద్దడా నికి తగు చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్యులు, సహాయక వైద్య సిబ్బంది కొరతకు సంబంధించిన సమాచారాన్ని వెంటనే మంత్రిత్వశాఖకు తెలపాలని, ఆ మేరకు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఆకస్మిక తనిఖీ గురించి మీడియాతో మాట్లాడుతూ పత్రికల్లో వచ్చిన వార్తల మేరకు తాను ఊహించిన దానికంటే వివిధ అం శాలకు సంబంధించి పరిస్థితి మెరుగ్గానే ఉందని, కొన్ని అంశాల్లో ఇంకా మెరుగుపరచ డానికి అవకాశం ఉందని

చైతన్యరథం



# జల వివాదాలపై సానుకూల పరిష్కారం

### మూడు రాష్ట్రాల జల వనరుల మంత్రుల ఏకాభిప్రాయం



ఢిల్లీ: కర్నాటక, తెలుగు రాష్ట్రాల మధ్యనున్న జల వివాదాలను సానుకూల వాతావరణంలో చర్చించుకుని పరిష్కారమార్గాలు అన్వేషించాలని మూడు రాష్ట్రాల జలవనరుల మంత్రులు ఏకాభిప్రాయానికి వచ్చారు. కేంద్ర జలశక్తి సంఘం ఆధ్వర్యంలోని అఖిలభారతస్థాయి ఇరిగేషన్ మంత్రుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల మంత్రులు నిమ్మల రామానాయుడు, డీకే శివకుమార్, ఉత్తమకుమార్‌రెడ్డిలు భేటీ అయ్యారు. ఏపీకి ఒకవైపు కర్ణాటక, మరోవైపు తెలంగాణ సరిహద్దుగా ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 3 రాష్ట్రాల మంత్రుల సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఏ రాష్ట్రానికీ నష్టం వాటిల్లకుండా మూడు రాష్ట్రాల రైతులు శ్రేయస్సు కోసం సమష్టి నిర్ణయాలు, సంప్రదింపులతో పరిష్కార మార్గాలను కలసి అన్వేషిద్దామన్న ఏకాభిప్రాయానికి వచ్చారు. తుంగభద్ర నీటి నిల్వ, పూడికవంటి అంశాలతోపాటు ఇతర అంశాలూ సమావేశంలో చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. అదే సందర్భంలో ఏపీ మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఈ ఏడాది నీటినికాకుండా, గత పదేళ్ల కృష్ణానదికి వచ్చిన నీటి పరిమాణాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. కృష్ణా దిగువకు నీరు రావడం కష్టమవుతుందని.. ఆల్మట్టి, నారాయణపూర్, జూరాలవంటి ప్రాజెక్టులు నిండితేనే కిందకు నీరు వస్తుందని వివరించారు. ఈ దశలో కృష్ణా డెల్టా, నాగార్జునసాగర్ ఆయికట్టులకు నీరందించడం కష్టంగా మారిందని నిమ్మల సమావేశంలో ప్రస్తావించారు.

అలాగే శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లో ఉన్న నీటిని తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఉభయ రాష్ట్రాల అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. తద్వారా ఇరు రాష్ట్రాల రైతులకు ఎటువంటి పంటనష్టం, తాగు నీటి ఇబ్బంది లేకుండా జూన్‌వరకు ప్రణాళికబద్దంగా పరస్పర అంగీకారంతో పనిచేయాలనుకున్నారు.

తుంగభద్ర రిజర్వాయర్ పూడికతీతకు ప్రత్యామ్నాయంగా చేపట్టవలసిన చర్యలుగురించి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఏపీ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుని కలుస్తానని అన్నారు. అయితే, అంతకుముందు తగు ప్రతిపాదనలతో అధికారులస్థాయిలో చర్చించి ఆ తదుపరి ముఖ్యమంత్రిని కలవొచ్చన్న నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది.

# ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆలపాటికి రికార్డు మెజారిటీ రావాలి

- టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నా.. విద్యావంతులు గెలిపించారు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులందరూ గెలవాలి
- ప్రజా మద్దతుతో భావితరాల భవిష్యత్తును పునర్నిర్మిస్తున్న సీఎం చంద్రబాబు
- క్లీన్ ఎనర్జీతో ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ విప్లవం
- జగన్ మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రాన్నిదేవుడు కూడా కాపాడలేడు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



విధ్వంసం నుంచి పునర్నిర్మాణం దిశగా...

అమరావతి, బాపట్ల, రేపల్లె (చైతన్యరథం): ఉమ్మడి గుంటూరు జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను విద్యావంతులందరూ అత్యధిక మెజారిటీ గెలిపించాలని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు.

బాపట్ల జిల్లా వేమూరు, బాపట్ల, రేపల్లె ప్రాంతాల్లో సహచర మంత్రి కొలుసు పార్థసారథి, స్థానిక ఎమ్మెల్యేలు నక్కా ఆనంద్ బాబు, నరేంద్రవర్మలతో కలిసి మంత్రి గొట్టిపాటి బుధవారం ప్రచారం నిర్వహించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లయిన పలువురు పట్టభద్రులతో గొట్టిపాటి సమావేశం నిర్వహించారు. ఏడు నెలల కూటమి పాలనలో ఎన్నో చేశామని, డీఎస్సీ, తల్లికి వందనం వంటి వాటిని ప్రాధాన్యతా క్రమంలో వచ్చే విద్యా సంవత్సరంలో ఇస్తామని ప్రకటించారు. అదేవిధంగా క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టల ద్వారా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ విప్లవానికి వేదిక అవుతుందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

రాయలసీమతో పాటు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వ్యవసాయానికి పనికిరాని భూముల్లో ఏర్పాటు చేసే పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్ట్ వల్ల రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు అన్నదాతలకు ఆదాయం లభిస్తుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ఎన్నికల హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని మంత్రి ప్రకటించారు. తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనే పట్టభద్రులందరూ కలిసి ముగ్గురు టీడీపీ ఎమ్మెల్సీలను గెలిపించారని గుర్తు చేశారు. అదే విధంగా ఆలపాటికి కూడా ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి అత్యధిక మెజారిటీ రావాలని ఆకాంక్షించారు. విద్యావంతులు కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఓటేసి బలపరచాలన్నారు.

ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలూ ధ్వంసం అయ్యాయని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. 33 వేల ఎకరాలు ఇచ్చిన రైతులను జగన్మోహన్ రెడ్డి అవమానించడమే కాకుండా రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత దుర్మార్గపు పాలనతో జగన్మోహన్ రెడ్డి భావి తరాలకు ఎంతో నష్టం చేశాడన్నారు. టీడీపీ హయాంలో 80 శాతంపైగా పూర్తైన పోలవరం ప్రాజెక్ట్‌ను మిగిలిన 20 శాతం కూడా పూర్తి చేయలేక పోయాడని ఆరోపించారు. ధాన్యం సేకరణ, చెల్లింపుల్లోనూ వైసీపీ ప్రభుత్వం రైతులను ఎంతో ఇబ్బంది పెట్టిందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం భావితరాల భవిష్యత్తు కోసం ఆంధ్రప్రదేశ్‌ను మరలా పునర్నిమిస్తోందని మంత్రి గొట్టిపాటి వివరించారు. రూ.50 వేల కోట్లతో రాజధాని అమరావతిలో మౌలిక వసతుల ఏర్పాట్లను మరలా ప్రారంభించామన్నారు. వెయ్యి కోట్లతో పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని చేపట్టామని చెప్పారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వం రైతులకు బకాయి పడిన రూ.1,674 కోట్లను అన్నదాతలకు కూటమి సర్కారే చెల్లించిందని మంత్రి వెల్లడించారు. సంక్షేమ పెన్షన్లను వెయ్యి పెంచడానికి జగన్‌కు ఐదేళ్లు పట్టిందని గొట్టిపాటి ఎద్దేవా చేశారు. 64 లక్షల మందికి సంక్షేమపెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం దేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక్కటే అన్నారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు సీఎం చంద్రబాబు చొరవతోనే రాష్ట్రానికి దక్కిందన్నారు. ఒక్క అవకాశానికే రాష్ట్రాన్నిసర్వ నాశనం చేసిన జగన్ మరోసారి అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌ను దేవుడు కూడా కాపాడలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులందరినీ గెలిపించి, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటమి నేతలు, పలువురు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పట్టభద్రుల ఓటర్లు పాల్గొన్నారు.

# ఢిల్లీ సీఎంగా రేఖాగుప్తా



### ఎట్టకేలకు తెరపడిన ఉత్కంఠ
### నాల్గవ మహిళా ముఖ్యమంత్రిగా రికార్డు
### అమిత్ షా, అతిశీ తదితరులు అభినందనలు

ఢిల్లీ: ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖాగుప్తాను భాజపా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన తనకు ఢిల్లీకి నాలుగో మహిళా సీఎంగా అరుదైన అవకాశం దక్కడంపై ఆనందం వ్యక్తం చేశారు. గతంలో సుష్మాస్వరాజ్ (భాజపా), షీలాదీక్షిత్ (కాంగ్రెస్), ఆతిశీ (ఆప్) ఢిల్లీ సీఎంలుగా సేవలందించగా.. తాజాగా నాలుగో మహిళా ముఖ్య మంత్రిగా రేఖాగుప్తా ఎంపిక కావడం గమనార్హం. ఈ సందర్భంగా భాజపా అగ్రనాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆమె 'ఎక్స్'లో పోస్టు పెట్టారు.

"నాపై నమ్మకం ఉంచి సీఎం బాధ్యతల్ని అప్పగించినందుకు పార్టీ అధిష్ఠానానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు. మీ నమ్మకం, మద్దతు నాకు కొత్త శక్తిని, ప్రేరణను ఇచ్చాయి. ఢిల్లీలోని ప్రతి పౌరుడి సంక్షేమం, సాధికారత, సమగ్రాభివృద్ధికి పూర్తి నిజాయతీతో, అంకితభావంతో పనిచేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకొని ఢిల్లీని కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు నిబద్ధతతో పనిచేస్తా" అని పేర్కొన్నారు. నూతన సభాపక్ష నేతగా ఎన్నికైన రేఖాగుప్తాకు భాజపా నేతలతోపాటు ఇతర పార్టీల నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

"భాజపా శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన రేఖాగుప్తాకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఢిల్లీని ప్రపంచంలోని అగ్ర రాజధానుల్లో ఒకటిగా మార్చాలనే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పం దిశగా మీరు అంకిత భావంతో పనిచేస్తారని సంపూర్ణంగా విశ్వసిస్తున్నా. మీ సారథ్యంలో ఢిల్లీలోని తల్లులు, సోదరీమణుల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా రాత్రింబవళ్లు కృషిచేస్తారని నమ్ముతున్నానంటూ అభినందనలు తెలిపారు. ఆప్ నేత, ఆపద్ధర్మ సీఎం అతిశీ అభినందనలు తెలుపుతూ.. 'రేఖా గుప్తాకు అభినందనలు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తారని ఆశిస్తున్నా. ఢిల్లీలో అభివృద్ధి పనులకు భాజపాకు మా మద్దతు ఇవ్వడంలో ఎప్పుడూ ముందుంటుందని చెప్పదలచుకున్నా. రేఖాగుప్తా నాలుగో మహిళా సీఎంగా ఉండటం మంచి విషయం. మహిళలు రాజకీయాల్లో ఎంతో గొప్ప ఉత్సాహంతో కనబడుతున్నారు అని పేర్కొన్నారు.

#### ఎట్టకేలకు ఉత్కంఠకు తెర

ఢిల్లీ కొత్త సీఎం ఎవరనే అంశంపై కొనసాగిన ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ఎంపికయ్యారు. పలువురు సీనియర్ నేతల పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ.. రేఖాగుప్తా వైపే భాజపా అధిష్ఠానం మొగ్గు చూపింది. షాలిమార్‌బాగ్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన 50 ఏళ్ల రేఖా గుప్తాకు ఢిల్లీ సీఎం పగ్గాలు అప్పగించడం విశేషం. ఏబీవీపీ నుంచి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆమె.. భాజపాలో పలు విభాగాల్లో క్రియాశీలంగా పనిచేశారు. ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం అధ్యక్షురాలిగానూ గతంలో సేవలందించారు.

#### రేఖా గుప్తా గురించి క్లుప్తంగా..

జులై 19, 1974లో హరియాణాలోని జుల్నాలో జన్మించిన రేఖాగుప్తా.. చిన్న వయసులోనే ఆరెస్సెస్ భావజాలం వైపు ఆకర్షితురాలయ్యారు. ఢిల్లీ వర్సిటీలో విద్యనభ్యసించిన ఆమె.. ఆ సమయంలోనే రాజకీయ జీవితానికి పునాదులు వేసుకున్నారు. 1996లో ఢిల్లీ వర్సిటీ విద్యార్థి సంఘం అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. తద్వారా క్రియాశీల రాజకీయాల వైపు అడుగులు వేశారు. విద్యార్థుల సంక్షేమం, యువత సాధికారత అంశాలపై దృష్టిసారించి పనిచేశారు. ఈ క్రమంలోనే 2007, 2012లలో రెండుసార్లు ఉత్తరి పీతమ్పుర నుంచి మున్సిపల్ కౌన్సిలర్‌గా విజయం సాధించారు. ఢిల్లీ భాజపా ప్రధాన కార్యదర్శిగా, భాజపా జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా, భాజపా మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా.. ఇలా పార్టీలో వివిధ బాధ్యతల్లో పనిచేశారు.

#### ప్రమాణస్వీకారానికి భారీ ఏర్పాట్లు

ఢిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. గురువారం రాంలీలా మైదానంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.34 గంటల వరకు ప్రమాణ స్వీకారోత్సవం జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. భారీఎత్తున నిర్వహించే కార్యక్రమానికి భాజపా అగ్రనేతలతో పాటు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరు కానున్నారు.

చైతన్యరథం

# డామిట్ నీ కథ అడ్డం తిరిగింది

## ఆనాడు అలా వేధించావు.. ఈనాడు ఇలా రోదిస్తున్నావు..

## జగన్‌ది గురివిందగింజ పంథా !

గత అయిదేళ్ళూ ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైళ్లలో కుక్కి నిరంకుశ రాజ్యాన్ని ఏలిన జగన్ రెడ్డి ఇప్పుడు అమాయక ముఖం పెట్టి తమ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఏడవడం చూసి ప్రజలు కరిగి పోవడంలేదు. ఉచ్ఛనీచాలు మరచి ప్రవర్తించిన వ్యక్తి ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అన్న విషయం మరచి రాజధర్మాన్ని పాటించాలన్న స్పృహ కూడా లేకుండా వ్యవహరించి నేడు ధర్మ స్తోత్రాలు వల్లిస్తే సరిపోతుందా? అధికారం లో ఉన్న అయిదేళ్లు అక్రమాలకు, అన్యాయాలకు, అరా చకాలకు తెగబడటమే తప్ప ప్రజల అవసరాలు తీర్చింది లేదు. నేరస్తుడయిన జగన్ జైలులో ఉన్న తన ఆత్మీయ నేరస్తులను పరామర్శించడం సిగ్గు చేటుగా భావించక పోవడం అతగాడి నైజానికి నిదర్శనం. ఎన్ని కల్లో దారుణమైన ఓటమి చెంది కళ్ళు పొడుచుకున్నా భవిష్యత్తు కనిపించని రాజకీయ గాఢాంధకారంలో చిక్కుకున్న జగన్‌రెడ్డి ఏ అబద్ధమైనా రక్షించలేకపో తుందా అన్న ఆశతో ఉన్నట్టున్నాడు. మళ్లీ అబద్ధాలతోనే ప్రజలను మోసం చేయగలనన్న భ్రమల్లో పడి తేలుతున్నాడు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి ఘటనలో నిందితుడిగా, దళిత యువకుడి కిడ్నాప్, హత్య చేస్తామని బెదిరింపు కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ ఎమ్మెల్యేను పరామర్శించేందుకు జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళ్లడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. తనవెంట ఉండే హంతకులను, నేరస్థులను కాపాడుకునేందుకు జగన్‌రెడ్డి శ్రమిస్తున్నారు. ఎలాంటి తప్పులు చేసినా మీకు అండగా ఉంటానని తమ పార్టీ శ్రేణులకు సందేశాన్ని ఇస్తున్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదనడం హాస్యాస్పదంగా ఉంది. సంఘవిద్రోహ శక్తులను కలవడానికి ఆసక్తి చూపుతూ రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్నారు. అధికారంలో వున్నంతకాలం జగన్ దౌర్జాన్యాలకు, దాడులుచెయ్యడానికి, బూతులు తిట్టడానికే తన ఎమ్మెల్యేలు, ఎంపీలను ఉసిగొలిపారు. వాళ్ళను వీధి రౌడీలకంటే కింద స్థాయికి దిగజార్చారు. తన అరాచక నాయకులను అరెస్టు చేస్తే వారు ఎదో స్వాతంత్ర్య సమరయోధులైనట్లు పరామర్శకు జైలు యాత్రలు చెయ్యడం సిగ్గు చేటు. దేశ చరిత్రలోనే ఓ రాజకీయ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన ఘటనలు లేవు, కానీ అలాంటి నీచ సంస్కృతికి జగన్ ముఠా తెరలేపింది. దుర్మార్గాలు చేసిన అరాచక వ్యక్తి వంశీని జైలుకు వెళ్లి పరామర్శించడం కన్నా దారుణం ఏముంటుంది? పైగా తన నాయకులు అందగాళ్ళు అని జగన్ మురిసిపోతూ వారిని సమర్థించడం వింతగానూ వికృతంగానూ కనిపిస్తోంది. అందమంటే జగన్ దృష్టిలో గూండాయిజం, రౌడీయిజం, ఇతర రాజకీయ పార్టీ ఆఫీసులను ధ్వంసం చెయ్యడం బూతులు తిట్టడమా? దళితవ్యక్తిని కిడ్నాప్ చేసి హింసించి హత్య చేస్తానని బెదిరించిన మాజీ ఎమ్మెల్యేను పరామర్శించడానికి తగుదునమ్మా అని వెళ్లడం సిగ్గు అనిపించలేదా జగన్ బాధితులైన దళితులకన్నా నేరస్థుడయిన వంశీనే మీకు ముఖ్యమా?అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గన్నవరంలో వంశీ అరాచకాలకు, దౌర్జన్యాలకు వందల మంది బలయ్యారు.

తెలుగుదేశం నేతలే లక్ష్యంగా అతని ముఠా సాగించిన దాష్టీకాలకు లెక్కే లేదు. తన అనుకూల పోలీసుల అండతో వందల మందిపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టులతో వేధించారు. ప్రత్యర్థి నాయకులను, ప్రజలనూ భయభ్రాంతులకు గురిచేసి హింసా రాజకీయాలకు తెరలేపారు. యువ మంత్రి లోకేష్ పాదయాత్రను గన్నవరంలో అడుగడుగునా అడ్డుకునేందుకు యత్నించారు. చంద్రబాబు, లోకేష్‌లపై అసభ్య పదజాలాన్ని వాడుతున్న వంశీ తీరు మార్చుకోవాలన్నందుకు 2023 ఫిబ్రవరి 20న గన్నవరం తెదేపా కార్యాలయం, నాయకులపై విచక్షణారహితంగా వంశీ అనుచరులు దాడులకు తెగబడి, కార్లను తగలబెట్టారు.

తప్పుడు కేసుపెట్టి మాజీ ఎమ్మెల్యే వంశీని అరెస్టు చేసిన తీరు రాష్ట్రంలో దిగజారిన శాంతి భద్రతలకు అద్దం పడుతుందని, వంశీ ఎలాంటి తప్పు చేయలేదని కోర్టులో వాగ్మూలం ఇచ్చినా తప్పుడు కేసు పెట్టారని, చంద్రబాబు, లోకేష్ పోలీసులతో కుట్ర పన్నారని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పతనం అయిందని, తన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పోలీసులను, నాయకులను బట్టలూడదీసి నిలబెడతామంటూ జగన్ రెడ్డి వీరంగాలు సృష్టించారు. రాష్ట్రంలో కలకాలం తెలుగుదేశం ప్రభుత్వం ఉండదనీ, మళ్లీ తాను అధికారంలోకి వస్తాననీ, ఎవరినీ వదలననీ వీరావేశం ప్రదర్శించారు. అన్యాయంగా కేసులు పెట్టి, దిగజారిపోయి వ్యవహరిస్తున్న పోలీసులు గుర్తు పెట్టుకోవాలని సప్తసముద్రాల అవతల ఉన్నా అందర్నీ పిలిపించి చట్టం ముందు నిలబెడతానని, బీరాలు పలికారు. అన్యాయం చేస్తే ప్రజలు, దేవుడు కచ్చితంగా శిక్షిస్తారు. ప్రజాస్వామ్యం దిగజారి పోయిందనడానికి వంశీ కేసు ఒక నిదర్శనమని జగన్ రెడ్డి గురివింద నీతులు వల్లే వేశారు. కానీ 2024లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఎవరికి బట్టలు విప్పి రెండు పంగనామాలు పెట్టారో, దేవుడు ఎవరిని పైకి లేవకుండా శిక్షించాడో జగన్ గుర్తు చేసుకోవాలి. జగన్ తన అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి నానా అవస్థలు పడుతున్నాడు. స్వార్థమే పరమార్థంగా అబద్ధాలతో అభినయావేశాలు ప్రదర్శిస్తే ప్రసార సాధనాల్లో ఎంతోకొంత ప్రచారం వస్తుందని ఆయన ఆశ పడుతున్నట్లు కనిపిస్తోంది. కరుడుగట్టిన నియంతలా పాలించిన జగన్ పజాస్వామ్యం గురించి తాను మాట్లాడితే సభ్య సమాజం ఏమన్నా అనుకుంటుందేమోనన్న ఇంగితం ఆయనలో ఇసుమంతైనా కనిపించడం లేదు. పంది ఎంత బలిసినా నంది కాలేదు అన్న సామెత జగన్ గుర్తుకు తెచ్చుకోవాలి.

ఆంధ్రప్రదేశ్ సీఐడీ కార్యాలయాన్ని అక్రమ కేసులకు అడ్డాగా మార్చి ఆధారాలు లేకుండా గాలి పోగేసి గాలి కేసులు పెట్టి ప్రతిపక్షాన్ని వేధించింది గుర్తులేదా జగన్ రెడ్డీ. పిర్యాదు చెయ్యడమే ఆలస్యం విచారణ లేకుండా, నోటీస్ ఇవ్వకుండా అక్రమ కేసులతో ప్రతిపక్షాన్ని వేధించారు. తప్పుడు కేసులు పెట్టి వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును 53 రోజులు అన్యాయంగా జైలులో పెట్టింది మర్చి పోయ్యావా జగన్ రెడ్డీ? అయిదేళ్లు అక్రమ కేసులతో ప్రతి పక్షనాయకులను జైళ్ల లో కుక్కడం తప్పు కానప్పుడు ఇప్పుడు కూటమి ప్రభుత్వం నిజమైన నేరస్థులను అరెస్టు చేస్తే తప్పుపట్టే నైతికత జగన్‌కి ఎక్కడిది? ప్రస్తుతం చోటు చేసుకున్న పరిణామాలపై న్యాయా, న్యాయాలు గురించి వాపోయే అర్హత జగన్‌కి ఎక్కడిది? ప్రతి పక్షం పై పగబట్టి. వెంటాడి, వేధించిన దమన కాండని, మారణ హోమాన్ని వెనకేసుకొచ్చిన జగన్మోహన్‌రెడ్డికి ఇప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రావడం విచిత్రం. ఎవరు నోరు మెదిపినా దాడులు చేస్తూ ఎస్సీ, ఎస్టీ కేసులతో వేధించారు.

తప్పుడు కేసులు పెట్టి నోటీసులతో పనిలేకుండా అర్ధరాత్రి గోడలు దూకి బెడ్రూముల్లో ఉన్నా ప్రతిపక్ష నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేసి వేధించారు. పోలీసుల సమక్షంలోనే దాడులకు దిగిన ఉదంతాలు కోకొల్లలు. నేడు పటిష్ఠంగా ఉన్న శాంతిభద్రతలను పూర్తిగా దెబ్బతిన్నాయంటూ కూటమి ప్రభుత్వంపై నిందలు వెయ్యడం ఆయన అక్కసుకు నిదర్శనం. ఒక ప్రక్కన ఫ్యాన్ రెక్కలు ముక్కలయ్యాయి. మరో ప్రక్క రాజకీయ అరణ్యవాసంలో చిక్కుకొని దిక్కుతోచక జగన్ తన బాధను జనం బాధగా చిత్రించడానికి పడరాని పాట్లు పడుతున్నారు. అన్నిటికి తానే పరిపూర్ణులమని అసలైన హరిశ్చంద్రులం తామేనని ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు. కానీ ప్రజలు చైతన్యవంతులు. జగన్ బాధను అర్ధం చేసుకోలేనంత అమాయకులు కాదు. రాష్ట్ర ప్రజలకు తాము ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, చేసిన ప్రమాణాలు పాటించకుండా, ప్రజల భవిష్యత్తును పట్టించుకోకుండా, తమ భవిష్యత్తు చక్కదిద్దుకుని, నేడు ఆదర్శాలు వల్లిస్తూ, సూక్తిముక్తావళలు వినిపిస్తూ మళ్ళీ అధికారంలోకి రావాలని జగన్ తెగ ఆరాటపడుతున్నారు.

జగన్ 2.0 అంటూ ఇటీవల కాలంలో తెగ ఊదరగొడుతున్నారు. ఈసారి అధికారంలోకి వస్తే మూడు దశాబ్దాలు తమదే అధికారం అని ప్రగల్బాలు పలుకుతున్నాడు. తాను ఐదేళ్లు అద్భుతాలు చేసి ఉద్ధరించానని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, జగన్ 2.0 కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారంటూ భ్రమల్లో ఊరేగుతున్నారు. ఉనికే ప్రశ్నార్థకమయిన తరుణంలో పార్టీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు తర్వాత అధికారంలోకి వచ్చేది తానే నని చెప్పడం వరకు తప్పులేదు. కానీ ఐదేళ్లు అద్భుత పాలన చేస్తే ప్రజలు ఎందుకు పాతాళంలో పాతరేశారు అనేది చెప్పాలి. ఎమ్మెల్యే హొదాలో శాసనసభకు వెళ్లి ప్రజల సమస్యలను ప్రస్తావించకుండా, పార్టీ కార్యకర్తల సమావేశంలో తమదే అధికారం అంటూ ఉదరగొట్టడం ఎవరిని మోసం చెయ్యడానికి? ఎన్నికల్లో ప్రజలు జగన్ రెడ్డిని బండ కేసి బాదినా బుద్ధి రాలేదు. తానూ ఏదో పవిత్రంగా పాలన చేసినట్లు, ఇప్పుడే శాంతి భద్రతలు అదుపు తప్పి నట్లు మాట్లాడం సిగ్గుచేటు. జగన్ రెడ్డి ఇక నీవు ఏది చెప్పినా జనం నమ్మరు. నీ శకం ముగిసింది. డామిట్ జగన్ కథ అడ్డం తిరిగింది.

**- నీరుకొండ ప్రసాద్**

# ఇకపై పేపర్‌లెస్ అడ్మినిస్ట్రేషన్

- ఖచ్చితంగా ప్రక్షాళన జరగాలి
- వచ్చే ఖరీఫ్‌కు దేశంలో నెంబర్‌వన్ కావాలి
- అందుకు డీఎస్వోలు, డీఎంలు సిద్ధం కావాలి
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల పిలుపు




అమరావతి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు అందిస్తున్న సేవల్లో లోపాలను గుర్తిస్తూ మరింత మెరుగైన సేవలందించేందుకు డీఎస్వోలు, డీఎంలు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ పిఅపునిచ్చారు. విజయవాడ కానూరులోని సివిల్ సప్లయిస్ భవన్‌లో మంత్రి అధ్యక్షతన బుధవారం ఉదయం సివిల్ సప్లయిస్ జిల్లా అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ అధికారులందరూ కలిసి టీం స్పిరిట్‌తో పని చేద్దామని పిలుపునిచ్చారు. జవాబుదారీతనంతో పనిచేయాలని, ఇక్కడ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్, సివిల్ సప్లయిస్ విభాగం రెండూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రారంభించిన తర్వాత మిల్లర్లకు వద్దు ప్రభుత్వానికే ధాన్యం అమ్ముతామనే పరిస్థితి రైతునుంచి వచ్చిందన్నారు. ఇప్పటివరకు 5.21 లక్షల మంది రైతుల నుంచి 32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రూ.7,522 కోట్లు విడుదల చేసినట్టు చెప్పారు. 24 గంటల్లోనే రూ.7,508 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ధాన్యం సేకరణలో 30 వేలలారీల ద్వారా 37 వేలమంది హమాలీలు ధాన్యం సేకరణలో పాల్గొన్నారని తెలిపారు.

టెక్నాలజీ వాడకంతో తొలిసారిగా 7337359375 నెంబర్‌కు హాయ్ అని వాట్సాప్ చేయడం ద్వారా ధాన్యం కొనుగోలు జరిగిందన్నారు. గత ఐదేళ్లుగా నష్టపోయి, నమ్మకాన్ని కోల్పోయిన రైతుకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దీపం-2 పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. 93 లక్షలమంది గ్యాస్ బుకింగ్ చేసుకోగా రూ.714.57 కోట్ల నగదు లబ్ధిదారుల ఖాతాలో జమ చేసినట్టు చెప్పారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ సిలిండర్ డెలివరీ సమయంలో అదనపు చార్జీలు వసూలు చేయకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేయడానికి, పథకాల అమలులో పారదర్శకత పెంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి నాదెండ్ల పిలుపునిచ్చారు. అందుకు ప్రజల్లో ఉన్న సందేహాలను నివృతి చేయాల్సిన బాధ్యత జిల్లాస్థాయి అధికారులదేనని స్పష్టం చేశారు. అందుకు తగ్గట్లుగా అధికారులు సిద్ధం కావాలని, క్షేత్రస్థాయిలో తగిన చర్యలు చేపట్టాలన్నారు. గ్యాస్ డెలివరీపై ఎటువంటి చార్జెస్ లేవనే విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. త్వరలో ఆన్‌లైన్ వ్యవస్థ తీసుకురాబోతున్నామని, అందుకు జిల్లాస్థాయి అధికారులు సిద్ధం కావాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రక్షాళన జరగాలని, గతంలోఉన్న అలవాట్లు మారాలని ఆ విధంగా పౌరసరఫరాల జిల్లాస్థాయి అధికారులు నిర్ణయం తీసుకోవాలన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఆన్‌లైన్ వ్యవస్థకు సిద్ధం కావాలన్నారు.

జిల్లాస్థాయిలో ఈ-ఆఫీస్, ఈ-ఫైల్‌కు పటిష్టమైన వ్యవస్థ

25 సంవత్సరాల క్రితం తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రేషన్ షాపు నుంచి ఒక బస్తా బియ్యం దారి మళ్ళితే వెంటనే ఫోన్ వచ్చేదని, ఆవిధంగా ప్రజలకు రేషన్ మాఫియాపై అవగాహన పెంచాలని సూచించారు. అదేవిధంగా వాహనాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు.

దేశంలో ఇప్పటికీ చాలామంది పేదవాళ్లు ఆహారం (ధాన్యం) కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. వచ్చే అకడమిక్ సంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా మిడ్ డే మీల్స్, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ళకు పౌర సరఫరాల శాఖనుంచి సన్న బియ్యాన్ని ప్రత్యేక ప్యాకింగ్‌తో అందించబోతున్నట్టు తెలిపారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలానీ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి సివిల్ సప్లయిస్, తూనికలు-కొలతలు, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రను కలవరపెడుతున్న జీబీఎస్ వ్యాధి




ఉత్తరాంధ్ర జిల్లాల వాసులను కొత్త వైరస్ వణికిస్తోంది. మొన్నటి వరకూ మహారాష్ట్ర, తెలంగాణల్లో కలకలం రేపిన గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్).. ప్రస్తుతం రాష్ట్రంలో కూడా చాపకింద నీరులా వ్యాపించింది. జిల్లాలో అధికారుల నివేదిక ప్రకారం రెండు కేసులు నమోదయ్యాయి. ఇటీవల సంతబొమ్మాళి మండలంలో పదేళ్ల బాలుడు ఈ వ్యాధి లక్షణాలతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లావాసులు భయాందోళన చెందుతున్నారు. కాగా.. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించి.. అప్రమత్తం చేయాల్సిన వైద్యఆరోగ్యశాఖ మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తోంది. సంతబొమ్మాళి మండలంలో బాలుడి మరణించిన గ్రామంలో కొన్ని నమూనాలను వైద్యశాఖ అధికారులు సేకరించారు. ఆతర్వాత జీబీఎస్ గురించి ఎటువంటి అవగాహన కల్పించలేదు. విశాఖపట్నం వైద్యులు బాలుడి మృతికి జీబీఎస్ కారణం అని నిర్ధారించినా.. ఆ పరీక్షలు సరికాదని.. మరిన్ని పరీక్షలు నిర్వహిస్తేనే నిర్ధారించగలమని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు ప్రకటించారు. దీనిపై ప్రజలను గందరగోళానికి గురిచేయకుండా.. వైద్యఆరోగ్యశాఖ అధికారులు అవగాహన కల్పించాల్సి ఉంది. ప్రజలు కూడా వ్యక్తిగత జాగ్రత్తలు పాటించి.. మెరుగైన జీవనశైలి అలవరుచుకుంటే ప్రయోజనముంటుంది.

**జీబీఎస్ లక్షణాలివీ..**

గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్).. ఇది ఒక అరుదైన నరాల వ్యాధి. దీనిని ఆటో ఇమ్యూన్ వ్యాధి అని కూడా అనొచ్చు. శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ, నరాలపై ఈ వైరస్ దాడి చేస్తుంది. ఫలితంగా కండరాల బలహీనత, గొంతు నొప్పి, నడవలేని స్థితి.. అలిసిపోయినట్లుగా అనిపిస్తుంటుంది. మొదటి దశలో చికాకు, నడుము నొప్పి ఉంటుంది. పెరాల్సిస్ మాదిరి పాదాలు, చేతులు, ముఖం నిశ్చేష్టంగా మారుతుంది. చర్మంలో సూది గుచ్చినట్లుగా అనిపిస్తుంది. చేతులు, కాళ్లలో బలహీనత, నడవలేసి స్థితి ఏర్పడుతుంది. కొన్ని కేసుల్లో కండరాలు పూర్తిగా పనిచేయకపోవడం, గుండె వేగం మారడం, ఊపిరితిత్తుల సమస్యలు సంభవిస్తాయి.

**ఈ వ్యాధి లక్షణాలు..**

ఎక్కువగా వైరల్ లేదా బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ తర్వాత కనిపిస్తాయి. బ్యాక్టీరియా(కెంపినోబాక్టర్ జెజునీ) ఇన్ఫెక్షన్ వల్ల తీవ్రమైన నడుమునొప్పి, డయేరియా ముందుగా వస్తుంది. అలాగే ఇన్ఫ్లుయెంజా(ఫ్లూ), కొవిడ్-19 వంటి వైరస్ ఇన్ఫెక్షన్లు, హైపటైటిస్, హెచ్ఐవీ వంటి వైరస్‌లు, వ్యాక్సినేషన్ (అలర్జిక్ ప్రతిస్పందన వల్ల కొందరిలో మాత్రమే వస్తుంది), శస్త్రచికిత్స, ఫిజికల్ ట్రామా (గాయం) ఇటువంటివి అనంతరం రేర్ ఘటనల్లో జీబీఎస్ సంభవించే అవకాశముంది.

**ఎలా గుర్తిస్తారు..**

ఎన్‌సీఎస్(నెర్వ్ కండక్షన్ స్టడీస్) నరాల టెస్టులు, లంబార్ పంక్చర్(మెదడు ద్రవ పరీక్ష), ఈఎంజీ(ఎలక్ట్రోమయోగ్రఫీ) కండరాల పనితీరు వంటి పరీక్షలతో జీబీఎస్ గుర్తించేందుకు వీలుంటుంది. ఈ వ్యాధి నుంచి సుమారు మూడు నెలల నుంచి ఒక ఏడాది వరకు పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుంది. కొంత మందికి చేతులు, కాళ్లలో బలహీనత లేదా నొప్పి అలానే ఉండిపోయే అవకాశముంటుంది.

**చికిత్స.. నివారణ..**

జీబీఎస్ అత్యంత అరుదుగా సంభవిస్తుంది. సకాలంలో వ్యాధి లక్షణాలు గుర్తించి.. వైద్యుడి వద్ద చికిత్స తీసుకుంటే త్వరగా కోలుకోవచ్చు. వైరల్, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లను నివారించడానికి హ్యాండ్ వాష్, పరిశుభ్రత పాటించాలి. శరీరంలో ఏదైనా ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు తక్షణమే చికిత్స తీసుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారం, జీవనశైలి పాటించాలి. జీబీఎస్ తీవ్రతను బట్టి చికిత్స మారుతుంది. ఇది పూర్తిగా నయమవుతుందని చెప్పినా.. కొందరికి గడిచిన అనుభవాల వల్ల సమస్య మిగిలిపోతుంది. జీబీఎస్ అనేది అంటువ్యాధి కాదు. పైగా ఒకేసారి అధిక కేసులు నమోదు కావు. కనీసం రెండు లక్షల మంది జనాభాలో ఒకరిద్దరికి మాత్రమే జీబీఎస్ లక్షణాలు కనిపిస్తాయి. అధికారికంగా నమోదైన కేసు ఒకటే. అది కూడా పూర్తిస్థాయిలో పరీక్ష జరగలేదని తెలుస్తోంది. అయినా ప్రజలు కొన్ని విషయాలపై అవగాహన పెంచుకోవాలి. కలుషిత ఆహారం.. కలుషిత నీటిని తీసుకోకూడదు. గాలి ద్వారాను ఈ వ్యాధి సోకే అవకాశముంది. అలా అని పెద్దగా భయపడాల్సిన పనిలేదు. జీబీఎస్ కేసులు నమోదైతే రిమ్స్(ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి)లో న్యూరాలజీ విభాగం, జనరల్ మెడిసన్ విభాగం చికిత్స అందిస్తుంది. ఇది అంటువ్యాధి కాకపోవడంతో ప్రత్యేక వార్డు, క్వారంటైన్ అవసరం లేదు.

## పి.గన్నవరంలో కూటమి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేపట్టిన టీడీపీ నేతలు




పి.గన్నవరం (చైతన్యరథం) : ఈనెల 27వ తేదిన జరగబోయే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నక్కా సునీల్ కోరారు. బుధవారం నియోజకవర్గంలోని ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలస, కళాశాల, సుబ్రహ్మణ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను, ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థలు ఉపాధ్యాయులను కలిసి కరపత్రాలు అందజేశారు. ఉభయగోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖరం పోటీ చేస్తున్నారని, ఆయన మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ మెయిన్ కమిటీ సభ్యులు నక్కా సత్యనారాయణ, కూటమి నాయకులు మంద రాజేష్, నిమ్మకాయల శేషు, యల్లమెల్లి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మన టీడీపీ యాప్ టాప్ ఫెర్ఫార్మర్ సభ్యులకు ఎమ్మెల్యే సత్యానందరావు అభినందన



కొత్తపేట (చైతన్యరథం): మన తెలుగుదేశం పార్టీ యాప్‌లో టాప్ ఫెర్ఫార్మర్‌గా గుర్తింపు పొందిన పలువురు కార్యకర్తలకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వాడపాలెం కార్యాలయం వద్ద పార్టీ పంపిన జెండా లోగోలను అందజేశారు.తెలుగుదేశం పార్టీకి ప్రజలకు వారధిగా నిలిచి మన టీడీపీ యాప్ ను ఉపయోగించి ప్రజలను సోషల్ మీడియా పోస్టులతో చైతన్యవంతులను చేస్తున్న కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందని వారిని అభినందించడం అంటే కార్యకర్తలపై తెలుగుదేశంపార్టీకి ఉన్న ప్రాముఖ్యతకు నిదర్శనం అని అన్నారు.తెలుగుదేశం పార్టీ నుండి వచ్చిన పార్టీ జెండా చిహ్నాలను అందుకున్న వారిలో చెల్లుబోయిన శ్రీనివాస్,ఎన్ ఎస్ నాని,దిడ్ల సురేష్,కాసా సుధాకర్,ఎస్ ఆంజనేయులు,కముజు వరప్రసాద్,ఇమ్మడి నాగరాజు, వీరవెంకట సందీప్, కే.శ్రీనివాసరావు,కరుటూరి రఘునాథ చౌదరి,కరుటూరి విశ్వేశ్వరి,వాతాల శ్రీనివాస్,కాకి రవిబాబు,కొప్పిశెట్టి ప్రసాద్ లు ఉన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు టీడీపీ మద్దతు



విశాఖపట్నం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు తెలుగుదేశం సంపూర్ణ మద్దతు తెలియజేసింది. విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాకలపాటి రఘువర్మకి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు, తెలుగుదేశంపార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, శ్రీనివాసయాదవ్, సుంకరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పాకలపాటి రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటేయండి

**●టీడీపీ ఎమ్మెల్యే విజయ్ చంద్ర**




పార్వతీపురం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏపీటీఎఫ్ తరపున శాసనమండలి ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేస్తున్న పాకలపాటి రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపించాలని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర కోరారు. పార్వతీపురం మండలంలోని నర్సిపురం, సీతానగరం మండలాల్లో బుధవారం మధ్యాహ్నం అయన ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన ఏపిటీఎఫ్ నాయకులతో కలిసి రఘు వర్మకు మొదటి ప్రాధాన్యత ఓటేయాలని ఉపాధ్యాయ పట్టభద్రులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : జగదీశ్వరి



పార్వతీపురం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. గుమ్మలక్ష్మీపురంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏపీఆర్జేసీ బాలుర, బాలికల కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కేజీబీవీ పాఠశాలలలో ఉపాధ్యాయులను ఓటర్లను అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వం బలపరిచిన పాకలపాటి రఘువర్మకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఉపాధ్యాయ వృత్తికి విలువ నిచ్చే కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శనరావు, లక్కగూడ మాజీ సర్పంచ్ కద్రక కళావతి, మార్రాపు పురుషోత్తం నాయుడు, పొట్నూరు వెంకట నాయుడు, కోలా రంజిత్ కుమార్, చిన్నా, రాజు, మన్మధ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొవ్వూరులో ముప్పిడి వెంకటేశ్వరరావు ఎన్నికల ప్రచారం



ఉమ్మడి గోదావరి జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మద్దతుగా చాగల్లు మండలం చాగల్లు గ్రామంలో హై స్కూల్ మరియు ఎంపీడీఓ సిబ్బందిని కలిసి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి వేసి గెలిపించాలని కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కోరారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకునే కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వండి : పంతం నానాజీ, కుడుపూడి సత్తిబాబు



కాకినాడ (చైతన్యరథం): ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా బుధవారం ఉదయం కాకినాడ నియోజకవర్గంలోని గురజనాపల్లి, ఉప్పలంక, కరప గ్రామాలలో నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పట్టభద్రులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ పార్టీ పరిశీలకులు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, విశాఖ సౌత్ జోన్ పార్టీ ఇన్‌ఛార్జ్ ఎన్టీఆర్ వైద్య సేవా కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ పాల్గొని కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కి మొదటి ప్రాథమిక ఓటుతో గెలిపించాలని కోరారు. కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ... జగన్ పాలనలో అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసి, తమ హక్కుల కోసం ఉద్యమించిన వారిని ఉద్యోగాలు తొలగిస్తామని బెదిరించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లో అంగన్వాడీల గ్రాడ్యుటీ అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించిందని తెలిపారు. ఎన్నికల ఇచ్చిన ప్రతి హామీని కూటమిని ప్రభుత్వం నెరవేరుస్తుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ సమావేశంలో నురుగుర్తు వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఏసుదాసు, పెంకే శ్రీనివాస్ బాబా, జనసేన రూరల్ పార్టీ అధ్యక్షులు బండారు మురళి మరియు స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచిపోయే మెజార్టీని సాధిద్దాం



నిడదవోలు (చైతన్యరథం): నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు ఆదేశానుసారం ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి ప్రాదాన్యత ఓటు వేసి అత్యదిక మెజారిటీతో గెలిపించాలని కూటమి నేతలు కోరారు. బుధవారం నిడదవోలు నియోజకవర్గంలో నిడదవోలు పట్టణంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను మున్సిపల్ చైర్మన్, మున్సిపాలిటీ ఆఫీస్‌లో ప్రభుత్వ ఉద్యోగులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చరిత్రలో నిలిచిపోయే మెజార్టీని సాధిద్దామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గం అబ్జర్వర్ దాసరి సత్యనారాయణ, నిడదవోలు పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, నిడదవోలు పట్టణ జనసేన పట్టణ అధ్యక్షులు రంగా రమేష్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోర్త ప్రమోద్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఫౌండేషన్ వైద్య సేవలు



పోలవరం (చైతన్యరథం): నియోజకవర్గంలోని బుట్టాయగూడెం మండలం వెళ్తూరువారి గూడెం గ్రామ ఏజెన్సీ ప్రాంతం నందు ఎన్టీఆర్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్బంగా సీజనల్ వ్యాధులు, తల నొప్పి, షుగర్, బిపి, థైరాయిడ్, నరాల సమస్యలు మొదలగు వాటికి చికిత్సలు అందించి ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రోగులుకి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున వైద్య బృందాలు, లాయర్ జేసుబాబు, స్టాఫ్, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బొడ్డు వెంకటరమణ



రాజానగరం (చైతన్యరథం): పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా బుధవారం రుడా చైర్మన్, రాజనగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాజానగరం మండలంలోని ఈస్ట్ గొనగూడెం గ్రామంలోని వివిధ విద్యాసంస్థల్లో పర్యటించి ఓట్లను అభ్యర్థించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మొదట ప్రాధాన్యత ఓటేసి ఆఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజనగరం నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పరిశీలకులైన మాజీ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ ఎంవివి ప్రసాద్, కొత్తపల్లి ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి : గోరంట్ల



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. బుధవారం కడియం మండలం కడియపులంక గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఎం.పీ.పీ వెలుగుబంటి సత్యప్రసాద్, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబులతో కలిసి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా, సంక్షేమ ఫలాలు సామాన్య ప్రజానీకానికి అందాలన్నా కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, నిరుద్యోగ నిర్మూలన, పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా ముందుకు సాగుతుందని, నిరుద్యోగులకు ఉపాధి కల్పన ధ్యేయంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్నారని, పేరాబత్తుల విజయానికి అందరూ మద్దతు తెలపాలని, ఈనెల 27వ తేదీన జరిగే పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును పేరాబత్తుల రాజశేఖర్‌కు వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు వెలుగుబంటి రఘురాం, సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ, మార్గాని సత్యనారాయణ, బోడపాటి గోపి, గట్టి సుబ్బారావు, బొరుసు సుబ్రమణ్యం, బొరుసు వెంకటేశ్వరరావు, సత్తి వెంకటగిరి, బొరుసు శేషగిరి, పడమట వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గులియన్ బారో సిండ్రోమ్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): గులియన్ బారో సిండ్రోమ్ (జీబీఎస్) వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి లక్షణాలు కనిపించగానే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని ఎమ్మె ల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ సమగ్ర బోధనాసుపత్రిని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి జీబీఎస్‌కు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు అనే విషయాలపై ఆరా తీశారు. ముందస్తు జాగ్రత్తలపై వైద్యులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీబీఎస్‌తో బాధపడేవారి కోసం రాజమహేంద్రవరం బోధనాసుపత్రిలో ఐసోలేషన్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన మందులు, ఇంజక్షన్లు కూడా సిద్ధంగా ఉంచారని అన్నారు. జీబీఎస్ సోకితే కండరాల బలహీనత, తిమ్మిర్లు రావడం, కాళ్లు చచ్చుబడిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. జీబీఎస్ కాళ్లలో ప్రారంభమై పైవరకూ వ్యాపిస్తుందని, తిమ్మిర్లు, నడవలేని స్థితి సంభవిస్తుందని, అవువంటి స్థితి కనిపిస్తే వెంటనే ప్రభుత్వాసుపత్రికి వచ్చి చికిత్స తీసుకుంటే ఎటువంటి ప్రమాదం ఉండదని ఆయన వెల్లడించారు. సాధారణ జలుబుగా ఈ వ్యాధి ప్రారంభమవుతుందని, అజాగ్రత్తగా ఉంటే ప్రాణాపాయం సంభవిస్తుందని హెచ్చరించారు. ఒక పేషెంట్‌కు ఐదు రోజులపాటు ఇంజక్షన్లు ఇవ్వాల్సి ఉంటుందని, బయటి ఈ ఇంజక్షన్ ఖరీదు రూ.20,000 వరకూ ఉంటుందని, ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా చేస్తారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, నాయకులు ఉప్పులూరి జానకిరామయ్య, మరుకుర్తి రవియాదవ్, ఆసుపత్రి కమిటీ సభ్యులు ఉన్నారు.

## సరియాపల్లిలో ప్రభలిన అతిసార... ఇద్దరి మృతి...

ముంచంగిపుట్టు (చైతన్యరథం): మండలంలోని బంగారుమెట్ట పంచాయతీ సరియాపల్లి గ్రామంలో అతిసార ప్రబలింది. వాంతులు, విరేచనాలతో బాధపడుతూ ఒకే రోజు ఇద్దరు మృత్యువాత పడ్డారు. ఇంకా పలువురు అస్వస్థతకు గురై ఇబ్బంది పడుతున్నారు. దీంతో గిరిజనులు భయాందోళన చెందుతున్నారు. సరియాపల్లి గ్రామంలో గత వారం అతిసార ప్రబలింది. పలువురికి వాంతులు, విరేచనాలు అవుతుండడంతో సమాచారం అందుకున్న కిలగాడ పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది గ్రామానికి వెళ్లి ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. అతిసారబారిన పడినవారికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందించారు. దీంతో పరిస్థితి అదుపులోకి వస్తుందని అంతా భావించారు. వారం తిరిగే సరికి పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. సోమవారం సుమారు పది మందికి వాంతులు, విరేచనాలు మొదలయ్యాయి. వీరిలో గొల్లోరి దనియా(58) మంగళవారం ఉదయం మృతిచెందగా, ఏడాది వయసున్న కిల్లో వినయ్ సాయంత్రం చనిపోయాడు. గ్రామంలో కె.విక్రాంత్, కె.హర్షిత్, వి.సిద్ధాంత్, కె.వసంతతోపాటు మరికొంతమంది వాంతులు, విరోచనాలతో బాధపడుతున్నారు. అధికారులు స్పందించి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని పంచాయతీ సర్పంచ్ వి.రత్నం కోరుతున్నారు.



# కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : కె.ఎస్ జవహర్

తిరువూరు (చైతన్యరథం) : ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్డీయే కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించాలని మాజీమంత్రి కె.ఎస్ జవహర్ పిలుపునిచ్చారు. బుధవారం కనమూరు గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లో రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఎన్నికల ఇచ్చిన ప్రతి హామీని కూటమిని ప్రభుత్వం నెరవేరుస్తుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించుకోవడం మనందరి బాధ్యత అని జవహర్ కోరారు. తఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చైతన్యరథం

## కూటమి అభ్యర్థి గెలుపుకై గుంటూరులో పరిటాల శ్రీరామ్ ప్రచారం



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న ఈ ప్రభుత్వానికి మేధావుల సహకారం కూడా కావాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. గుంటూరు - కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఆయన గుంటూరు ప్రాంతంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎన్డీయే తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తరుఫున ప్రచారం చేశారు. గుంటూరు నగరంలో సంగడిగుంట విద్యుత్ శాఖ ఎస్.ఈ కార్యాలయం, నల్లచెరువు విద్యుత్ శాఖ ఈ.ఈ.డివిజన్ కార్యాలయంలో, మహావీర్ విద్యాసంస్థలు, బ్రాడీపేటలోని బాలకుటీర్ విద్యాలయంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, స్థానిక ఎమ్మెల్యేలు నజీర్ అహమ్మద్, గల్లా మాధవి తదితర నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సాయంత్రం తెనాలిలో ఎమ్మెల్సీ అభ్యర్థితోపాటు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో పాటు పట్టభద్రులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, పట్టభద్రులు, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎన్డీయే ప్రభుత్వం చేస్తున్న కృషిని గుర్తించి, అలాంటి నాయకత్వానికి మద్దతుగా నిలవాలన్నారు. రాజేంద్ర ప్రసాద్‌కు ఓటు వేసి ఈ ప్రభుత్వానికి మీ మద్దతు తెలిపాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు.

## ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు తొలి ప్రాధాన్యత ఓటేయండి : వేములకొండ



గుంటూరు (చైతన్యరథం): ఈనెల 27వ తేది జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గుంటూరు జిల్లా బిసి విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ కోరారు. బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నసీర్ ఆదేశాల మేరకు నెహ్రూనగర్, బుచ్చయ్యతోట ప్రాంతాలలోని పలు విద్యాసంస్థలలోని ఉపాధ్యాయులను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కి తొలి ప్రాధాన్యత ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వేములకొండ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ... నిరుద్యోగులు, పట్టభద్రులకు ఇచ్చిన అన్ని హామీలను నేరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకు ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని అన్నారు. పరిశ్రమలను తీసుకొచ్చి రానున్న 7 నెలల్లో దాదాపు 4 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఉపాధ్యాయులపై యాప్ భారాన్ని తగ్గిస్తామని తెలిపారు. విద్యారంగంలో అల్లకల్లోలం సృష్టించిన జీవో 117ని రద్దు చేస్తామని తెలిపారు. 3500 ఖాళీల అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులు భర్తీ చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఆలపాటి రాజా మంచి వ్యక్తిత్వం కలిగిన వారిని, మాజీ మంత్రిగా ఆయన ఎన్నో సేవలను అందించారని, అలాంటి మంచి వ్యక్తికి పట్టబద్రులు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## ఐదేళ్లు చేసిన దుర్మార్గాలకే మీ బట్టలు ఊడదీసి 11 సీట్లు ఇచ్చారు జగన్ !

**●మీరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మరు : మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



పొన్నూరు (చైతన్యరథం): 2024 సార్వత్రిక ఎన్నికల స్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం నాడు గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు మండలం వేజెండ్లలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో దేవినేని ఉమా మాట్లాడుతూ... అందరం కలిసికట్టుగా, ప్రణాళికాబద్ధంగా, వ్యూహాత్మకంగా పనిచేసి ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కూటమి బలపరచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపిద్దామన్నారు. రైతు భరోసా నిధులు కూడా ఇవ్వకుండా గత ప్రభుత్వంలో జగన్ మోసం చేశారన్నారు. రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదని తెలిపారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకుంది ఎన్డీఏ ప్రభుత్వమని వెల్లడించారు. నేతలంతా రాబోయే వారం రోజులు చురుగ్గా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. పోలింగ్లోగా ప్రతి ఓటరును నేరుగా కలిసి అభ్యర్థులను గెలిపించేలా చొరవ చూపాలన్నారు.

## మిర్చి రైతుల పట్ల జగన్ రెడ్డి మొసలి కన్నీరు : మండిపడ్డ మన్నవ సుబ్బారావు



గుంటూరు (చైతన్యరథం): "మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మిర్చియార్డును సందర్శించింది రైతు ప్రయోజనాల కోసమా? రాజకీయ ప్రయోజనాల కోసమా? రైతు సమస్యల పట్ల ఏమాత్రం అవగాహన లేని జగన్ రెడ్డి మిర్చి రైతులను చూసి మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఆయన రైతులను పరామర్శించడానికి వచ్చినట్లుగా లేదు. రైతులపై దండయాత్రకు వచ్చినట్లుగా ఉంది" అని గుంటూరు మిర్చియార్డు మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ కార్యకర్తలు రైతులపై దాడి చేసి... రైతుల మిర్చి టిక్కీలు దొంగలించడం దారుణమన్నారు. జగన్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాల గురించి సంజాయిషీ ఇచ్చిన తరువాత మిర్చియార్డును సందర్శించి ఉంటే బాగుండేదని, పైగా మిర్చి కొనుగోళ్ళకు అంతరాయం కలిగిస్తూ రైతులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించారని మండిపడ్డారు. మార్చి 8వ తేది వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికి ఎన్నికల నిబంధనలను బేఖాతరు చేస్తూ మిర్చి యార్డులోకి ప్రవేశించారని, రాజ్యాంగం పట్లగానీ, వ్యవస్థలపట్లగాని జగన్‌కు ఏమాత్రం నమ్మకం లేదన్నారు. చుట్టుపక్కల ఉన్న వైసీపీ రౌడీ మూకలను పోగేసి అక్కడ ఉన్న వాతావరణాన్ని పూర్తిగా కలుషితం చేశారని, 2020-21, 2021-22లో మిర్చి ధరలు పూర్తిగా పతనమైనప్పటికి అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌రెడ్డి పరామర్శించకపోగా చిన్న ప్రకటన కూడా చేయలేదన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు మార్కెట్ ఇంటర్వేషన్ ఆపరేషన్ కింద ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు, ధాన్యం రైతులకు సకాలంలో డబ్బులు ఇవ్వకపోగా, వారికి అనేక ఇబ్బందులకు గురి చేశారు. 2017లో మిర్చి ధరలు కొంచెం తగ్గగానే చంద్రబాబు 129 కోట్ల రూపాయలతో 86,072 మెట్రిక్ టన్నులు కొనుగోల చేశారు. దీనివలన 55,769 మంది రైతులకు లబ్ధి చేకూరింది. ఒక్కొక్క రైతు నుండి 20 క్వింటాలు చొప్పున క్వింటా 1500 చొప్పున రైతుల నుండి కొనుగోలు చేశారు. రైతులకు కనీస మద్దతు ధర ఎంత ఉండాలి?, మిర్చి పండించడానికి రైతుకు ఎకరాకు ఎంత ఖర్చు అవుతుంది? వీటిపైన జగన్‌కు కనీస పరిజ్ఞానం లేదు.. రైతుల్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందడానికి, ప్రభుత్వంపై బురద జల్లడానికే యార్డుకు వచ్చారని మన్నవ సుబ్బారావు ధ్వజమెత్తారు.

## ఆలపాటి రాజకీయ అనుభవం ప్రజలకు ఉపకరిస్తుంది

**●టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ఎన్నికల ప్రచారం**



గన్నవరం (చైతన్యరథం): పట్టబద్రులు తమ ఓటు ద్వారా రాష్ట్ర రూపురేఖలు మార్చబోతున్నారని ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు భారీ మెజారిటీ అందించాలని గన్నవరం నియోజకవర్గ టీడీపీ పోల్‌మేనేజ్ కోఆర్డినేటర్, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. గన్నవరం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు గత రెండు రోజులుగా బాపులపాడు మండలం రంగన్నగూడెం, సింగన్నగూడెం గ్రామాల్లో పట్టబద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తరఫున టీడీపీ నాయకులతో కలిసి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యువ పట్టభద్రుల ఓటర్లను కలిసి ఎన్నికల ప్రాముఖ్యతను తెలియజేస్తూ బ్యాలెట్ నమూనాతో ఓటు వేసే విధానాన్ని వివరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆలపాటి రాజకీయాలకతీతంగా ప్రజల్లో ఒకడిగా మెలిగే వ్యక్తని, కూటమి ప్రభుత్వం అన్ని ఆలోచించాకే ఆయనను ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిందన్నారు. సుదీర్ఘ అనుభవం వున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించాడని, ఆ అనుభవం ప్రజా సంక్షేమానికి, చదువుకున్న పట్టబద్రులకు అన్ని విధాలుగా ఉపకరిస్తుందని నమ్మకం తమకు వుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## భారీ మెజార్టీతో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాను గెలిపించండి

**●విజయవాడ పశ్చిమలో ఎన్డీయే కూటమి నాయకుల విస్తృత ప్రచారం**



విజయవాడ (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్ తొలి ప్రాధాన్యతా ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలంటూ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 27వ తేదీ జరగబోయే ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర అధికార ప్రతినిధి కె.నాగుల్ మీరా బుధవారం పశ్చిమ నియోజకవర్గం 47,49,50వ డివిజన్‌లలో పర్యటించారు. స్థానికంగా ఉన్న పాఠశాలలకు వెళ్లి ఆలపాటి రాజాకు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయుకులు కోగంటి రామారావు, రాష్ట్ర మైనారిటీ జనరల్ సెక్రటరీ ఎమ్.డి. ఫతావుల్లాహ్, రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి ఎం.ఎస్.బేగ్, 49డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్, గుర్రం కొండ కామ దేవరాజ్, 49వ డివిజన్ అధ్యక్షులు బడుగు వెంకన్న, 50వ డివిజన్ అధ్యక్షులు గంగాధర్‌రెడ్డి, సుఖాసీ సరిత, పి.లోకేష్, కుంచం దుర్గారావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు షేక్ నాగూర్‌లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జగన్‌పై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి : రఫీ



విజయవాడ (చైతన్యరథం): జగన్‌రెడ్డికి రాజ్యాంగమంటే... చట్టమంటే ఏమాత్రం గౌరవం లేదని, రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉందని తెలిసి కూడా గుంటూరు మిర్చియార్డులో పరామర్శ పేరుతో రాజకీయ యాత్రలు చేయడం దారుణమని వెంటనే ఆయన చర్యలు తీసుకోవాలని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ డిమాండ్ చేశారు. అధికారులు చెప్పినా వినకుండా రాజకీయ యాత్రలు చేపట్టిన జగన్‌పై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో గుంటూరు కలెక్టర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలకు ఒక న్యాయం... జగన్‌రెడ్డికి మరో న్యాయమా? బుధవారం జగన్‌రెడ్డి ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి గుంటూరు మిర్చి యార్డులో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారని, ఇది ఖచ్చితంగా చట్టాన్ని ఉల్లంఘించడమే కాబట్టి భారత ఎన్నికల సంఘం జగన్ రెడ్డిపై కేసు నమోదు చేసి అతన్ని ఆరు ఏళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హుడుగా ప్రకటించాలని సయ్యధ్ రఫీ కోరారు. విజయవాడ సబ్ జైలు వద్ద వల్లభనేని వంశీమోహన్‌తో ములాఖత్ అనంతరం జగన్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై స్పందించి అతని బెయిల్ రద్దు చేయాలన్నారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం



మార్కెట్ నిర్మాణంతో

# బుచ్చి ట్రాఫిక్ సమస్యకు చెక్

**- బుచ్చి పట్టణ రోడ్డు మార్జిన్ వ్యాపారస్థులకు న్యాయం చేస్తా**
**- బాలికల పాఠశాల వద్ద ఉదయం సాయంత్రం మహిళా పోలీస్ బీట్ ఏర్పాటు చేయండి**
**- చెన్నూరు రోడ్డులో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సహకరించండి**
**- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

బుచ్చిరెడ్డి పాళెం, (చైతన్యరథం): పట్టణ శివారు చెన్నూరు రోడ్డులోని ఆటో స్టాండ్ ను గిరిజ హాలు వద్దకు తరలించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. బుచ్చి పట్టణంలోని వైఎస్సార్ విగ్రహ కూడలిలోను అటు చెన్నూరు రోడ్డు వైపున రోడ్ మార్జిన్ వ్యాపారస్థులతో ఆమె మాట్లాడారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. అనంతరం బుచ్చి పట్ట టీడీపీ కార్యాలయం లోటస్ గ్రాండ్‌లో చెన్నూరు రోడ్డులో తోపుడు బండ్ల పై పళ్ళు, కూరగాయలు అమ్ముకునే వ్యాపారాస్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రోడ్డు మార్జిన్ వెండర్స్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ విస్తరణలో భాగంగా షాపులు కోల్పోయిన వారికి ఈ నెల 25 లోపు తాత్కాలిక రేకుల షెడ్లు ఏర్పాటు చేయాలని ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజను ఆదేశించారు. బుచ్చి పట్టణంలో బాలికల పాఠశాలల వద్ద ఉదయం 8 నుంచి తొమ్మిది గంటల వరకు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు మహిళా కానిస్టేబుల్స్ తో స్పెషల్ బీట్ ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. చెన్నూరు రోడ్డులో ఆటోలను నియంత్రించాలని పోలీసులను ఆదేశించారు. బుచ్చి పట్టణంలోని రోడ్ మార్జిన్ వ్యాపారస్థులకు ఆర్‌టిసి తరలిస్తే ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్న అధికారుల సూచనల మేరకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఆర్‌టిసి బస్టాండ్ ను పరిశీలించారు. ఈ



కార్యక్రమంలో బుచ్చి నగర పంచాయతి ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్మెన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లతో పాటు టిడిపి అర్బన్, రూరల్ మండల అధ్యక్షులు ఎంవి శేషయ్య, బత్తుల హరికృష్ణ,కోడూరు కమలాకర్ రెడ్డి, మోర్ల మురళి, వింజం రామానాయుడు, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కాళహస్తీశ్వరుని సన్నిధిలో కేంద్రమంత్రి పెమ్మసాని

శ్రీకాళహస్తి, (చైతన్యరథం): ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశాల సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఆహ్వానం మేరకు కేంద్రమంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం శ్రీకాళహస్తీశ్వరుడి దర్శనం చేసుకున్నారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఉరందురులోని కేంద్ర మంత్రి నివాసంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. తరువాత, ఇద్దరు నాయకులు తమ కుటుంబాలతో కలిసి శివుని దర్శనం కోసం ఆలయానికి వెళ్లారు. ఆశీర్వాదం పొందిన తర్వాత, కేంద్ర మంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని ఆలయం చరిత్ర సాంస్కృతిక ప్రాముఖ్యత పట్ల తన ఆనందాన్ని, ప్రశంసను వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలో అభివృద్ధి కార్యక్రమాలను, ముఖ్యంగా మహా శివరాత్రికి సన్నాహకంగా ముందుకు తీసుకెళ్లడంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన కృషిని కూడా ఆయన అభినందించారు. పర్యటన సందర్భంగా, నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్ర నిధుల గురించి చర్చలు జరిగాయి. ఆలయాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. కాళహస్తి సమగ్ర అభివృద్ధిని పెంచడానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల మధ్య సహకార ప్రయత్నాలను బలోపేతం చేయడంలో ఈ పర్యటన ఒక ముఖ్యమైన అడుగు.





# విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!**

కొండాపురం, (చైతన్యరథం): విద్యార్థులు లక్ష్యం దిశగా అడుగులు వేయాలని, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ అంధత్వ నివారణ దినోత్సవం నియోజకవర్గంలోని కొండాపురం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలలు కనండి కలలను సాకారం చేసుకోండి, అని తెలిపారు. ఈ క్రమంలో ఎన్నో చాలెంజ్‌లు ఎదుర్కోవాల్సి వస్తుందని వాటిని ఎదుర్కొనేందుకు మనం ముందుగా సిద్ధంగా ఉండాలన్నారు. ఒకరిపై ఆధారపడకుండా తమ జీవితాన్ని ఆదర్శవంతంగా రూపుదిద్దుకోవాలని తెలిపారు. విద్యార్థి దశ నుంచి ఆటపాటలతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అనుభవజ్ఞులైన వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి హ్రస్వదృష్టి, దూర దృష్టి ఉన్నవారిని నిర్ధారణ చేసి, వారు విద్యలో వెనుక బాటు ఉండకూడదన్న ఉద్దేశంతో కంటి అద్దాలను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, పాఠశాలలో ఎలాంటి



సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. అందరం లక్ష్యం వైపు అడుగులు వేసి ముందుకు నడుద్దామని పిలుపునిచ్చారు. అంతకుముందు పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం స్థానిక నాయకులు విద్యార్థినులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు ఘన స్వాగతం పలికారు. పాఠశాల నిర్వహణ పట్ల ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొండాపురం మండలం కూటమి నాయకులు విద్యార్థిలు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- రైతుల కోసం చిత్తశుద్ధితో పని చేసే ప్రముఖుల్లో**
**- ఆచార్య ఎన్జీరంగా తరువాత, వడ్డే, సోమిరెడ్డి**
**- తెలుగురైతు రాధాకృష్ణమ నాయుడు రావూరు వెల్లడి**



వెంకటాచలం, (చైతన్యరథం): మండలం చవటపాళెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులు, రైతు సంఘం నాయకులు ప్రారంభించారు. ప్రతి రైతు ధాన్యాన్ని ఆరబెట్టి ప్రభుత్వానికి విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరు రాధాకృష్ణమ నాయుడు సూచించారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దని పిలుపునిచ్చారు. సివిల్ సప్లయిాస్ శాఖ అధికారులే రైతుల వద్ద శాంపిల్ సేకరించి నెమ్ము శాతం తేల్చాలని చెప్పామన్నారు. కొనుగోలు కేంద్రానికి ఏ రైసుమిల్లరు రాకుండా అధికారులే అంతా పర్యవేక్షించాలని సూచించామన్నారు. రైతులందరూ ఐక్యంగా ముందుకు సాగి మంచి ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. బియ్యం ఎగుమతులకు కూడా అనుమతి ఇవ్వాలని అధికారులను కోరామన్నారు. ఎగుమతుల అంశంతో పాటు ధాన్యానికి బోనస్ ఇచ్చే విషయాలను శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావిస్తానని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట ఇచ్చారన్నారు. గతంలోనూ ఆయన రైతులకు ఎప్పుడూ అండగా నిలుస్తూ వచ్చారని గుర్తు చేశారు. రైతుల కోసం పనిచేసే విషయంలో ఆచార్య ఎన్జీ రంగా, వడ్డే శోభనాద్రీశ్వరరావు తర్వాత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డేనని ప్రశంసించారు. అన్నదాతకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కరించే వరకు విశ్రమించరన్నారు.




# మహిళా సాధికారతే లక్ష్యం

**గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**

గిద్దలూరు, (చైతన్యరథం): స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళా సాధికారత సాధించటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం పట్టణంలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కార్యాలయంలో నిర్వహించిన రిసోర్స్ పర్సన్స్ సమీక్షా సమావేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికీ మెప్మా సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు మహిళలు ఆర్ధికంగా ముందుకు వెళ్లాలనే దిశగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళా చైతన్యానికి పునాదులు వేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనని గుర్తు చేశారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎల్లపుడు ముందుంటుందని, సున్నా వడ్డీకే రుణాలు, చిరు వ్యాపారాలకు వడ్డీ లేని రుణాలు అందించామన్నామని, మహిళా సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉపాధి రుణాల విషయంలో బ్యాంకర్లతో ఎటువంటి సమస్యలు ఉన్న తన ద్రుష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కారం చేస్తానన్నారు. మెప్మా కార్యాలయంలో మరమ్మతులు, మంచినీటి సౌకర్యం కల్పిస్తానన్నారు.

# విద్యాప్రదాత సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

రాప్తాడు, (చైతన్యరథం): నియోజకవర్గం, రామగిరి మండలం నసనకోట ఎంజేపీ గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషం అని తెలియజేస్తూ గతంలో ఈ అవసరాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బీసీ సంక్షేమశాఖా మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ దృష్టికి తీసుకెళ్లామని అలాగే గతంలో కీశే పరిటాల రవీంద్ర కృషితో, మా కృషితో ఈ ప్రాంతానికి పాఠశాలలు వచ్చాయని, ప్రస్తుతం ఆడ పిల్లలు ఇంటర్మీడియట్ వరకు స్థానికంగా చదువుకునే అవకాశం దక్కుతోందని, అందుకు కృత్ఞతగా బుధవారం పాఠశాలలో విద్యార్థినులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.



### చల్లగా ఉండమ్మా సునీతమ్మా

థ్యాంక్యూ సునీత మేడం అంటూ రామగిరి మండలం నసనకోట ఎంజేపీ గురుకుల పాఠశాల విద్యార్థినులు ఎమ్మెల్యే పరిటాల సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. నసనకోట ఎంజేపీ పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈనేపథ్యంలో ఎమ్మెల్యే సునీత పాఠశాలలో విద్యార్థినులు, సిబ్బందిని కలసి ఆనందాన్ని పంచుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వెనుకబడిన ఈ ప్రాంతంలో ఎంజేపి పాఠశాల రావడానికి, ఆ తర్వాత ఇదే పాఠశాలను జూనియర్ కళాశాల వరకు అప్ గ్రేడ్ చేయడానికి ఎమ్మెల్యే సునీత ఎంతో కృషి చేశారని.. విద్యార్థినులు, ఉపాధ్యాయులు అన్నారు. ఇంతగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా చేసిన ఎమ్మెల్యే సునీతకు ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు. మరోవైపు ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రామగిరి ప్రాంతంలో గతంలో చాలా మంది బాలికలు చదువుకునే వారు కాదని.. అందుకే ఇక్కడ ఎంజేపి పాఠశాల వచ్చేలా చేశామన్నారు. పది తర్వాత ఇంటర్ చదివే అవకాశం లేకపోవడంతో చాలా మంది చదువు ఆపేస్తున్న విషయాన్ని గమనించామన్నారు. అందుకే ఇక్కడే ఇంటర్ వరకు ఉంటే ఎంతో మంది పిల్లలు చదువుకునే అవకాశం ఉందని.. అందుకే దీనిపై కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని రకాలుగా ప్రయత్నించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, బీసీ సంక్షేమశాఖా మంత్రి సవిత దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి జూనియర్ కళాశాలకు అప్ గ్రేడ్ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రి సహకారాన్ని ఎప్పటికీ మరువలేమన్నారు.

# ప్రజాస్వామ్యంలో చీడపురుగు జగన్

**- పులివెందుల ఉప ఎన్నికొస్తే స్వాగతం**

**- నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి**



పులివెందుల, (చైతన్యరథం): చట్టప్రకారమే తమ ప్రభుత్వం వ్యవహరిస్తోందని గన్నవరం మాజీ ఎమ్మెల వంశీ విషయంలో అదే జరిగిందని టీడీపీ పులివెందుల ఇన్చార్జి బీటెక్ రవి అన్నారు. తమ ప్రభుత్వం కక్షసాధింపుగా వ్యవహరించడం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కడప టౌన్ సీఐగా పనిచేసిన అశోక్‌రెడ్డిపై తాము ఎక్కడా కక్ష సాధింపు చర్యలు తీసుకోలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వ ఆదేశాల మేరకే చేశాను తప్ప ఉద్దేశపూర్వకంగా చేయలేదని గత ప్రభుత్వంలో సీఐగా చేసిన అతనే చెప్పడం వైసీపీ దాష్టీకానికి నిదర్శనమన్నారు. పోలీసులను బెదిరించడం మానుకో అని మాజీ సీఎం జగన్‌కు హితవు పలికారు. ప్రజాస్వామ్యంలో జగన్ చీడ పురుగులాంటి వాడని విమర్శించారు. మగవారి అందాల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు.

పులివెందులకు ఉప ఎన్నిక వస్తే స్వాగతిస్తామన్నారు. 60 రోజులు అసెంబ్లీకి పోకుండా ఉంటే అనర్హత వేటు పడుతుందని, అది చట్టంలోనే ఉందన్నారు. పులివెందులకు ఉప ఎన్నిక వస్తే అభివృద్ధి జరుగుతుందని పులివెందుల ప్రజలు అభిప్రాయపడుతున్నారన్నారు. జగన్ ఏదో చేస్తాడు అని ఓట్లు వేశాం అని అసెంబ్లీకే పోనప్పుడు ఉప ఎన్నికల జరగడమే మేలని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారని రవి పేర్కొన్నారు.

# మడకశిరలో కనుమరుగవుతున్న వైసీపీ

- **టీడీపీకి జైకొడుతున్న ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు**
- **వైసీపీకి అమరాపురం జెడ్పీటీసీ స్వరక్క నరసింహమూర్తి రాజీనామా**
- **ఆమెతోపాటూ టీడీపీలో చేరిన మరో 30 కుటుంబాలు**
- **కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంఎస్ రాజు, తిప్పేస్వామి**



మడకశిర, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గంలో వైసీపీ క్రమక్రమంగా ఖాళీ అవుతోందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి మాయమాటలు విన్న మడకశిర ప్రజలు వైసీపీలో చేరార న్నారు. గత ఐదేళ్లపాటు ఎలాంటి అభివృద్ధికీ నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. తాజాగా మడకశిరలోని అమరాపురం జెడ్పీటీసీ స్వరక్క నరసింహమూర్తి వైసీపీకి రాజీనామా చేశారు. మడకశిరలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అమరాపురం జెడ్పీటీసీతో పాటు వైసీపీకి చెందిన మరో 30 కుటుంబాలు టీడీపీలోకి చేరి వైసీపీకి భారీ షాక్ ఇచ్చారు. ఈ సందర్భంగా టీడీపీలో చేరిన వారు మీడియాతో మాట్లాడుతూ వైసీపీలో ఉన్న ఐదేళ్లలో తమను నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేయలేకపోయామని వాపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 8నెలల్లోనే నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి తెలుగుదేశం పార్టీలో భవిష్యత్తు ఉంటుందని అర్థమైందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి మాట్లాడుతూ..జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రా నాశనం చేశాడని, తనను నమ్ముకున్న, తనను గెలిపించిన నాయకులు, కార్యకర్తలను విస్మరించాడని తెలిపారు. రానున్న కాలంలో వైసీపీ మొత్తం ఖాళీ అయిపోతుందని, వచ్చే ఎన్నికల సమయానికి ఒక్క సీటు కూడా వైసీపీ గెలిచే అవకాశం ఉండదని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ గణేష్, మడకశిర ఎస్సీ సెల్ అధ్యక్షులు జైకుమార్, మాజీ ఎంపీపీలు కృష్ణమూర్తి, రామిరెడ్డి, చంద్రప్ప, మైనార్టీ నాయకులు దాదు, ప్రసాద్, నాగరాజు, మాజీ సర్పంచ్ పాండు, పరమేశ్వరప్ప, మంజుతారక్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కమ్మవారిపల్లెలో పెళ్ళిసందడి



నల్లమాడ, (చైతన్యరథం): నల్లమడ మండలం కమ్మవారి పల్లికి చెందిన చల్లా జయరాం నాయుడు పుష్పావతి కుమారుడు చక్రధర్ వివాహా కార్యక్రమం గురువారం జరగనుండడంతో బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే వారి నివాసానికి విచ్చేసి వరుడు చక్రధర్‌ను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆశీర్వదించారు . వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించారు. అక్కడున్న గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

### రవీంద్రారెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నల్లమడ మండలం మీసాల వాండ్లపల్లి చెందిన రవీంద్రారెడ్డి మృతి చెందడంతో అయన అంత్యక్రియలకు పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. రవీంద్రారెడ్డి మృతి చెందారనే సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామానికి వెళ్ళిమృతుడు కుటుంబాన్ని పరామర్శించారు రవీంద్రరెడ్డి భౌతికాయానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న రవీంద్రారెడ్డి మృతితో తీవ్ర విషాదంలో ఉన్న ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారిని ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు మండల కన్వీనర్ మైలే శంకర్, సుధాకర రెడ్డి, గడ్డం రమణారెడ్డి, కేశవరెడ్డి వంకర కుంట సూర్యనారాయణ రెడ్డి ప్రసాద్ రెడ్డి, మధు, మహేష్, దొన్ని కోట రమణ, రెడ్డిపల్లి శ్రీరాములు, రమణారెడ్డి నారాయణస్వామి, రెడ్డిపల్లి నాయుడు తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాలపై మరింతగా ప్రచారం జరగాలి

**అధికారుల తీరుపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి**




పుట్టపర్తి, (చైతన్యరథం): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడంలో ప్రభుత్వ అధికారులు ప్రత్యేక దృష్టి సాధించడం లేదని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వ అధికారులపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. సత్య సాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్లో కలెక్టర్ చేతన్ అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వ 20 సూత్రాల కమిటీ రాష్ట్ర చైర్మన్ లంక దినకర్ అధ్యక్షతన జిల్లా అధికారులతో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని, వీటిని క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు సక్రమంగా అందే విధంగా స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రభుత్వ అధికారులు తీవ్రంగా విఫలమయ్యారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా కొత్తచెరువు మండల కేంద్రంలో ఎన్టీఆర్ కాలనీలో నివాసమున్న పేదలకు సరైన మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి త్రాగునీరు రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకుపోయారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని వీటికి శాశ్వత నివారణ కోసం అండర్ డ్రైనేజీ నిర్మాణమే పరిష్కార మార్గమని తెలిపారు. అదేవిధంగా పుట్టపర్తి మున్సిపాలిటీలో త్రాగునీటి శాశ్వత పరిష్కారానికి గత టిడిపి హయంలో 138 కోట్లతో మంజూరైన సమగ్ర త్రాగునీటి పథకాన్ని పునరుద్ధరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాలను రాష్ట్ర పండుగ నిర్వహించే అవకాశం ఉందని దేశ విదేశాల నుంచి పది లక్షల మంది భక్తులు పుట్టపర్తికి విచ్చేస్తారని ఎమ్మెల్యే గుర్తు చేశారు అందుకు తగిన ఏర్పాట్లు ప్రభుత్వం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు ఇప్పటినుంచే ఆయా శాఖల జిల్లా అధికారులు తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే కోరారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రాంతాన్ని అత్యంత సుందరీ కరణ నగరంగా తీర్చిదిద్దే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకొచ్చేలా జిల్లా అధికారులు తగిన నివేదికలు ఇవ్వాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు. టూరిజం సర్క్యూట్ లో భాగంగా ప్రసాద్ స్కీం కింద 6 కోట్లతో చత్రపతి నది సుందరీకరణ తోపాటు విద్యుత్ దీపా కలంకరణ చేపట్టే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు ఎమ్మెల్యే గుర్తు చేశారు .

# ఖైదీలకూ గంగాజల స్నానం



ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తూనే ఉన్నారు. ఇప్పటి వరకు 55 కోట్ల మందికి పైగా భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. కాగా కుంభమేళాలో పవిత్ర స్నానం చేయాలను కుంటున్న ఖైదీల కోసం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 75 జైళ్లలోని 90వేలకు పైగా ఖైదీలకు గంగా జలాలతో స్నానం చేసే అవకాశం కల్పిస్తామని అధికారులు వెల్లడించారు. ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమంలోని పవిత్ర జలాలను సేకరించి.. ఫిబ్రవరి 21న ఆయా జైళ్లకు తీసుకువెళతామని అధికారులు పేర్కొన్నారు. ఆయా కారాగారాల్లో ఉన్న నీటితో గంగా జలాలను కలుపుతామన్నారు. పవిత్ర స్నానాల అనంతరం పూజలు, ఇతర క్రతువులు చేసేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర జైళ్ల శాఖ మంత్రి దారాసింగ్ చౌహాన్ తెలిపారు. కార్యక్రమంలో తానుకూడా పాల్గొంటున్నట్టు వెల్లడించారు. కుంభమేళాలో పాల్గొనాలనుకునే ఖైదీలకోసం చరిత్రలో తొలిసారిగా ఇలాంటి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు.

జనవరి 13న మొదలైన మహా కుంభమేళా కార్యక్రమం ఫిబ్రవరి 26వరకు కొనసాగనున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26నాటికి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసిన భక్తుల సంఖ్య 60కోట్లు దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

తొలుత దీనికి 45 కోట్ల మంది మాత్రమే వస్తారని అంచనా వేయగా.. ఊహించని రీతిలో భక్తులు పోటెత్తారు. ఫిబ్రవరి 14 నాటికే 50కోట్ల మార్కును అధిగమించి.. తాజాగా 55కోట్ల మార్కు ను చేరుకుంది. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు రాగా.. మకర సంక్రాంతి రోజున 3.5 కోట్ల మంది, జనవరి 30న రెండు కోట్ల మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్టు యూపీ ప్రభుత్వం పేర్కొంది.

# అన్ని టికెట్లు ఎందుకు అమ్మారు

## ఢిల్లీ తొక్కిసలాట కేసులో కోర్టు ప్రశ్న




ఢిల్లీ: దేశ రాజధానిలోని రైల్వే స్టేషన్లో జరిగిన తొక్కిసలాట ఘటన నేపథ్యంలో కేంద్రం, భారత రైల్వేపై బుధవారం ఢిల్లీ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. పరిమితికి మించి టికెట్లను ఎందుకు విక్రయించారని ప్రశ్నించింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు నివారించేందుకు భద్రత చర్యలు, రైలు బోగీల్లో ప్రయాణికుల సంఖ్యను పరిమితం చేసే నిబంధనల అమలు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. "కోచ్‌లలో ప్రయాణికుల సంఖ్యను పరిమితం చేసేలా ఉన్న నిబంధనలను అమలు చేయడంలోనూ, టికెట్ లేకుండా ప్రవేశించే వ్యక్తులకు జరిమానా విధించేలా మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు. ఇలాంటి చిన్న విషయాలను సరిగా అమలు చేసివుంటే. ఈ పరిస్థితి వచ్చేదికాదుకదా. సరే.. రద్దీ సమయంలో పరిమితి కంటే ఎక్కువమందిని అనుమతించామనుకుందాం. మరి దానికి తగ్గట్టుగా సీటింగ్ సామర్థ్యాన్ని పెంచాలి కదా. ఆ విషయంలో నిర్లక్ష్యం జరిగినట్లు కనిపిస్తోంది. ప్రయాణికులకు జారీచేసిన టిక్కెట్ల సంఖ్య.. సీట్ల సంఖ్యను ఎందుకు మించిపోయింది?" అని ప్రశ్నించింది. రైల్వే తరపున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ఈ పరిస్థితికి సంబంధించి అన్ని అంశా లను రైల్వే బోర్డు పరిశీలిస్తుందని చెప్పారు. ఇక ఈ కేసులో తదుపరి విచారణ మార్చి 26న జరగనుంది..

కుంభమేళాకు ప్రయాణికులు పోటెత్తడంతో గతవారం న్యూఢిల్లీ రైల్వే స్టేషన్లో తొక్కిసలాట చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. 14వ నంబరు ప్లాట్ ఫాంపై ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ నిలిచి ఉండడంతో భక్తులు అక్కడకు చేరుకు న్నారు. స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు అదే సమ యంలో 12, 13, 14 నంబరు ప్లాట్‌ఫాంలపై ఉన్నారు. దీంతో ఒక్కసారిగా అక్కడ రద్దీ పెరిగి పోయి తొక్కిసలాట కు దారితీసింది. ఈ ఘటన లో 18 మంది మరణించగా.. అనేకమంది గాయపడ్డారు.

# ఒడ్డునపడిన సిద్ధరామయ్య

ముంబయి: మైసూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా) భూములవ్యవహారంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు భారీ ఉపశమనం లభించింది. భూముల కేటాయింపులో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటోన్న ఆయనకు వ్యతిరేకంగా ఆధారాలేవని లోకాయుక్త పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో సీఎంతో పాటు ఆయన సతీమణి పార్వతి,తదితరులకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాల్లేవని తేల్చిచెప్పారు.ఈ అంశంపై తుది నివేదికను హైకోర్టుకు సమ ర్పించనున్నట్లు సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణకు రాసిన లేఖలో పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో తొలి నలుగురు నిందితులపై వచ్చిన ఆరోపణలకు ఆధారాల్లేకపోవడంతో నిరూపితం కాలేదని తెలి పారు.ఈనివేదికపై అభ్యంతరాలు తెలిపేందుకు స్నేహమయికి వారంరోజులు గడువు ఇస్తున్నట్లులేఖలో పేర్కొన్నారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని స్పష్టంచేశారు.

ముడా భూముల వ్యవహారంలో సీఎం సిద్ధరామయ్యపై ఆరోపణలు రావడం కన్నడ రాజకీయాలను కుదిపేసింది. దీంతో ఈ కేసు తెరపైకి వచ్చి రాగానే రాష్ట్ర ప్రభుత్వం గతేడాది ఆగస్టులోనే లోకాయుక్త విచారణకు ఆదేశించింది. గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఫిర్యాదుదారులు టిజె అబ్రహం, స్నేహమ యి కృష్ణ పిటీషన్లపై విచారణ చేపట్టిన కోర్టు గత సెప్టెంబరులో నివేదిక ఇవ్వాల్సిందిగా పోలీసులకు ఆదేశించింది. ముఖ్యమంత్రి, ఆయన సతీమణి పార్వతి, బావమరిది మల్లికార్జునపై కేసులు నమోదు కావటం, లోకాయుక్త ఎస్పీ టిజె ఉదేశ్ నేతృత్వంలో విచారణ ప్రారంభమైంది. ముఖ్యమంత్రి ఏ1 నిందితుడిగా కేసు నమోదు కాగానే ఆయన భార్య తనకు ముడా ఇచ్చిన స్థలాలను వెనక్కి ఇచ్చేయడం, విచారణ కోసం గతేడాది నవంబరు 5న ముఖ్యమంత్రి మైసూరులోని లోకాయుక్త కార్యాలయంలో విచారణకు హాజరవటం వంటి పరిణామాలు చకచకా జరిగిపోయాయి. ఈ విచారణ ప్రక్రియలో ముఖ్యమంత్రిగానీ, ఆయన కుటుంబ సభ్యుల పాత్రగానీ లేదని పోలీసులు గుర్తించినట్లు సమాచారం.

## తప్పుడు ప్రచారాలు చేస్తే..

# భక్తుల విశ్వాసంతో ఆడుకున్నట్టే: యోగి

ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద గతనెల నుంచి భక్తులు మహాకుంభమేళా పుణ్యస్నానాలు చేస్తోన్న సంగతి తెలిసిందే.ఈ తరుణంలో ఓనివేదిక కలకలంసృష్టిస్తోంది.నది నీటిలో బ్యాక్టీరియా సాధారణం కంటే అధికంగా ఉందని,స్నానం చేయడానికి తగ్గప్రమాణాలకు అనుగుణంగా నీరులేదని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్‌బోర్డ్ వెల్లడించింది. దీనిని తాజాగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఖండించారు. నది నీళ్లు తాగేందుకూ అనుకూలంగా ఉన్నాయన్నారు.అలాగే పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన విమర్శలను తోసిపుచ్చారు.ఈమేరకు అసెంబ్లీలో మాట్లాడారు.



పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నివేదిక ఆధారంగా స్పందించిన జాతీయ హరిత ట్రిబ్యునల్.. మహాకుంభ్‌లో వివిధ ప్రాంతాల్లో అధికస్థాయుల్లో బ్యాక్టీరియా ఉందని పేర్కొంది. ప్రయాగ్‌రాజ్‌లో ప్రవహిస్తోన్ననదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తోన్న వారి సంఖ్య ఎక్కువకావడంతో బ్యాక్టీరియా పెరిగిందని తెలిపింది. దీనిపై యోగి స్పందిస్తూ.."సంగమం వద్ద నీరు తాగేందుకు అను కూలంగా ఉంది. సనాతన ధర్మం, గంగామాత, భారత్ గురించి తప్పుడు ప్రచారంచేస్తే.. 56కోట్ల మంది విశ్వాసంతో ఆడుకున్నట్టే"అని అన్నారు. యూపీ ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. ఇప్పటివరకు 56.25 కోట్లమంది పుణ్యస్నానాలు ఆచరించారు. మహా కుంభమేళాలో గతనెలలో జరిగిన తొక్కిసలాటలో 30మంది, ప్రయాగ్‌రాజ్ వెళ్లే భక్తుల రద్దీకారణంగా ఢిల్లీ రైల్వే స్టేషన్లో ఇటీవల జరిగిన తొక్కిసలాటలో 18మంది మరణించిన సంగతి తెలిసిందే. వీటిపై మమత విమర్శలుచేశారు. "ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంపై రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసం. తొలిరోజు నుంచి మహాకుంభ్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు.ఈతరుణంలో జరుగుతోన్న కార్యక్రమంలో భాగస్వాములుకావడం ఆనందంగా ఉంది. అందుకే తప్పుడు ప్రచారాలు పట్టించుకోకుండా ఈ ప్రపంచం, ఈ దేశం పాల్గొంటోంది" అని యోగి వెల్లడించారు. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద జనవరి 13న మహాకుంభ మేళా ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈనెల 26 వరకు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించాలని యూపీ ప్రభుత్వం నిర్ణయించింది. మహా కుంభమేళాకు 45 కోట్ల మంది వస్తారని యూపీ ప్రభుత్వం తొలుత అంచనా వేసింది. అయితే ఊహకందని రీతిలో ఇప్పటికే 56 కోట్ల మంది భక్తులు విచ్చేశారు. మరో 7 రోజులు మిగిలి ఉండడంతో భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉంది.



## యువ లిఫ్టర్ దుర్మరణం

రాజస్థాన్‌లోని బికనీర్‌లో మహిళా పవర్ లిఫ్టర్ యష్టికా ఆచార్య (17) మృతి చెందారు. జిమ్‌లో ప్రాక్టీస్ చేస్తుండగా.. ప్రమాదవశాత్తు 270 కిలోల రాడ్ మెడపై పడటంతో ఆమె ప్రాణాలు కోల్పోయినట్టు పోలీసులు వెల్లడించారు. హుటాహుటిన ఆమెను ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే ప్రాణాలు విడిచినట్టు వైద్యులు ధ్రువీకరించారని తెలిపారు. గతంలో జూనియర్ నేషనల్ గేమ్స్ స్వర్ణపతక విజేతగా నిలిచారు. యష్టిక మరణంతో విషాదం నెలకొంది. ఘటనలో ట్రైనర్‌కు సైతం స్వల్పంగా గాయాలైనట్టు పోలీసులు తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులు ఎవరూ ఇప్పటివరకు ఫిర్యాదు చేయలేదని.. శవపరీక్ష అనంతరం ఆమె భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్టు పోలీసులు వెల్లడించారు.

## అన్నదాతలకు గుడ్‌న్యూస్!



రైతులకు గుడ్‌న్యూస్. అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న పీఎం- కిసాన్ పథకం 19వ విడత నిధుల విడుదలకు తేదీ ఖరారైంది. ఫిబ్రవరి 24న రూ.2వేలు చొప్పున రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. బీహార్లోని భాగల్పూర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధుల్ని విడుదల చేయనున్నారు. 19వ విడతలో 9.7 కోట్లమంది రైతులకు ప్రయోజనం కలగనున్నట్లు అధికారులు వెల్లడించారు. పీఎం కిసాన్ నిధులు అందుకోవాలంటే అర్హులైన రైతులు ఎన్పీసీఐ, ఆధార్ అనుసంధానించిన బ్యాంకు ఖాతాను కలిగిఉండాలి. అలాగే, ఇ-కేవైసీ చేసి ఉండాలి. ఒకవేళ పీఎం కిసాన్ పథకానికి సంబంధించిన స్టేటస్ తెలుసుకోవాలన్నా, పీఎం కిసాన్ జాబితాలో మీ పేరు ఉందో, లేదో చూడాలన్నా హెచ్‌టీటీపీ.పీఎం కిసాన్.జీవోవీ.ఇన్‌లోకికి వెళ్లి చెక్ చేసుకోవచ్చు. ఆయా వివరాలు పొందడానికి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్/ ఆధార్ నంబర్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది.. పీఎం కిసాన్ మొబైల్ యాప్ కూడా అందుబాటులో ఉంది.

## యూట్యూబ్ ఛానెళ్ల ఆగడాలకు సుప్రీం కళ్లెం

ఢిల్లీ: యూట్యూబ్‌వంటి ఆన్‌లైన్ వేదికల నియంత్రణకు చట్టంలో శూన్యత నెలకొందని, దీన్ని యూట్యూబర్లు తమ ప్రయోజనం కోసం వాడుకుంటున్నారని సుప్రీంకోర్టు మంగళవారం అభిప్రాయపడింది. "యూట్యూబర్లు ఇష్టారాజ్యంగా నిర్వహించే కార్యక్రమాల్లో అన్నీ చెల్లుబాటవుతున్నాయి. దీనిపై తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఆ చర్యలు మేం తీసుకుంటాం" అని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్ల ధర్మాసనం పేర్కొంది.



భారతీయ కుటుంబ వ్యవస్థను కించపరచిన ప్రసిద్ధ పాడ్‌కాస్టర్ రణవీర్ అల్హాబాదియా కేసుప్రస్తావిస్తూ "మేం అతనికి నోటీసు జారీ చేశాం. దీనిపై చర్యతీసుకోవాలనుకుంటున్నాం. ఇది అత్యంత సున్నితమైన విషయం. దీన్ని నిర్లక్ష్యం చేయబోం" అని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఈ కేసు తదుపరి విచారణలో సహాయం అందించాలని కోర్టు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఆర్ వెంకటరమణిలను కోరారు. కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తే దీనిపై చర్యలు తీసుకోవాలనుకుంటున్నామని న్యాయమూర్తి అన్నారు. యూట్యూబ్ ఛానళ్ల నియంత్రణలో నెలకొన్న శూన్యత ఆందోళన కలిగించే విషయమని ఆయన అన్నారు. అంతకు ముందు కోర్టు పాడ్‌కాస్టర్ రణవీర్ అల్హాబాదియా చేసిన ఆక్షేపణీయ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ "అతని మనసులో మలిన భావనేదో ఉంది. దాన్నే యూట్యూబ్ షోలో బహిర్గతం చేశారు" అని వ్యాఖ్యానించింది.

# తమ్ముడు తమ్ముడే.. టారిఫ్‌లు టారిఫ్‌లే!

## ప్రధాని మోదీతో భేటీ చర్చను వెల్లడించిన ట్రంప్

టారిఫ్ విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని తాను మోదీతో వెల్లడించినట్టు ట్రంప్ పేర్కొన్నారు. వీరిద్దరి మధ్య ఇటీవల జరిగిన మీటింగ్‌లో టారిఫ్‌ల గురించి ఆసక్తికర చర్చ నడిచింది. ఈ విషయాన్ని స్వయంగా ట్రంపే నేడు వెల్లడించారు. బిలియనీర్ మిత్రుడు ఎలాన్ మస్క్‌తో కలిసి ఆయన నేడు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'మనం ఇక్కడ ఏం చేయబోతున్నాం.. పరస్పరం పన్నులు విధించుకోబోతున్నామని నేను ఇటీవల ప్రధానికి (మోదీకి) చెప్పాను. మీరు ఎంత ఛార్జి చేస్తే.. నేనూ అంతే విధిస్తానన్నాను. ఇంతలో ఆయన (మోదీ) ఏదో చెప్పబోయారు. వద్దు.. వద్దు నేను దానిని ఇష్టపడను. మీరు ఎంత చార్జి చేస్తే.. నేను అంతే విధిస్తాను" అని స్పష్టంగా చెప్పానంటూ ట్రంప్ వెల్లడించారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే వాటిపై అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ కూడా ఉంది. ముఖ్యంగా ఆటోమొబైల్ రంగంలో ఇది స్పష్టంగా కనిపిస్తుంది. అమెరికానుంచి దిగుమతి అయ్యే కార్లపై దాదాపు 100శాతం సుంకాలను విధిస్తుంది. తాజాగా సమావేశంలో ట్రంప్ పక్కనే కూర్చొన్న మస్క్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. "అవును. ఆటో దిగుమతులపై 100శాతం పన్ను విధిస్తుంది" అని ట్రంప్ వ్యాఖ్యలను సమర్థించారు.



దీనికి మరోసారి ట్రంప్ స్పందిస్తూ.. "అవి చాలా చిన్నవి.. వాటిని మించిన సుంకాలు విధిస్తుంది. ఇతరులు కూడా అంతే. నేను 25 శాతం పన్నులు విధిస్తే.. అబ్బో అంత భయంకరంగానా అని అంటారు.. అందుకే నేను ఆ మాట ఇక అనను. వారెంత విధిస్తే.. మనమూ అంతే ఛార్జి చేస్తాం. నాతో ఎవరూ వాదించలేరు. అప్పుడే వారు సుంకాలను నిలిపేస్తారు." అని వివరించారు. పన్ను విషయంలో భారత్‌ను ట్రంప్ తప్పుపట్టడం ఇదే తొలిసారి కాదు. తన తొలి విడత పాలన సమయంలో కూడా ఇండియన్ టారిఫ్ కింగ్ అని వ్యాఖ్యానించేవారు. ఈ సందర్భంగా భారత్ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య పెంచేందుకు అమెరికా డబ్బులు ఇవ్వడంపై కూడా ట్రంప్ స్పందించారు. న్యూఢిల్లీ వద్ద చాలా సొమ్ము ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక పన్నులు వసూలు చేస్తున్న దేశాల్లో అది ఒకటిగా అభివర్ణించారు. తనకు భారత ప్రజలు, ఆ దేశ ప్రధానిపట్ల చాలా గౌరవం ఉందన్నారు. కానీ, వారి ఓటర్ల సంఖ్యను పెంచేందుకు 21 మిలియన్ డాలర్లు ఇవ్వాలా? మరి మన దేశంలో ఓటర్ల పరిస్థితి ఎలా ఉందని ట్రంప్ ప్రశ్నించారు.

ప్రధాని మోదీ ఇటీవల వాషింగ్టన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా భారత్- అమెరికా వాణిజ్యాన్ని 2030నాటికి 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. దీంతోపాటు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొనేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు.

# పాక్ ఉగ్రవాదానికి మేం బాధితులం: భారత్

అంతర్జాతీయ వేదికలపై ప్రతిసారీ భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం పాకిస్థాన్‌కు ఓ దురలవాటు. దాయాది దేశం తోకముడిచేలా చెంపచెళ్లుమనిపించే సమాధానం మనం ఇస్తున్నా దాని బుద్ధి మారడం లేదు. తాజాగా మరోసారి పాక్ చేసిన ఆరోపణలను భారత్ ఖండించింది. ఆ దేశం ఎగదోస్తున్న ఉగ్రవాదానికి తాము బాధితులమని వెల్లడించింది. జైషే మహమ్మద్ వంటి సంస్థలను ప్రోత్సహించే పాక్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పడం అత్యంత హాస్యాస్పదమని ఆగ్రహం వ్యక్తంచేసింది



చైనా అధ్యక్షతన జరిగిన భద్రతా మండలి సమావేశంలో జమ్మూకశ్మీర్‌ను ఉద్దేశించి పాక్ విదేశాంగ మంత్రి మహమ్మద్ ఇషక్ దార్ వ్యాఖ్యలు చేశారు. ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీస్ వాటికి దీటుగా బదులిచ్చారు. "ఐరాస ఉగ్రవాద సంస్థల జాబితాలో ఉన్న 20 సంస్థలను పాక్ పెంచి పోషిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. అలాంటి దేశం ఉగ్రవాద వ్యతిరేక పోరులో ముందువరుసలో ఉందని చెప్పుకోవడం హాస్యాస్పదం. ఈ దేశ ఉగ్ర కార్యకలాపాలకు మేం బాధితులం. అమాయక పౌరులపై జరిగే ఉగ్రవాద చర్యలకు ఎలాంటి సమర్థన ఉండదు. ఉగ్రవాదుల్లో మంచి, చెడు అని తేడా ఉండదు. ఇక ఇలాంటి మాటలతో మండలి సమయాన్ని వృథా చేయొద్దు" అని పాక్ మంత్రికి హితవు పలికారు.

జమ్మూకశ్మీర్ ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగమేనని తేల్చిచెప్పారు. కొన్నినెలల క్రితం జమ్మూకశ్మీర్ నిర్వహించిన ఎన్నికలు, కొత్త ప్రభుత్వం ఏర్పడటం గురించి ప్రస్తావించారు. "కశ్మీర్ ప్రజల ఎంపిక చాలా స్పష్టంగా ఉంది. పాకిస్థాన్ మాదిరిగా కాకుండా అక్కడ ప్రజాస్వామ్యం బలంగా ఉంది" అని సోదాహరణంగా పాక్‌కు మొట్టికాయలు వేశారు.

కశ్మీర్ అంశానికి సంబంధించి పాకిస్థాన్ తన మొండి వాదనను వినిపిస్తూనే ఉంది. కశ్మీరీలు తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగించుకునేందుకు వీలుగా ఐరాస భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలుచేయాలని కోరింది. కాశ్మీర్‌లో ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతించాలని కోరుతూ చేసిన ఓ తీర్మానాన్ని పాక్ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది. అయితే, కశ్మీర్‌కు మద్దతుగా పాకిస్థాన్ తీర్మానం చేయడం ఇదే మొదటిసారి కాదు.

ఈ తీర్మానం సందర్భంగా కశ్మీర్ వ్యవహారాల మంత్రి ఇంజనీర్ అమీర్ ముకమ్ మాట్లాడుతూ.. కశ్మీరీ ప్రజల హక్కుల కోసం పాకిస్థాన్ నైతిక, రాజకీయ, దౌత్యపరమైన మద్దతు ఇస్తుందన్నారు. మానవ హక్కుల పరిస్థితులను మెరుగుపరచాలని, నిర్బంధించిన నేతలను విడుదల చేయడంతో పాటు అణచివేత ధోరణిని విడనాడాలని భారత్‌ను కోరుతున్నట్టు తీర్మానంలో పేర్కొన్నారు.

# హసీనాను బంగ్లాకు రప్పిస్తాం: యూనస్



బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ ఓ ఉగ్రవాది అంటూ ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఘాటు విమర్శలు చేసిన విషయం తెలిసిందే. హసీనా వ్యాఖ్యలపై ఢాకా ప్రభుత్వం స్పందించింది. భారతదేశంలో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధానిని తమ దేశంలోకి రప్పించడమే తమ అత్యంత ప్రాధాన్యమైన లక్ష్యమని యూనస్ ప్రెస్ సెక్రటరీ షఫీకుల్ ఆలం పేర్కొన్నారు. హసీనాను న్యాయస్థానముందు నిలబెట్టాల్సివున్నందున ఆమెను తమకు అప్పగించాలని భారత్‌ను కోరుతున్నామని తెలిపారు. ఇందుకోసం ప్రయత్నాలను మరింత ముమ్మరం చేస్తామన్నారు. బంగ్లాదేశ్లోని హసీనా అవామీలీగ్ పార్టీని రాజకీయాల్లో కొనసాగించాలా? వద్దా? అనే విషయాన్ని దేశ ప్రజలు, రాజకీయ పార్టీలు నిర్ణయిస్తాయన్నారు. అయితే ఆమె అధికారంలో ఉన్న సమయంలో జరిగిన హత్యలు, అదృశ్యాలు, ఇతర నేరాలకు పాల్పడినవారు తప్పకుండా శిక్ష అనుభవించి తీరుతారని అన్నారు. హసీనా దేశ ప్రధానిగా ఉన్న సమయంలో అధికారం చేజారకూడదనే ఉద్దేశంతో నిరసనకారులను హత్య చేసిననట్టు, దాడులు జరిపినట్టు ఐక్యరాజ్యసమితి పేర్కొన్న నివేదికలను ఆయన ఉదహరించారు. హసీనా ప్రభుత్వం సృష్టించిన విధ్వంసాన్ని మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన నేరాలని యూఎన్ అభివర్ణించిందని తెలిపారు. కాగా ఈ విషయంపై భారత్ నుంచి ఎటువంటి స్పందన లేదు..

# వరుసపెట్టి కాల్చేశాడు!



పాకిస్థాన్‌లో దారుణం చోటుచేసుకుంది. ఓ దుండగుడు పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన ఏడుగురిని వరుసగా నిలబెట్టి కాల్చి చంపాడు. బలూచిస్థాన్‌లోని రక్నీలో ఈ ఘటన చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన 45మంది బస్సులో ప్రయాణిస్తున్నారు. ఆ సమయంలో ఓ దుండగుడు బస్సు ఆపి టైర్లలోని గాలి తీసేశాడు. వాహనంలోకి ప్రవేశించి.. అందరినీ గుర్తింపుకార్డులు చూపించాలని డిమాండ్ చేశాడు. అనంతరం ఏడుగురుని బస్సు నుంచి కిందికి దింపి.. వరుసగా నిలబెట్టి కాల్చి చంపేశాడు. ఈ దాడిని తామే చేసినట్టు ఇప్పటివరకు ఏ సంస్థా పకటించలేదని అక్కడి సీనియర్ ప్రభుత్వాధికారి తెలిపారు. ఇక, ఇటీవల పాక్ సైన్యంపై బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎన్ఏ) భారీ ఆత్మహుతి దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఆరుగురు సైనికులు మరణించారని ఇస్లామాబాద్ పేర్కొనగా.. 47మందిని మట్టుబెట్టామని బలోచిస్థాన్ ప్రకటించుకుంది.

# ట్రంప్ చుట్టూ తప్పుడు కంప

### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ విమర్శలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తప్పుడు సమాచారమనే బుడగలో చిక్కుకున్నారని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ విమర్శించారు. అలాగే తనను అధ్యక్ష పదవి నుంచి దింపేయాలనుకునే ప్రయత్నం విఫలమవుతుందని వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడిగా జెలెన్ స్కీ ప్రజామోదం తగ్గిపోతోందని ట్రంప్ వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఈ స్పందన వచ్చింది.



"ఎవరైనా నా స్థానాన్ని భర్తీ చేయాలనుకుంటే ఆ ప్రయత్నం విఫలమవుతుంది. నా ప్రజామోద రేటింగ్ నాలుగు శాతంగా ఉందనేది రష్యానుంచి వచ్చిన తప్పుడు సమాచారం. అందులో ట్రంప్ ఇరుక్కుపోయారు" అని టీవీలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఉక్రెయిన్ గురించి ట్రంప్ బృందం వాస్తవాలను తెలుసుకోవాలని, రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను తన దేశంలో ఏ ఒక్కరూ విశ్వసించరని అన్నారు. రష్యా ఇచ్చే రాయితీలను తన ప్రజలు అంగీకరించరని స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు మంగళవారం అమెరికా- రష్యా మధ్య చర్చలు మొదలైన సంగతి తెలిసిందే. అందుకు సౌదీ అరేబియా వేదికైంది. ఉక్రెయిన్ భాగస్వామ్యం లేకుండా ఆ రెండు దేశాల విదేశాంగ మంత్రులు తొలివిడత సమాలోచనలు జరిపారు. ఒక ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు నిర్ణయించారు. అమెరికా పశ్చిమాసియా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్, జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్జ్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. రష్యా తరపున క్రెమ్లిన్ ప్రతినిధి యూరీ ఉషకొవ్ కూడా హాజరయ్యారు. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిల్ సల్మాన్ దీనిలో కీలకపాత్ర పోషించారు. తమ భాగస్వామ్యం లేకుండా తమ గురించి జరుగుతోన్న చర్చల్లో భాగంగా చేసుకునే ఒప్పందాలను తాము అంగీకరించబోమని ఇదివరకే ఉక్రెయిన్ అధ్యక్షుడు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్ స్పందన వచ్చింది. జెలెన్ స్కీ నేతృత్వంలో ఉక్రెయిన్ అతి పెద్ద విధ్వంస ప్రదేశంగా మారిపోయిందని మండిపడ్డారు. అసలు ఆ దేశంలో ఎన్నికలు నిర్వహించాలని.. జెలెన్ స్కీకి కేవలం 4శాతం మాత్రమే ప్రజామద్దతు ఉందని ఘాటుగా వ్యాఖ్యానించారు. రష్యాతో యుద్ధానికి ఉక్రెయినే అసలు కారణమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మండిపడ్డారు. దండయాత్ర మొదలుకాకముందే రష్యాతో ఒప్పందం చేసుకొని ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు.

ఉక్రెయిన్‌ను పక్కన పెట్టారన్న ప్రచారాన్ని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కొట్టిపారేశారు. దానితో సంప్రదింపులు జరుపుతామన్నారు. "ఎవరినీ పక్కన పెట్టం. ఉక్రెయిన్‌తోపాటు మా ఐరోపా భాగస్వాములు, ఇతరులతోనూ చర్చలు జరుపుతాము" అని పేర్కొన్నారు.

# ఫిలిప్పీన్స్‌ను భయపెట్టిన చైనా!

ఫిలిప్పీన్స్‌కు చెందిన ఓ విమానం సమీపంలోకి చైనా నేవీకి చెందిన హెలికాప్టర్ వచ్చింది. ఒక దశలో రెండూ ఢీకొంటాయని భయపడాల్సిన స్థితి నెలకొంది. ఈ ఘటన స్కార్‌బోర్గ్ షోల్ సమీపంలో చోటుచేసుకొంది. వాస్తవానికి ఫిలిప్పీన్స్ ఎక్స్‌క్లూజివ్ జోన్‌లో ఉన్న ఈ ప్రదేశం తమదేనని చైనా 2012నుంచి తమ అధీనంలో ఉంచుకొంది. తాజాగా ఫిలిప్పీన్స్ బ్యూరో ఆఫ్ ఫిషరీస్‌కు చెందిన సెస్నా కారవాన్ శ్రేణి సింగిల్ ఇంజిన్ విమానం అసోసియేటెడ్ ప్రెస్ రిపోర్టర్‌ను తీసుకొని మంగళవారం ఈ మార్గంలో ప్రయాణమైంది. హఠాత్తుగా వీరిని చైనా నేవీకి చెందిన హెలికాప్టర్ వెంబడించడం మొదలు పెట్టింది. దాదాపు 30 నిమిషాలపాటు ఇది నడిచింది. ఈ క్రమంలో ఫిలిప్పీన్స్ విమానం పైలెట్, చైనా హెలికాప్టర్ పైలట్‌ను ఓ దశలో హెచ్చరించాడు. "మీరు మరీ సమీపంలోకి వస్తున్నారు. అది అత్యంత ప్రమాదకరం. మా విమానంలోని ప్రయాణికులు, సిబ్బందికి ప్రాణాంతకం" అని పేర్కొన్నారు. తమ సముద్ర జలాలకు సమీపంలోకి వచ్చిన విదేశీ విమానాలను వేదించడం చైనాకు కొత్తేమీ కాదు. గతవారం ఆస్ట్రేలియాకు చెందిన పీ-8 విమానం దక్షిణ చైనా సముద్రంపై నుంచి ప్రయాణించింది. అప్పుడు చైనాకు చెందిన ఫైటర్ జెట్లు దానిని వెంబడించి.. సుమారు 100 అడుగులు దగ్గరకు వచ్చాయి. అనంతరం నిప్పులు విరజిమ్మాయి. ఒకవేళ పొరబాటున ప్లేయర్లు పీ-8 ఇంజిన్‌లోకి వెళితే పెనుప్రమాదం జరిగేది. దాదాపు 13 లక్షల చదరపు మైళ్ల విస్తీర్ణంలోని దక్షిణ చైనా సముద్రం మొత్తం తనదేనని బీజింగ్ ఎప్పటినుంచో వాదిస్తోంది. తన ప్రధాన భూభాగం నుంచి కొన్ని వందల కిలోమీటర్ల దూరంలోని దీవులను చైనా వదలడం లేదు. దీంతో ఫిలిప్పీన్స్, మలేసియా, తైవాన్, బ్రూనై, వియత్నాంతో వివాదాలు జరుగుతున్నాయి.




ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ

## పాక్ గడ్డపై ఎగిరిన భారత జెండా!

పాకిస్థాన్ గడ్డపై ఎట్టకేలకు భారత మువ్వెన్నల పతాకం రెపరెపలాడింది. కరాచీ స్టేడియం వేదికగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఘనంగా ప్రారంభమైంది. ఆతిథ్య పాకిస్థాన్, న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్ సందర్భంగా కరాచీ స్టేడియం పైకప్పుపై ఈ టోర్నీలో బరిలోకి దిగిన 8 దేశాల జెండాలను ఎగరవేసారు.

అయితే రెండు రోజుల క్రితం జెండా వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. కరాచీ, లాహోర్ మైదానాల్లో భారత్ జెండాను పీసీబీ ఎగరవేయలేదు. మిగతా ఏడు జట్ల జెండాలను ఎగరవేసింది. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ ఘటనపై భారత అభిమానులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. పీసీబీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పాకిస్థాన్ తన నీచ బుద్ధిని బయటపెట్టుకుందని మండిపడ్డారు.

### పాక్ నీచ బుద్ధి..

ఈ టోర్నీ కోసం భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటించకపోవడంతోనే పీసీబీ జెండాను ఎగరవేయలేదని ఆ దేశ నెటిజన్లు, జర్నలిస్ట్‌లు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పీసీబీ కూడా స్పందించింది. 'ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు ఆడేందుకు పాకిస్థాన్‌కు భారత్ రావట్లేదు. కరాచీ, రావల్పిండి, లాహోర్ స్టేడియాల్లో మ్యాచ్‌లు ఆడుతున్న జట్ల జెండాలను మాత్రమే ఎగరవేశాం.

భారత్ తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. బంగ్లాదేశ్ కూడా ఇంకా పాకిస్థాన్‌కు రాలేదు. ఆ జట్టు తమ తొలి మ్యాచ్‌ను భారత్‌తో ఆడనుంది. కాబట్టి భారత్, బంగ్లాదేశ్ జెండాలను ఇంకా ఎగరవేయలేదు. పాకిస్థాన్‌కు వచ్చిన మిగతా జట్ల జాతీయ పతకాలను మాత్రమే ఎగరవేసాం. ఈ జెండాల గురించి పీసీబీ అధికారికంగా స్పందించాల్సిన అవసరం లేదు.'అని ఆ బోర్డు వర్గాలు మీడియాకు తెలిపాయి.

### ఎట్టకేలకు ఎగిరిన భారత జెండా..

ఈ వ్యవహారంపై బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేసింది. టోర్నీలో భాగమయ్యే అన్ని దేశాల జెండాలను ఎగరవేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా భారత జెండా ఎగరవేయాలని పేర్కొన్నారు. ఇక తొలి మ్యాచ్ సందర్భంగా భారత జెండాను ఎగరవేసి ఈ వివాదానికి పీసీబీ ముగింపు పలికింది. ప్రస్తుతం కరాచీ స్టేడియం ఎగురుతున్న భారత జెండా వీడియో, ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

ఆటగాళ్ల భద్రతను కారణంగా చూపిస్తూ పాకిస్థాన్‌లో పర్యటించేందుకు బీసీసీఐ అభ్యంతరం చెప్పిన విషయం తెలిసిందే. దాంతో ఈ టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేలా పీసీబీని ఐసీసీ ఒప్పించింది. ఇందుకుగానూ బీసీసీఐ-పీసీబీల మధ్య ఓ ఒప్పందం జరిగింది. భారత్ వేదికగా జరిగే ఐసీసీ టోర్నీల్లోనూ తమ మ్యాచ్‌లను తటస్థ వేదికగా నిర్వహించాలని పీసీబీ కోరగా.. అందుకు బీసీసీఐ అంగీకరించింది.



# పాక్‌పై కివీస్ ఘన విజయం!




ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని పాకిస్థాన్ ఓటమితో ప్రారంభించింది. న్యూజిలాండ్‌తో బుధవారం జరిగిన ఆరంభ మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన పాకిస్థాన్ 60 పరుగులు భారీ తేడాతో ఓటమిపాలైంది. దాదాపు 29 ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న పాకిస్థాన్.. అనూహ్య ఓటమితో తమ అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లకు 330 పరుగుల భారీ స్కోర్ చేసింది. విల్ యంగ్(113 బంతుల్లో 12 ఫోర్లు, సిక్స్‌తో 107), టామ్ లాథమ్(104 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 118 నాటౌట్) సెంచరీలతో చెలరేగారు. గ్లేన్ ఫిలిప్స్((39 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 61) విధ్వంసకర హాఫ్ సెంచరీతో రాణించాడు. పాకిస్థాన్ బౌలర్లలో నసీమ్ షా(2/63), హ్యారీస్ రౌఫ్(2/80) రెండేసి వికెట్లు తీయగా.. అబ్రర్ అహ్మద్ ఓ వికెట్ పడగొట్టాడు.

### సెమీస్ ఆశలు సంక్లిష్టం..

అనంతరం పాకిస్థాన్ 47.2 ఓవర్లలో 260 పరుగులకు కుప్పకూలి ఓటమిపాలైంది. కుష్దిల్ షా(49 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 69 ), బాబర్ ఆజామ్(90 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 64) హాఫ్ సెంచరీలతో రాణించగా.. సల్మాన్ అఘా(28 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 42) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. న్యూజిలాండ్ బౌలర్లలో విల్ రూర్కీ(3/47), మిచెల్ సాంట్నర్(3/66) మూడేసి వికెట్లు తీయగా.. మ్యాట్ హెన్రీ(2/25) రెండు వికెట్లు పడగొట్టాడు. నాథన్ స్మిత్, మైకేల్ బ్రేస్‌వెల్ తలో వికెట్ తీసారు. ఈ ఘోర పరాజయం పాకిస్థాన్ సెమీస్ అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. న్యూజిలాండ్ చేతిలో పాకిస్థాన్‌కు ఇది వరుసగా మూడో పరాజయం.

పాక్ బ్యాటర్లలో సౌద్ షకీల్(4), మహమ్మద్ రిజ్వాన్(3), ఫకార్ జమాన్(24), తయ్యబ్ తహీర్(1), షాహిన్ షా అఫ్రిది(14) తీవ్రంగా నిరాశపర్చారు. బాబర్ ఆజామ్ జిడ్డు బ్యాటింగ్‌తో పాకిస్థాన్ విజయవకాశాలను దెబ్బతీసాడు. క్రీజులో సెట్ అయిన తర్వాత కూడా బాబర్ ఆజామ్ దూకుడుగా ఆడే ప్రయత్నం చేయలేదు. ఆచితూచి ఆడిన అతను 81 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. ఆ తర్వాతే వేగంగా ఆడే ప్రయత్నం చేసి ఔటయ్యాడు.

బాబర్ జిడ్డూ బ్యాటింగ్‌తో మరో ఎండ్‌లో దూకుడుగా ఆడబోయి రిజ్వాన్, ఫకార్ జమాన్, సల్మాన్ అఘా వికెట్లు పారేసుకున్నారు. బాబర్ ఆజామ్ దూకుడుగా ఆడకున్నా కనీసం 100 స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేసినా ఫలితం మరోలా ఉండేది. కానీ పేలవ ఫామ్‌తో సతమతమవుతున్న బాబర్ ఆజామ్.. హాఫ్ సెంచరీ నమోదు చేయాలనే లక్ష్యంతోనే బ్యాటింగ్ చేసినట్లు కనిపించింది.

వరల్డ్ నెం.1 బ్యాటర్‌గా శుభ్‌మన్ గిల్..

# భారత్‌తో మ్యాచ్‌కు ముందు పాకిస్థాన్‌కు గట్టి దెబ్బ!




ఛాంపియన్స్ ట్రోఫీ ముందు టీమిండియా యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ తాజా ర్యాంకింగ్స్ లో దూసుకెళ్లాడు. వన్డేల్లో వరల్డ్ నెం.1 బ్యాటర్ గా అవతరించాడు. పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజమ్ ను వెనక్కినెట్టి ఈ మార్క్ టచ్ చేశాడు. ఇంగ్లాండ్ పై జరిగిన మూడు మ్యాచుల సిరీస్ లో సన్సేషనల్ పెర్ఫామెన్స్ చేసి ఈ ఘనత సాధించాడు. ఇంగ్లాండ్ పై అతడు ఓ సెంచరీ, రెండు అర్ధ శతకాలు బాదాడు. మొత్తంగా 86.99 సగటుతో 259 పరుగులు చేశాడు.

గత వారం ర్యాంకింగ్స్ లో బాబార్ ఆజామ్ కు కేవలం 5 పాయింట్ల దూరంలో ఉన్నాడు శుభ్‌మన్ గిల్. అయితే తాజాగా బాబర్ 13 పాయింట్లు కిందకు పడిపోగా, గిల్ 15 పాయింట్లు ఎగబాకాడు. దీంతో బాబర్ 776 పాయింట్లతో రెండో స్థానంలో నిలవగా.. గిల్ 769 పాయింట్ల అగ్రస్థానాన్ని సంపాదించుకున్నాడు. ఇక టాప్ -10లో మొత్తంగా గిల్‌తో పాటు మరో ముగ్గురు టీమిండియా క్రికెటర్లు కూడా నిలిచారు. కెప్టెన్ రోహిత్ శర్మ 761 పాయింట్లో మూడో ర్యాంకును దక్కించుకున్నాడు. విరాట్ కోహ్లీ 727 పాయింట్లతో ఆరో స్థానంలో నిలవగా.. శ్రేయస్ 679 పాయింట్లతో 9వ ర్యాంకులో నిలిచాడు.

### రెండో సారి..

వన్డేల్లో గిల్ నెం.1 బ్యాటర్‌గా నిలవడం ఇది రెండో సారి కావడం విశేషం. అంతకుముందు 2023లోనూ వన్డే వరల్డ్ కప్ సమయంలోనూ బాబర్‌ను అధిగమించి గిల్ అగ్రస్థానానికి చేరుకున్నాడు.

### టాప్-4లో కుల్‌దీప్ యాదవ్..

బౌలర్ల విభాగంలో శ్రీలంక ప్లేయర్ మహీశ్ తీక్షణ అఫ్గానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్‌ను దాటి అగ్రస్థానానికి చేరుకున్నాడు. బెర్నార్డ్ స్కోల్జ్ (నమీబియా) మూడో ర్యాంకు దక్కించుకోగా.. కుల్‌దీప్ యాదవ్ (టీమిండియా) నాలుగో స్థానంలో నిలిచాడు.

ట్రైనర్ నిర్లక్ష్యం..

# 17 ఏళ్ల వెయిట్ లిఫ్టర్ మృతి!

ట్రైనర్ నిర్లక్ష్యం కారణంగా ఓ యువ మహిళా వెయిట్ లిఫ్టర్ మృతి చెందింది. ఈ అనూహ్య ఘటన రాజస్థాన్‌లోని బికనీర్‌లో చోటు చేసుకుంది. ఈ సంఘటన యావత్ క్రీడా లోకాన్ని కలవరపాటుకు గురి చేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. బికనీర్‌కు చెందిన యష్తికా ఆచార్య అనే 17 ఎళ్ల అమ్మాయి.. వెయిట్ లిఫ్టర్‌గా కెరీర్‌ను ఎంచుకుంది. జూనియర్ నేషనల్ గేమ్స్‌లో గోల్డ్ మెడల్ సాధించి భవిష్యత్తుపై ఎన్నో ఆశలు రేపింది. విశ్వక్రీడల్లో భారత్‌కు ప్రాతినిథ్యం వహించి పతకాలు సాధించాలని కలలు కన్నది.

ఆమె ప్రతిభను చూసిన జనాలు కూడా గొప్ప వెయిట్ లిఫ్టర్ అవుతుందని



భావించారు. కానీ ట్రైనర్ నిర్లక్ష్యం ఆమె ప్రాణాలను బలిగొన్నది. భారత స్టార్ వెయిట్ లిఫ్టర్‌గా ఎదగాలనుకున్న ఆ టీనేజర్ ప్రయాణం మధ్యలోనే ఆగిపోయింది. యష్తికా జిమ్‌లో ప్రాక్టీస్ చేస్తూ ట్రైనర్ నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోయింది. రోజువారి ప్రాక్టీస్‌లో భాగంగా 270 కిలోల బరువు ఎత్తే ప్రయత్నంలో బ్యాలెన్స్ కోల్పోవడంతో స్క్వాట్ రాడ్ జారి ఆమె మెడపై పడింది. దాంతో ఆమె విరిగి ప్రాణాలను కోల్పోయింది. ఆమె వెనకాలే ట్రైనర్, పక్కనే ఇతర లిఫ్టర్లు ఉన్నా కూడా ఏం చేయలేకపోయారు.

ఈ వీడియోను చూసిన నెటిజన్లు సదరు ట్రైనర్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. యష్తికా మరణానికి అతనే కారణమని మండిపడుతున్నారు. యష్తికా అకాల మరణంపై క్రీడా ప్రముఖులు విచారం వ్యక్తం చేస్తున్నారు. అనుభవం, నైపుణ్యం కలిగిన ట్రైనర్ల వద్దే శిక్షణ తీసుకోవాలని సూచిస్తున్నారు.

## బ్లో అప్




# తెరపైకి విశ్వనాథ్ కథ



తెలుగు సినిమా చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసుకున్నారు కళా తపస్వి, దిగ్గజ దర్శకుడు కె.విశ్వనాథ్. కళలకు, విలువలకు పెద్దపీట వేసి గొప్ప చిత్రాలను రూపొందించారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, తన సినిమాల రూపంలో ఎప్పటికీ జీవించే ఉంటారు. ఇప్పుడు ఆయన జీవితాన్ని తెరపై చూపనున్నారు. జనార్ధన మహర్షి దర్శకత్వంలో 'విశ్వదర్శనం' పేరిట దీన్ని ప్రేక్షకులకు అందించనున్నారు.

ఈ 'విశ్వదర్శనం'లో ఇండస్ట్రీలోని ప్రముఖులంతా కె విశ్వనాథ్ తమకున్న అనుబంధాన్ని వివరించనున్నారు. ఆయన కుటుంబసభ్యులతో పాటు, నటీనటులు ఆయన గొప్పతనాన్ని ప్రేక్షకులకు మరోసారి గుర్తుచేయనున్నారు. నేడు విశ్వనాథ్ జయంతి సందర్భంగా దీని ప్రోమోను విడుదల చేశారు. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫాం వేదికగా ఇది రిలీజ్ కానున్నట్టు నిర్మాణసంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెలిపింది. 'వెండి'తెర చెప్పిన 'బంగారు' దర్శకుడి కథ.. అంటూ దీన్ని ప్రకటించింది.

# సూర్యతో చందూ ప్రాజెక్టు!?



లేటెస్ట్‌గా టాలీవుడ్‌లో హిట్ మార్క్ అందుకున్న చిత్రాల్లో నాగ చైతన్య, సాయిపల్లవి జోడీగా దర్శకుడు చందూ మొండేటి తెరకెక్కించిన భారీ చిత్రం "తండేల్" ఒకటి. అయితే ఈ చిత్రం సక్సెస్ తర్వాత తననుంచి మరిన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టులు తాను చేస్తుండగా ఈ సినిమాలలో కోలీవుడ్ స్టార్ నటుడు సూర్యతో కూడా ఓ సినిమా ఉన్నట్టుగా తెలిపాడు. అయితే ఈ సినిమాపై ఇంట్రెస్టింగ్ టాక్ ఇపుడు వినిపిస్తుంది. దీని ప్రకారం చందూ మొండేటి సూర్య కోసం ఒక లార్జర్ దేన్ లైఫ్ సినిమాని ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. భారీ బడ్జెట్‌తో సినిమాని ప్లాన్ చేస్తున్నారట. అలాగే నిర్మాత అల్లు అరవింద్ దగ్గర ఆల్రెడీ సూర్య డేట్స్ ఉన్న సంగతి తెలిసిందే. వీరి కలయికలో ఈ ప్రాజెక్ట్ ఉంటుందని టాక్. మరి ఈ క్రేజీ కాంబినేషన్‌పై మరిన్ని డీటెయిల్స్ రావాల్సి ఉన్నాయి.

# సుడల్.. ది వోర్టెక్స్ -2

2022లో విడుదలైన తమిళ వెబ్ సిరీస్ 'సుడల్: ది వోర్టెక్స్'. కాథిర్, ఐశ్వర్యా రాజేశ్, ఆర్ పార్తిబన్, హరీశ్ ఉత్తమన్, శ్రియారెడ్డి కీలకపాత్రల్లో రూపొందిన ఈ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్‌ను 'పుష్కర్–గాయత్రి' క్రియేట్ చేయగా, బ్రహ్మజి అనుచరణ్ మురుగేయాన్ దర్శకత్వం వహించారు. దీనికి కొనసాగింపుగా 'సుడల్: ది వోర్టెక్స్ 2' సిద్ధమైంది. ఫిబ్రవరి 28నుంచి ఇది అమెజాన్ ప్రైమ్ వేదికగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ సిరీస్ ట్రైలర్‌ను నాగచైతన్య విడుదల చేశారు. టీముకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.



# నో వర్రీ.. వెరీ హ్యాపీ



వివాహం తర్వాత ఇండస్ట్రీకి దూరంగా ఉండటంపై మహేశ్‌బాబు మరదలు, నటి శిల్పాశిరోద్కర్ స్పందించారు. తన తల్లి నిర్ణయం ప్రకారమే తాను వైవాహిక బంధంలోకి అడుగుపెట్టానని తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

"కెరీర్‌పరంగా రాణిస్తోన్న తరుణంలోనే వివాహబంధంలోకి అడుగుపెట్టా. 2000లో నాకు పెళ్లి జరిగింది. ఏ వయసులో జరగాల్సిన ముచ్చట ఆ వయసులో జరగాలని మా అమ్మ నమ్మకం. అలాకానిపక్షంలో ఏవో సమస్యలు వస్తాయని ఆమె అనుకునేది.

ఆమె నమ్మకం ప్రకారమే 26 ఏళ్ల వయసులోనే వివాహబంధంలోకి అడుగుపెట్టా. ఇండస్ట్రీని వదిలిపెట్టి పెళ్లి చేసుకున్నందుకు నేనేమీ బాధపడలేదు. సంతోషంగానే వైవాహిక బంధంలోకి అడుగు పెట్టా. ఆ విషయంలో ఇప్పటికీ ఎలాంటి బాధ లేదు. చిన్నతనం నుంచి అమ్మ మాట వినడం నాకు అలవాటు. నా విషయంలో ఆమె తీసుకునే నిర్ణయం ఎప్పటికీ సరైనదే అవుతుంది. వివాహమైనా కూడా భారత్‌ను వదలకూడదని అనుకున్నా. కాకపోతే విధి నాకోసం వేరే ప్రణాళికలు సిద్ధంచేసి ఉంచింది. విదేశాలకు వెళ్లాల్సివచ్చింది. ఆ కారణంతోనే ఇక్కడ యాక్ట్ చేయలేకపోయా. పూర్తిస్థాయిలో గృహిణిగా మారాను" అని శిల్పా శిరోద్కర్ చెప్పారు.

బాలీవుడ్లో తెరకెక్కిన 'హమ్', 'గోపీకిషన్' వంటి చిత్రాల్లో శిల్పా నటించారు. చాలా ఏళ్ల విరామం తర్వాత ఇటీవల బిగ్ బాస్ సీజన్ 18 రియాల్టీ షోతో మరోసారి ఆమె ప్రేక్షకులను అలరించారు. 100 రోజులకు పైగా హౌస్‌లో కొనసాగారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రేక్షకులకు వినోదం అందించినందుకు సంతోషంగా ఉన్నానని ఆమె తెలిపారు. బాలీవుడ్లో ఫేమస్ సాంగ్ 'భయ్యా భయ్యా' కోసం మొదట తననే ఎంపిక చేశారని శిల్పా శిరోద్కర్ చెప్పారు. అందులో భాగం కాలేకపోవడం తనని ఎంతో బాధించిందని అన్నారు. "భయ్యా.. భయ్యా" పాట కోసం టీమ్ ముందుగా నన్ను సంప్రదించింది. దీనికి కొరియోగ్రాఫర్ ఫరాఖాన్, లావుగా ఉండటంవల్ల ఆ ఆఫర్ నా చేజారిపోయింది. ఆ అవకాశం కోల్పోయినందుకు బాధపడుతున్నా" అని చెప్పారు. తెలుగులో ఆమె 'భీష్మ' అనే సినిమా కోసం వర్క్ చేశారు.

## వీరుడి చరిత్రపైనే
# చమత్కారమా?

శంభాజీ మహారాజ్‌ను మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు చిత్రహింసలు పెట్టిన కథనం కల్పితమేనన్న అర్థంవచ్చేలా వ్యాఖ్యానించిన స్వరా భాస్కర్‌పై నెటిజనులు విరుచుకుపడుతున్నారు. విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించిన చారిత్రక చిత్రం 'చావా'. బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకున్న చిత్రాన్ని ఉద్దేశించి బాలీవుడ్ నటి స్వరా భాస్కర్ పరోక్షంగా ఓ పోస్టు పెట్టారు. మరాఠా సామ్రాజ్యాన్ని చేజిక్కించుకోవాలనే దురుద్దేశంతో శంభాజీ మహారాజ్‌ను మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు చిత్రహింసలకు గురి చేసి చంపాడన్నది చిత్రంలో కీలక భాగం. శంభాజీ మహారాజును తీవ్రంగా గాయపరిచి, గోళ్లు కత్తిరించి, కళ్లలో ఇనుప చువ్వలు దించి.. ఇలా చిత్రహింసలకు గురిచేశారన్న విషయాన్ని స్వరా భాస్కర్ కల్పితమన్నట్టు వ్యాఖ్యానించారు.

స్వరాభాస్కర్ అభిప్రాయంపై పలువురు నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చరిత్రను మార్చే హక్కు లేదంటూ ఆమెపై విరుచుకుపడ్డారు "మీ పోస్టుగురించి మీరే పునరాలోచించండి. నేను ఢిల్లీ యూనివర్సిటీలో చరిత్రను అభ్యసించా. ఔరంగజేబు చేతిలో శంభాజీ మహారాజ్ చిత్రహింసలు అనుభవించి మృతి చెందారనడంలో ఎలాంటి కల్పితం లేదు. దయచేసి చరిత్రతో ఆటలు ఆడకండి" అని ఒక నెటిజన్ తీవ్రంగా స్పందించాడు.

"శంభాజీ మహారాజ్ ప్రాణత్యాగాన్ని తక్కువ చేసి మాట్లాడేందుకు మీకెంత ధైర్యం? ఛత్రపతి శివాజీ జయంతి రోజున మీరు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దారుణం. కోట్లమంది భారతీయుల సెంటిమెంటును మీరు అవమానిస్తున్నారు" అంటూ మరో నెటిజన్ వ్యాఖ్యానించాడు. ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ జీవితాన్ని ఆధారంగా చేసుకుని సినిమా రూపొందించారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకుడు. రష్మిక కథానాయిక. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకువచ్చిన 'చావా' ఊహించని విజయాన్ని సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఇప్పటివరకూ రూ.150 కోట్లకు పైగా వసూలు చేసిందని చిత్రబృందం ప్రకటించింది.



# హిట్-3 టీజర్ 24న



నాచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో యాక్షన్ అండ్ క్రైమ్ థ్రిల్లర్ చిత్రం "హిట్ 3" ఒకటి. తాను పరిచయంచేసిన యువ దర్శకుడు శైలేష్ కొలనుతోచేస్తున్న ఇంట్రెస్టింగ్ సినిమాటిక్ యూనివర్స్ చిత్రంపట్ల మంచి హైప్ నెల కొనగా ఇపుడు ఈ సినిమా రిలీజ్ కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే అంతకంటే ముందు సినిమా టీజర్ కోసం మరింత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే దీనిపై ఇపుడు అధికారిక అప్డేట్ వచ్చేసింది. దీనితో ఫిబ్రవరి 24న రాబోతున్నట్టుగా ఇపుడు యూఎస్ డిస్ట్రిబ్యూటర్స్ కన్ఫర్మ్‌చేసేసారు. దీనితో హిట్ -3 టీజర్ అతి త్వరలోనే రానుందని చెప్పాలి. ఇక ఈ చిత్రంలో శ్రీనిధిశెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా ఈ సినిమా నిర్మాణంలో నాని భాగం కాగా మే 1న గ్రాండ్‌గా పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్‌కి రాబోతుంది.